UNIVERSAL LIBRARY

OU_204933

UNIVERSAL LIBRARY

Osmania University

Call No. T82 A17A   Accession No. T3324

Author అచ్యుతరామశాస్త్రి, మల్లాది.

Title అహల్య

This book should be returned on or before the date last marked below.

1947

'అహల్య.'

ఇది

శ్రీ మైలవరం రాజావారి ఆస్థానపండితులు

విద్వాన్మణి - నాటకచక్రవర్తి బిరుదాంకితులు :

బ్రహ్మశ్రీ మల్లాది అచ్యుతరామశాస్త్రిగారిచే

రచియింపఁబడినది.

ఇందలి పీఠికలు :

సంపన్నముడుంబ శ్రీనివాసాచార్యులుగారిచే

వ్రాయించఁబడెను.

△

ప్రకటనకర్తలు :

కాళహస్తి తమ్మారావు అండు సన్సు.

సంస్కృతాంధ్ర బుక్ డిపో :: రాజమహేంద్రవరము.

△

స్వకీయము :

శ్రీ రాజేశ్వరీ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె,

రాజమహేంద్రవరము.

△

కాపీరైట్ రిజిష్టర్డు } 1947 { మూల్యం 1—8—0.

ఇందు వచ్చు పాత్రలు.

పురుషులు

1. బ్రహ్మ
2. ఇంద్రుఁడు
3. గౌతముఁడు
4. దశరథుఁడు
5. విశ్వామిత్రుఁడు
6. రాముఁడు
7. లక్ష్మణుఁడు
8. శతానందుఁడు
9. ఋషికుమారుఁడు
10. సుమంత్రి
11. భటుఁడు

(మహేంద్రుఁడు మొ॥ శిష్యులు)

స్త్రీలు

1. సరస్వతి—బ్రహ్మభార్య
2. అహల్య—గౌతముని భార్య
3. సునంద—చెలికత్తె
4. శచి—ఇంద్రుని భార్య

సర్వహక్కులూ : : : :
: : : : ప్రకటనకర్తలవి.

అహల్య.

ప్రథమాంకము.

మొదటి రంగము—బ్రహ్మసభ.

[అహల్య, సరస్వతి, గౌతముండు.]

బ్రహ్మ:—ఎంతమంది ప్రయత్నించినను సత్యవాదియగు గౌతమున కీసంబంధము కలుగుట మనకుం దగినది.

గౌత:—బ్రహ్మాండప్రదక్షిణసమయమున దేవేంద్రుండు ప్రయత్నము మానుండని పలువిధములుగాం జెప్పినాండు.

బ్రహ్మ:—పందెమును గెలువ నిచ్చగలవారలు పనులు సిగ్గు తొందరలం జేయ నెంతురు.

సరస్వతి:—తపోమహిమకు సర్వము సర్వశక్తులు లోబడియుండును.

బ్రహ్మ:—అంతియకాదు. ఉభయముఖిగో ప్రదక్షిణమే గా విజయమునకుం గారణము. అమ్మాయి! పుష్పమాలిక నీ నాథుని మెడలో వేయుము. మంచికాలము సిగ్గుపడకుము.

సరస్వతి:—ఇటురమ్ము. (తీసికొనివచ్చును.)

అహల్య:—(సిగ్గుపడుచు పుష్పమాలికను వేయును.)

బ్రహ్మ:—అమ్మాయి! మానసికమున ననేకబ్రహ్మాండములు సృజించినను వానియందు కలిగిన మమత్వము సామాన్యము సహవాసదోషమునం గలిగిన మోహము వియోగమును భరింపంజాలదు. విశేష దుఃఖకారణము.

సరస్వతి :—

సీ. పెనిమిటి మాటలు వేదవాక్యములట్లు
మదిలోనఁ దలఁచుట మంచిదమ్మ
సహధర్మచారిణై ఛాయరీతిగ వాని
పనులను నెరవేర్పవలయునమ్మ
యభ్యాగతులకేమి యతిథులకేమి
సంతోషమున సేవ సలుపుమమ్మ
బంటిపాఱ్ద్రులుగాని యునవాసములుగాని
నాథునితోపాటు సహుపుమమ్మ

గీ. అగ్నిపూజలు భక్తితో నాచరించి
బంధుగుల కెల్ల తోడ్నా లెను మః
పుట్టినింటికి విఖ్యాతిఁ బొందఁజేసి
మంచి దీయమ్మయని యనిపించుకొనుము.

తల్లీ! నిత్యము నీకు బోధించు సద్ధర్మములు మఱువకుము. పతి వ్రతలకు యిహపరసాధనములు పతిపాదములే కదా, కావున నిరంతరము తన పతి మోహమునకు పాత్రమగు మార్గమునే యవలంబింపవలెను. భర్త యాజ్ఞానుసారముగ నడుచుకొనవలయునుగాని భర్తయొక్క దోషము, భార్యయొక్క దోషము నెఱుగుదువా?

అహల్యా :— జననీ! నీ కడుపునఁ బుట్టినను బుట్టకున్నను నాకు తల్లివి నీవే కదా? నీచేతఁ బెంచబడిన నేను విపరీతముగా సంచరింతునా?

భైరవి(శ్రీ) — త్రితాల్.

అమ్మా విచారించకుమా - అంతరంగమున నాకొరకు నీ విపు ॥ప॥
సమ్మోదమున నీ యాజ్ఞను శిరసావహింతు నెన్నటికైన ॥అ॥
మీ యుద్వాహకను - సుతనగు నేనా - మేదిని విపరీతముగ నడతు నా
నాయకునకు నొక్క యోగంబు నా - నారీమణి కొక్క యోగంబునా

నీ యుపదేశంబును మరతునా - నీ వలన ధర్మములు విననా
నేనేల వివిధ యెటులో - గాని వినుము కోరతయెద్దిగలుగబో ॥ద॥

సరస్వతి :—తల్లీ! ఆడుజన్మగలవారందరికి నీ వియోగదుఃఖము, సూచుంతాలు పెట్టి నుదుట వ్రాసినదే. తల్లిదండ్రుల కెంత దిగులున్నను, ... చేత పెట్టినంతదనుక నా ప్రేమ నుంచుకొనవలసినదే.

మాల్ కోస్ — త్రితాల్

నీ భారిమో మమ్ముల పాదము సిరికోను మెరిసినగాని ॥నీ॥
నారాబంబున గనుల నిండి విడదీసి పెంచిన
నారిమము పాలముచు నీలోనుంచు మిటనుంచి ॥నీ॥
పన్నెటనుంచియు నెన్న పుష్ప్రశిల యున్నది మెరుగదుమూర్ఖవేళ్ళ
మున్నను సమానముతో నొసగ కన్నగుంగదీ సన్నుతాంగి ॥నీ॥

బ్రహ్మ :— ప్రేయసీ! మనభాగము తీరెను. పరాధీనయగు సంతతి మనము మనుకారము సహించి సలుపాగు మనము గాంత మునకు చెప్పగూడదు. మంచిచెడ్డలు తెలియనివారముకాముగదా? ... కష్టసుఖములు, భాగ్యాభాగ్యములు, ప్రేమానురాగములు, ఆనందాని యదృష్టగోచరణములుగాని బోధింపవలెనుండావు. అయ్యో! నీ యధీనమొనర్చినాము.

సరస్వతి :—అమ్మాయీ! పోయిరమ్మ. దిగులుపడకుము.

లక్ష్మి :—(తల్లిదండ్రులకు నమస్కరించి) పోయివత్తునా?

సరస్వతి :—పోయిరమ్మ.

సీ. తలలోనినాల్క యీమొలతయంచు గడించు
సత్కీర్తి ఋషికోటి సన్నుతింప
నాకులలోఁ బిందె యట్లడఁగి మడఁగి
యుండియు విఖ్యాతి నొందుమమ్మ

చుట్టాలసురభి యీ సుందరాంగియటంచు
బాంధవావళిఁ జేరు వడయుమమ్మ
పతిదేవ యీ భామ పరమసాధ్వియటంచు
నిలువుమాంగ్రపే రొందుమమ్మ

గీ. భర్తృపదసేవ సద్బ్రహ్మ పదమటంచు
దలఁచి యణుమాత్రమైనను తప్పకుండ
నలుపుచుండుము నాకది చాలు తల్లి
చెప్పఁదగినది యింతె మా యమ్మ వినుము.

అయ్యా! పునర్దర్శనము గోరుచున్నాము.

గౌత :—(సరస్వతీ బ్రహ్మలకు నమస్కరించవలయును.)

బ్రహ్మ :—సుఖముగా బోయిరండు. (అందరు నిష్క్రమింతురు.)

ప్రథమాంకము—సమాప్తము.

మీ రా బా యి (స్టేజిడ్రామా)

భక్తిరస కరుణారసపూర్ణమై ప్రేమభావాత్మకమై పాఠకులను విస్మయ
విపరీతచేతస్కులను గావించు హృదయమును వివిధరస
తరంగములతో తేలించు మేటినాటకరాజము.
ఆంధ్రరంగస్థల మలంకరించినది.
త్వ రి ప డు డు.

వెల 1—4—0

నలయువారు :

కాళహస్తి తమ్మారావు అండ్ సన్సు
సంస్కృతాంధ్ర బుక్ డిపో :: రాజమహేంద్రవరము

అహల్య.

ద్వితీయాంకము.

ప్రథమరంగము.

ఇంద్రు:—(స్వగతము) నా యాశాసముదాయమంతయు క్షణములో భగ్నమైపోయినది. నా ప్రయత్నములన్నియుఁ గృతఘ్నునికిఁ జేయు నుపకారములవలె నీటిలో వ్రాతలువలె సర్వశూన్యము లయి పోయినవి. తుట్టతుదకు పరమచ్ఛాందసుఁడగు గౌతముఁడు నాతో ప్రతిఘటించువాఁడా? ఈ పరాభవము దేవేంద్రుఁడు సహింపవలయునా? ఎట్లు సహించును?

సీ. ప్రాణంబుగలిగిన బంగారుపుత్త్రిక
నడయాడ నేర్చు స్వర్ణంపులతిక
యమృతసాగరవీచి యవనిపై దిరుగాడ
వచ్చిన చంచలావల్లి మొలక
శృంగారములమూట మాంగల్యములకోట
రమ్యమౌ గుణరాజి రాజబాట
సుగుణంబులకు కోట సొగసుల పెన్బాట
సౌందర్యవారాసి చలువతేట
గీ. మక్కువకొటారు వలపుల మందిరమ్ము
తళుకులబజారు హొయలుల దిమ్మ మొగ్గ
సిరుల నట్టిల్లు యందంబు జిలుకు తేనె
పట్టు, కొట్టి కాజేసె నా బ్రాహ్మణుఁడు.

ఎంతసాహసము చేసినాఁడు. ప్రకృతము యుక్తిచేఁ గాఁజేసినాఁనని సంత సించుచున్నాఁడుగాని బలవద్విరోధము ప్రాణాపాయకరమని యెంచి నాఁడుగాఁడు. ప్రపంచజ్ఞానము లేదు. కూపస్థమండూకము. నాలుగు వేదాంతపుముక్కలు, నాలుగు భారతభాగవతాలు నేర్చుకొనఁగనె ప్రపంచజ్ఞానము కలుగునని పండితులు జుట్టు సవరించుచు నెగిరిపడుదురు. సమయమువచ్చినపుడు మా వంటి లోకవ్యవహారప్రజ్ఞావంతులు కల్పించు నుపాయోపాయంబులఁ గూఁకటి వేళ్ళంగొనఁజాలరు. శిక్కొనాటులో వెనుకముందు యోచించను. ఈ కార్యము నిష్ఠురాలనని కనుగొంటినాను. స్వయముగా ప్రతిపాలినాను. బ్రహ్మదేవునిచే శిక్షాసన్నిధము వహించినాను. మొన్న నిన్న మాయలో పడినాను. ఈ ఛాందసుడు నన్నిట్లు చేయుమని తిరస్కరించినాఁడు నా తిరస్కారము. నా సఖ్యము నన్ను బాధచేసినది. ఓయీ గౌతమా! ఏ మహామోహా- ముముచేతగాని నీ భార్య సహచారిణికాంక్షన్, నా పేరు మహేంద్రుండు గాడు. నే చేయునది రాజ్యత ప్రతిబంగాను. (గడ్డము దువ్వుచు) పావురాపిట్టను డేగ తన్నుకొనిపోయినట్లు పోయితివే! మగలుమూలు గిట్టు మూడుగుమ్మనా గుట్టు చప్పుడు కాకుండ నా జేసికొనిపోయితివి. నాకు జనించుచున్న రోషదవాగ్నికి గౌతముని శుష్కేంధనము గాఁ జేయకుండిన నే నమరవిభుండనా?

సీ. వైనతేయునితోడ వైరమూనిన యూర
పిచ్చుక బ్రతికెడు విధముగలదె
మృగరాజుతోఁ బోరు మేకపోతు పిల్లకు
జీవంబుతో నుండ త్రోవగలదె
కొండను ఢీకొను గొఱ్ఱెగున్న పొటేలు
గెలుపొందు కోరిక నిలువగలదె
చంద్రహాసమ్ముతోఁ జలమూను లతికాలి
తృణకాల మెదిరించు శక్తిగలదె

గీ. వజ్రఘాతము నోర్చెడు పర్వతమ్ము
దావవహ్నికి నెదిరించ దలఁచు వనము
పేరుమాయక నిలిచెడు దారి కలద
మోసమాయెను గౌతమ మునికి నిపుడు.

(కలివితో) మోహపిశాచము నిశ్చయముగా నన్ను పిచ్చిదానినిఁ జేసినది. విధివత్తుగాఁ బదుగురిని మెప్పించి వివాహముచేసికొనిన గౌతమునిపై నాకీకోపమెందుకు! నీవే ధన్యతముఁడవు. ఈ పాటికి నా సౌందర్యవారాసి, యభినవయౌవనామృతమును పరిపూర్ణముగా గ్రోలియుందువు గాఁబోలు! దిక్కుమాలిన ధర్మశాస్త్రము నా ప్రాణమునకు శల్యప్రాయమైనదే. నా గ్రహచారము. ఆ గోప్రదక్షిణపుసంగతి నాకేల జ్ఞాపకము రారాదు? అసలు ఈ స్వయంవరమె కుచ్ఛితముగా జరిగినది. (అని విస్మృతిఁజెందును.)

రెండవ రంగము.

శచి:—నేననుకొనినదంతయు సంపూర్ణమయినది. శ్రుతిమించి రాగములోనికిఁ దిగినది. (ప్రకటముగా) నాథా! ఎందుకీదీర్ఘక్రోధము ప్రయత్నించుకార్యములన్నియు సఫలములగునా? ఈ యహల్య మిమ్ము వరించినంతమాత్రమున మీ చిరబ్రహ్మచర్యపు చెరగవదలదా? మీకాపాటి యాఁడది లభింపదా? భవద్యౌవనసౌభాగ్యామృతము తనివిదీరఁ జూరగొను మహాభాగ్యశాలినులు కోటానుకోట్లు నిత్యయౌవనులై సమయమునకు నిరీక్షించుచు నాకలిగొనిన బాలవత్సములు స్తన్యములకై యెదురుచూచునట్లు క్షణముల యుగముగాఁ గడుపుచున్న బిబ్బోకవతులకన్న నెక్కువదియా? మనుజకాంత ప్రతిష్ఠాగతయౌవన. తమకీప్రకృతివికారమేలజనించినదో యభిప్రాయముగాక యున్నది. మొక్కడ చిక్కుడుకాఁబోలు!

ఇంద్రుడు :—ధిక్కము. నిక్కముగాఁ జిక్కము. ప్రకృతిసృష్టిలో, లోకత్రయాతీత సరికదా! భావిసృష్టిలో విరళ. భూతసృష్టిలోలేదని నిర్ధారణమే. స్త్రీయన సహల్యగాని మఱియొకతె కానేరదు. మిగిలిన స్త్రీజాతి దారుమయ స్త్రీపుత్త్రికలవలె నామమాత్ర స్త్రీలు. విద్యావినయవిలాసములా యపూర్వములు, అభూతపూర్వములు ఇటువిను.

సీ. పూర్ణచంద్రునిడాలు పురుడింపఁగాజాలు
తరళాక్షి నెమ్మోము తళుకుకళలు
జాళువా మెఱుఁగుల మాలింపఁగాజాలు
చానయందంపు నెమ్మేనిహొయలు
మధుకరంబెలబారు మండలింపఁగఁజాలు
కామినీమణి పెద్ద కనులసోఁకు
తెలిము తెమ్మునిటు వేటనూటాడించు
సరసిజేక్షణ పలుసనగుసనంచు

గీ. అందములకోట యాణిముత్యాలకోవ
మోహములమందు సొగసుల ముద్దుగుమ్మ
కలుములకుతావు యమృతంబు లోలకన్రోవి
సాటిలేనిది యాఁబోటి చానమిన్న.

శచి :—కాముకులకిది స్వభావగుణము. తానలచినది రంభ, తా మునిగినది గంగ. ప్రతిక్షణాపాయజీవితయగు గౌతమాంగన, స్వర్గసంబినీసౌందర్యకదంబంబుకన్న మిన్నయా? కామినీవ్యామోహకామినీసంకకళంకితములగు మఘవానుని కనులకు సౌందర్యఖనియై గనుపట్టవచ్చు, యథార్థముగా నాకలోక చకోరాక్షులకన్న మనుష్యాంగన లావణ్యవతియా?

ఇంద్రుడు :—స్వాభిమానము. పరులయందు దోషారోపణ మొనరించేయును గాన మన కిన్నరాంగనలు, మత్తురింగమ్ములు, సురంగిలపనులుకన్న వేయిరెట్లు చక్కదనముగలవారు మనుష్యస్త్రీలు.

సీ. స్వర్గంబుతో నన్ను సాగనంపఁగ నెంచి
ప్రతిసృష్టి సల్పిన వాఁడెవండు
స్వర్గరాజ్యముసంత సంద్రదంబులో జొన్పి
దారిద్ర్యమిచ్చిన ధన్యుఁడెవడు
దేవతావళికెల్ల దివ్యాన్నము లొసంగి
పోషించుచుండెడి పుణ్యులెవరు
రాక్షసానీకమ్ము రాజ్యమ్ముఁగాఁజేయ
కాపాడియిచ్చిన భూపులెవరు
గీ. దేవతలమంచు మనతోడ దిరుగువారు
భూమదిరుగాడు మనుజులే పూర్వుబోషి
చక్కదనమున గుణమున బెక్కుగతుల
మనుజులేసుమ్ము సురలను మనుచువారు.

ప్రేయసీ! యొకమాట. ఆ యహల్యను నీ వొకమాటు చూడుము కోరఁదగినదికాదని నీకుఁదోచిన నిక్కముగా పరిత్యక్తురాలె. పాషాణమునను లావణ్యవతీలావణ్యామృతప్రభసారమున నీరు నీరుగా ప్రవించవలసినదే. ఆ చిన్నది చిరకాలమునుండి నాకే దక్కునని నమ్ముకొంటిని ఇప్పటికి హతాశుడనైతి. ఈ దేవేంద్రుని ప్రాణము నీ యధీనము.

శచి:—చక్కదన మున్నమాత్రమున నాపైకి ప్రాణముల మూటఁకట్టవలసినదియా? సృష్టిలో రూపభేదములు పెక్కువిధములు. ధర్మమక్కరలేదా? తా మనినయట్లు పాతివ్రత్యమన స్త్రీలదేగాని పురుషులు పాతివ్రత్యధర్మము పరిత్యజించవలసినదియా? పరనారి చక్కనిదని స్వభార్యఁగా నుపయోగింప నూహింపవచ్చునా? ఎంతపాపము! ఎంతటి యవాచ్యము! ప్రాణాపాయకరము!

సీ. మెరుపులు ముద్దారు తరుణులగా నెంచి
కౌగలింపఁగ మేను కాలిపోద?

తళుకులీనెడు ధారగలిగిన యసితతల్
మెయిజుట్టఁ బ్రాణాళి మ్రింగ లేద ?
కాంతిగల్గిన దీపకళికను ముద్దాడ,
మూతికాలిన ప్రాణఘాతరాద ?
అపుడుగాచిన నెయ్యియని దాహమార్పంగ
ద్రాఁగిన ప్రాణాలు తల్లడిలవ ?

గీ. వెండిబంగారు కలదని వేడ్కతోడ,
మ్రింగ గొంతునబడుగాని మేలుగలద
పగులకాంతలు చక్కని వారలంచు
గోరి భుజియింపఁ బ్రాణాలు గోలుపోరె.

స్వర్గాధికారివి. నీకు గావలసిన వేనవేలు సుందరులు లభింతురు. బ్రాహ్మణపత్నీగమన కుతూహలమేల? విడిచిపుచ్చుడు. కయ్యమైనను వియ్యమైనను సరిసముగానుండును. పరమఛాందసపు బ్రాహ్మణునితో నీకు పొందుకు? ఇందు జయముగలిగిన మీకు కీర్తిరాదు. అపజయము మిగుల దుష్కీర్తి నొసంగు. నా మనవి నంగీకరించి యీ దుర్వ్యసనము మానివేయుడు. వెనుకముందు యోజగావించుడు. మన గౌరవమును పరిశీలించుకొనుడు.

ఇంద్రుడు:—ప్రేయసీ! నీ బుద్ధినంతయు నుపయోగించి యుపన్యాసమొనరించితివి. వినుటకు మనసున కిష్టములేకపోయినను కార్యార్థినిగాన వినియున్నాను. ఈ యుపన్యాసములో సారాంశము లేదు. శిష్టపోషణము, దుష్టశాసనము, పురుషులకుఁగూడ పౌర్వాపర్యవిచారము, వ్యవహారనైపుణ్యము, భావిశుభాశుభవిచక్షణయు కలదని యోచించుకొనుము.

శచి:—నాథా! కలదు. స్త్రీలకంటె వేయిరెట్లుకలదు. వ్యసనాసక్తమయిన చిత్తంబునకు యుక్తాయుక్తవిచారణ సామర్థ్యముండ

గని భ్రమప్రమాదాదులు కలుగునని యే మంత్రివర్గముకూడ యోజన సలుపుట రాజనీతి.

ఇంద్రుడు :—రాజునకు స్వతంత్రములేదా ?

శచి :— నిజముగా నమాత్యాభిప్రాయభేదమగు కార్యమొన రాజు—

ఇంద్రుడు :—అధికారముప యోగించకూడదు.

శచి :—కూడదు. కాని, స్వాభిప్రాయప్రకాశనమునగును.

ఇంద్రుడు :—నిగ్రహానుగ్రహములు సర్వాధ్యక్షుని.

శచి :—పురుషప్రయత్న మనర్థమా ?

ఇంద్రుడు :—అనుసయోజనకారి.

శచి :—సయోజనకారి స్వేచ్ఛావ్యాపారమా ?

ఇంద్రుడు :— స్వేచ్ఛాధీనవ్యాపారములు సుఖదాయకములా ?

శచి :—సద్వ్యాపారములు వంటివి.

ఇంద్రుడు :—యుక్తులు నాశికాంగుష్ఠన్యాయములు.

శచి :— సేవకులు విన్నవించువారే.

ఇంద్రుడు :—నియోగమాచరించు వారుకూడను

శచి :—సేవ్యసేవకభావము గుణమంతులు గమనించకమానరు

ఇంద్రుడు :—అట్లయిన మాకు సహాయమాచరించవలయును.

శచి :—ప్రాణవాయువులు శరీరమున సంచారము సలుపునంత వరకు.

ఇంద్రుడు :—అట్లయిన మే మొక యాగప్రారంభ మొనర్ప నెంచినాము. అధ్వర్యఫలంబున సహల్య గౌతముల నిక్కడికి పిలుపింతుము

శచి :—(స్వగతము) మోహవారాశి యుబుకుచున్నది. ఇప్పటిక నోపఁజాలకతప్పదు. (ప్రకటముగా) చిత్తము. గౌతమాంగనాసందర్శనమున ధన్యురాలను కాఁగలను.

ఇంద్రు:—కేవల దర్శనముచేతనేకాదు. సేవచేతను, మదాజ్ఞాకరణముచేతను ధన్యురాలవు కాఁగలవు.

శచి:—తపస్వీ! నీ సేవాఫలము, భర్తృనిదేశనివర్తనాసౌభాగ్యము, నా యశుభఫలములఁ దప్పక తొలఁగింపఁగలవు.

ఇంద్రు:—చేయవలసిన కృత్యములు క్రమక్రమముగ నివేదింపగలము.

శచి:—చిత్తము. (అని నిష్క్రమించును.)

ఇంద్రు:—నిక్కముగా దేవేంద్రుఁడ నీతికర్తవ్యతామూఢుఁడనైనాఁడు. అహల్యామనోగతాభిప్రాయము దేవనేతను తప్పుడుమార్గములోనికి దించినది. ఇది యకార్యమని నెత్తినోరుపెట్టుకొని పలుమారు పులోమజ వచించినది యదార్థము. ఇప్పుడీవితర్కముతో నేమిప్రయోజనము? పురుషుడు పట్టినపట్టు సాధించితీరవలయును. శుభాశుభములు దైవాధీనములు. గౌతమాంగనను స్వాధీనము చేసికొనితీరవలయును. కార్యసాధనకు మూలకారణముపాయచతుష్టయముకదా? ప్రథమోపాయద్వయము ప్రకృతము యోగించిచూచెద. స్త్రీలు వలచుటకు ప్రధానకారణములు కొన్నిగలవు. అన్నిటిలోను ప్రథమగణనీయము ద్రవ్యము, రెండవది చక్కదనము, మూడవది విద్య, నాల్గవది యధికారము, అయిదవది మాయాజాలము. మిగిలినవి వీనిలోని యంతర్భావములే. వీనిలో నేయొక్కటియున్నఁ గార్యసాధనమగునన, నా యందు సర్వము పరిపూర్ణమైయుండవచ్చు. త్రిదివసామ్రాజ్యముకంటె సిరులు మనుజలోకమున లేవుకదా? మనుజజన్మము దివ్యరూపముకంటె లోజ్జగదా? యధికారాదులనన్యదుర్లభములు. ఇంత సంపత్తిగల నాకే యహల్య స్వాధీనముగాకున్నఁ బరులు పరాంగనాసౌఖ్య మనుభవింపఁజాలరు. బ్రహ్మపుత్రికకమితద్రవ్యదాన మొసంగుటచేతను మహదైశ్వర్యసందర్శనముచేతను, మనోభ్రమ కలిగించెద.

సీ. చూచిచూడకనియట్లు సొమ్ముచేతనుపెట్ట
నలపుచెందని నాతి కలదె జగతి ?
అందగానినిఁజూచెందంబు కలుగుండు
పడి సొక్కకున్నట్టి పడతి కలదె ?
సంపదోన్నతి భోగసౌఖ్యంబులకు నాశ
పడి చేరకుండెడు నలతిగలదె ?
విద్యాధికారమ్ము వెలయఁజూపినయంత
మరులొంది తిరుగని మగువకలదె ?
గీ. మారనిర్ముక్త కేతకీ మార్గణాళి
సోఁకలు చిమ్ములువోనట్టి యువిద గలద ?
తగిన బలమును శౌర్యమ్ము ధనము సొగసు
కలుగు దేవేంద్రు డింతకు గొలఁగవలెనె.

మగువలు వలపింపదగు సామర్థ్యము నాకుఁ గలిగిన స్త్రీకి లేదని, నిశ్చయము. సకలయువతీయువకుల మనోవిభ్రమదీపము ప్రకాశింపఁజేయు మదనుడు నా సేవకుడు. సకలకాముకజనచిత్తపరిభ్రమణ కారకమగు వసంతుడు మాకు భృత్యుఁడు. విరహిజనప్రాణమానసోపాయశాలి నిహారలోచి నా యనుంగు సేనాధిపతి. శుకశారికాపరభృతాదులు మాకు దాసానుదాసులుఁ సకలప్రాణిమనోచంచలనిచానుండగు మందానిలుండు మాకు ప్రధానమంత్రి. ఇంతసామ్రాజ్యముగల నాకు స్వాధీనముగాని మనుష్యాంగన కలుగుట యసంభవము. కావున నిపుడే మాతలినిబంపి గౌతమమునిని యాగంబునకై రావించెద. సమయానుకూలముగ బాత్రలసమకూర్చి యహల్యా సంక్రందన నాటకము ప్రదర్శించెద. (ఒకపత్రి-వ్రాసి) సేవకా! యీ లేఖంగొని మా సారధి కొసంగుము.

సేవకుడు :—(ప్రవేశించి తీసికొనును) చిత్తము. (అని నమస్కరించి వెళ్ళవలయును.)

ఇంద్రుడు :— దంపతుల నిరువురను క్రతువున కాజ్ఞాపించితిని. యాగోపకరణంబులకు సంభారంబులకు వలయు పదార్థంబులు స్థలనిర్మాణము గురుముఖంబునం దెలిసికొనియెద. పులోమజను బ్రతిమాలి మన్మథమంటపంబున నేకాంతము కల్పించి విరించి కుదురించిన యాంచయా సతో ముచ్చటించెద. ఎవడురా అక్కడ! సభామందిరమునకు పోదము.

సేవకు :— (ప్రవేశించి) చిత్తము. త్రిభువనైశ్వర్య సామ్రాజ్య ధురంధర ! మార్గమిది. (అని పురవరమున త్రిప్పుచుందురు.)

మూడవ రంగము.

(గౌతముడు - అహల్య - శిష్యుడు ప్రవేశింతురు.)

గౌత :— (రాజమార్గములో ప్రవేశించి) వత్సా! అదిగో దేవలోకము.

అహ :— స్వామీ! ఇందలి విశేషముల వినుటకు వేడుకపడుచున్నాను.

గౌత : ప్రేయసీ! భూలోకములో జూచుటకు వలె నిందు యుపభోగ్యములు పెక్కులు. ఈ పురమున నాటి వైభవనివలె గనుపట్టునవి,

తా :—దాద్రా.

కనుమా కమలాక్షీ స్వర్గపురిని కనులారన్ ॥కనుమా॥
ఘనమై తనరారు గం - గాఘోషము జెవులారన్
వినుమా కల్పకవృక్షము - లను మోదముమీరన్ క
న్గొనుమి యదిగో కామధేనువును - గనుమా తనివిదీరన్ ॥కనుమా॥
కమనీయంబౌ గంధర్వుల మృదుగానంబుల్
సముచితమగు నప్సరసల - సంగీతాభినయంబుల్
అమృతంబును నందనమున్ వనమున్ నిరతంబలరున్ ॥కనుమా॥

శిష్యుడు :—అయ్యా! గురువుగారు! తమరు చూపించినదంతయు చూచినాను. దర్భలు మోదుగపుల్లలు, వంతకాపాలు దొరుకునట్టి చోటులు కనుపట్టుట లేదు. కిసువులాగున్నది.

గాత :—ఆ భాగ్యము మన భూలోకములోనె నాయనా!

అహ :—ఎవరో స్త్రీ పురుషులు గుంపులుగాఁ బళ్లెరంబుల నారార్తికలం గొనివచ్చుచున్నారు.

గాత:—వెల్లగొడుగుక్రింద నడిచివచ్చు దంపతులు శచీమహేంద్రులు. మనల నెదుర్కొని పూజింపవచ్చుచున్నారు.

అహ :—(స్వగతము) దేవేంద్రవైభవము మనోహరముగానున్నది. (ప్రకటముగా) మన మీ సరోవరముచెంత పాదప్రక్షాళన మాచరించుకొని మార్గాయాస మపనయింతము.

(అని నిష్క్రమించుచున్నారు.)

నాల్గవరంగము.

శచి :—తమ కీవిషయ మింతగట్టిగాఁ బట్టుపట్టుట న్యాయమా? కామము న్యాయాన్యాయ విచారణనుండి తొలఁగించినదియా? పరస్త్రీసంగమమే పాపమని. అందును బ్రాహ్మణవనిత. అందునుమొగాడు, బ్రహ్మపుత్రి. మఱియు మునిపత్ని. అందులో సరికాలు కన్నుగలవాని ద్వితీయ అధ్వర్యుడన గురుసమానుడు. కావున గురుపత్ని తల్లియనవచ్చు. లెక్కలేని యచ్చరమచ్చెకంటులు మీకు భోగకాంతలై బరాబరులు సేయువారలు. పిత్యసమానమనగు నేను సరే జారునకు భార్య సురూపయుయున సరసురాలయున, చతురయుయున, మూచూడ పనికిరాదు. కోయున కొట్లకొలఁది బోటులు మీ వాకిట కావలిగాయుచుండ, తమ కీవంచనాకార్యమునకు లోఁబడుట యపాయకరమని చెప్పవచ్చు. మున్ను వ్యభిచారమున వంచింపబడినవారికంటె తమ రధికులుగారు.

సీ. పార్వతీకాంతను బలవంతపెట్టిన
జాలంధరునిశక్తి సమయలేద
కన్యాకుమారిని కాంక్షించి మహిషుండు
క్షణములో రూపరి చావలేద
బృంద నాపేక్షించి శ్రీమహావిష్ణువు
నీచజన్మలనెత్త నోచలేద
దైత్యకోడలితోడ రమియింపఁజూచిన
ద్రిమింగెక్కృత్తియయవ క్రీతమునిని

గీ. నాదు చరితంబు నేఁజెప్పరాదుగాని
కొండచిలువఁగ నహుషుండు కూలలేద
యన్యభామలఁగోరిన అయ్యలెల్ల
పరిభవంపకుండఁగా బయటఁబడరు.

కుమార్గానుసరణము. కూడనిపని. ఇదె ప్రార్థన. అంగీకరింపవలయు. దాసురాలు. క్షమింపవలయు.

ఇంద్రుడు :—ప్రేయసి ! నీకీయుపన్యాసశక్తి యున్నదని మొన్న తెలిసికొంటినే ! బోధకతాశక్తిగూడ ననిర్వచనీయము ఉపాధ్యాయ నీపదవికిఁ జక్కని యర్హతగలదు. కలియుగంబున వ్యభిచారవృత్తియే జీవనముగాఁగల జాతిసామాన్యలు బహిరంగోపన్యాసముల లోకంబున రాజకీయవ్యవహారంబునఁ బాల్గొని పండితుల పరిభవింతురట. అదియు కొంత యర్థవంతముగా నుండును. పెనిమిటిని శిష్యునిగా నెంచి ధర్మ బోధల నొనరింప సాహసించుట మృగ్యములగును. నాదియే పొరబాటు మనుష్యులకన్న దేవతలెక్కువకాస ? చెప్పవలసిన యంశము పండీభావముగాఁజేసి చెప్పితివా ? విశదీకరించవలసిన విషయముకలదా ? ఎంత స్త్రీస్వాతంత్ర్యత ! ఎంతయధికారపదవి ! ఎంతవక్తృత్వము ! ఎంతనిర్భయము ! ఎంతచండశాసనము ! పరోపదేశసమయమున తమ సహజ లోపమును పరిగణింపరుకదా ! ఆఁడతనమే యనుమానపుజన్మ.

సీ. ఆ కాంత చక్కనిదై యున్నదనినను
'ఆ' యంచుఁ బెదవుల నట్టెవిరుచు
ఆ లేమ సొగసుల కాలయంబనినంత
మోము చిట్లించుక మూతి (దిప్పు
ఆ రామకాచీర యందంబుగానున్న
దనినంత నేమేమో యనుచుసణుగు
ఆ భామ సిరిగలదౌనన్న మదిగుంది
కనులవెంబడి నీరు కార్చుచుండు
గీ. మగఁడు పరనారివీక్షింప మనసుచెదరి
నిలువు నీరయిపోవుచు గలతపడును
ఇతరవనితతో మాటాడనేమొ పుట్టి
మునిఁగినట్టుల లోలోన బొగలు నెపుడు.

భార్యాహృదయకేదారము నిస్సారమైనచో భర్తృమనోరథాంకురములు రూపుమాయవలసినదే. వ్యభిచారము దోసమని నచియించువారేగాని యీ పనికిఁ జొరపడనివారు కానుపించలేదు.

సీ. దారుకావని స్త్రీలఁ దగిలి పర్వులుబెట్టు
శశిమాళిఁగన వ్యభిచారికాఁడ
ఆఁడువేషమువేసి యీ శంకరునిగూడు
శార్ఙ్గిమాత్రము వ్యభిచారికాఁడ
కన్నకూతురిగూడ గామించి వెతఁజెందు
(స్రష్ట జూడఁగ వ్యభిచారికాఁడ
అన్నభార్యనుగోరి యాయాసపడినట్టి
శచి జీవుడును వ్యభిచారికాఁడ
గీ. యెందఱెందరొ మానులే మేమొ పలికి
పరులకాంతల వలచిన వారులేర

చెప్పవచ్చును మాటలు చిన్నదాన
చేయు శోకమైన కలుగదు చెప్పవారు.

సఖీ! నే నేమనుచున్నానో నాకే తెలియకున్నది. భావభవుని భావములు దుర్భావ్యములుగా నున్నవి. ఆ జగత్తేజోరాశి, లావణ్యసీమ, అమృతంపువాక, దర్శనమైనది మొదలు,

సీ. హారాళివజ్ర ప్రహారాళిగాఁ దోఁచె
చిలుకలు పలుకగా చేదుతోఁచె
ధారాగృహంబులు కారాగృహాళియై
సంతోషమంతయు సమయఁజేసె
చంద్రమండలమెల్ల జ్వలనమండలమాచుఁ
బరితాప మెక్కుడు పరఁగఁజేసె
వెలినమ్మి పుప్పొడి వేడిదుమ్ముగ రేగి
మొడలెల్ల బొబ్బలు పడఁగఁజేసె

గీ. మంచిగంధము బూయఁగా మంటలొదవె
పుష్పమాలిక ప్రాణమై పొడుచుచుండె
చప్పలాలను వినవివా చేతమేను
కలత జెందు పులోమజా కనుమ యిపుడు.

ఆ మహాపురుష కోషధి మొసంగుటకుబదులు విషప్రాయములను వాగ్బాణములు నీ పురుషుని శోకాగ్నియందు దలఁచితివా? నా మాట వినియె దవా లేదా?

శచి:— సఖా! పురుషస్వాతంత్ర్య మెంత నిరంకుశముగ ప్రవర్తిల్లుచున్నది! రాజసగుణ మెంత స్వేచ్ఛగా సంచరించుచున్నది. కాముకవ్యాపార మెంత నిర్వేలముగానున్నది. నాథా! యిది తగునా, తగదా యని యోజసేయక స్వసౌఖ్యానర్థదాయకమగు కార్యములందుగూడఁ తెమపట్టునుపీడక, మీకుగల స్వాతంత్ర్యాధికారము దుర్బలులమగు

మామీఁదఁ బరిపూర్ణముగా నడుపింపఁజేయుట సహజధర్మమా? సాధ్వికి భర్తృసేవకన్న సేయఁదగు కర్తవ్యము మరియొకటిగలదా? ఆ కార్యమునందు నియోగింతురా? లోకమంతయు భార్యల వంచించుటకై పురుషజాతి యసిధారావ్రతమూనినట్లు దయాళులే, మీరుగూడ నా కఠినవ్రతమే బూనవలయునా? నవనీతమృదులములగు యబలా మనంబులఁ గలఁగింపఁ గార్చిచ్చు నుపయోగింతురా? స్త్రీజనంబులపై నింత నిర్దయా?

సీ. ఇంట నుంపుడుకత్తె నిడికొంచి దానికి
        పాదాల నొత్తించఁ బట్టుపట్టు
పడుపుకత్తెను దెచ్చి పడకటింటికిఁ బంపఁ
        బంతాన భార్యను బట్టిదంచు
పరకాంతతోఁ గూడి పాన్పుపై బవళించి
        పెండ్లాము నెందుకో పిలిచి తిట్టు
తన సానిగట్టిన తాటోటుగుడ్డలు
        తనయాలి నుతుకఁగాఁ దన్నుచుండు

గీ. కన్నతల్లిని కులటకు కబురుసెప్ప
తిరుగఁ బంపుచు మాటికి ధిక్కరించు
పరువుమర్యాద నట్టింటఁ బాతిపెట్టు
యాడినదియాట దా పాడునదియె పాట.

గేస్తు లీరీతిగా గృహిణులఁ జెట్టుతిప్పలు చెప్పుటకు గ్రంథములుచాలవు కొండఱు బాజుగుగాంధ్రపు తమయుపహాయకపు టిల్లాండ్రపై పురుషులకుగల స్వాతంత్ర్యమంతయుఁ జూపింప గొరడాలతో చావఁగొట్టుదురు తమకు వీధులంగల నమర్యాద గణింపక పెండ్లాలపై నొంటికాలిమీఁద జరుగిడుదురు. ఇది పరమార్థముగా బరిగణించుట న్యాయమా నాథా?

ఇంద్రుడు :—అబ్బా ! ఆఁడుదాని నడవడి నుడువఁదలపెట్టిన పదివేల భారతములు చాలవు.

సీ. మందుమాకులు పెట్టి మగనిఁ బుట్టనువేయ
దలపోయు నెప్పుడు తలిరుబోఁడి
మోహాబ్ధిలో ముంచి పురుషుని సుడిఁబెట్టి
కలతఁ బెట్టఁగ నెంచు కులుకులాడి
ఆ మాట యీమాటనాడి నాథునిబుద్ధి
చెడఁగొట్ట నెంచును చెడిపెలాడి
ఆ వస్తు వీవస్తు వడిగి భర్తను మారి
రోషించును సదా యెమ్మెలాడి
గీ. పిల్లిమీదను కోడిపై పెట్టి తిట్టు
పలుకరించిన దయ్యంబు పట్టినట్లు
కసరికొట్టుచు 'నీ కొంప కాలిపోను
నాకు చావైన రా' దంచు నాతి మూల్గు.

మఱియును వ్యాకరణశాస్త్రమున స్త్రీలింగములోఁ జేరిన వస్తుసంతో మూర్ఖాశీన జాలు భర్త నల్లరిపెట్టి పెద్దరట్టుసేయును. చిలుకపలికిన బెదరునట్లు కనపడి యర్ధరాత్రంబునఁ బచ్చిబానలపై నిద్దరియద్దని మూసిన పెద్దయేస్లు నిశ్చయముగా దాఁటును. తాము వలచిన మగవాని మీద సిగ్గువాలిన గొట్టుకచత్తురు. తమ లోపము కప్పుకొనుటకు భాంకుల కోటలు కట్టుదురు. పెనిమిటి లోపములు చేటలతో తూర్పార పట్టుదురు. గడుసు పెండ్లాలని నిట్టివారు, మఱియు గొందరు పతివ్రతల మనిపించుకొనవలయునని,

సీ. వేఁకువజామున వెడలి నోటికి గోయి
స్నానాలు జపములు సలుపువారు
పాచినోటను చల్ది పట్టుడంతయు మెక్కి-
యుపవాసదీక్షల నుంచువారు

భర్తనింటను ప్రాచిపనిసేయఁగాబెట్టి,
భామ్యశాంతకిత్రోవ బట్టువారు
కామోత్సవముసల్ప గడగి లోలోపల
పౌరాణికునికాలు పట్టువారు
గీ. పరమవేదాంతభక్తిచే పరవశంబు
చెంది కులము గోత్రంబును చెరుచువారు
భక్తురాండ్రంచు దేశాల బట్టువారు
ఆఁడువారలకెదిసేయ నీకుకాదు.

ఇట్టి మాయాస్వభావముకలవారగుటచేతనే పెద్దలందరును స్త్రీలకు రాచకీయ వ్యవహారములయం దస్వతంత్రతయు గృహకృత్య ధర్మకార్యముల యందు సహచరధర్మమును నియోగించిరి నీ ధర్మమయిన నీవు నిలుపుకొనియెదవా?

శచి:—నాథా! తమ నిగ్రహమునకుం గారణము నేను ధర్మమును నెరవేర్చలేదనియా? కామవికారమున మునిగియుండిన తమచిత్తము నా మాటలయందు విపరీతార్థకల్పనఁజేసి తమ కాగ్రహము జనింపఁజేసినది కాని, నేను తమునిదేశమును తిరస్కరించుటవలనఁ గాదు. తిరస్కరింపలేదు. మీ సేవకురాలొనరించు పుణ్యపాపముల ఫలములు కీర్త్యపకీర్తులు హితాహితంబు దేవరవారివి కాని నాయవి కావు. అధ్వర్యులొనరించు లోపములు యాగకర్తను బాధించినట్లు నా చేతలు తమకీర్తికి భావిప్రతిబంధకమగునను భీతిచే నింత విన్నపమొసర్పవలసివచ్చినది కాని వేరుకాదు. మఱియు ననర్థఫలదాయకములయందు పాతికఫలంబుల పూరంబుసేయనగునుగాని ద్రుతగతి నాచరింపనలదందురు. ప్రభువు నియమించినదానిని సేయుటయే సేవకురాలికి విధాయకమనుమాట మరువలేదు.

ఇంద్రుడు:—శుభమంటపంబునకు సహాల్యాసహితవై. సర్వాభరణభూషితులరై చిత్రనాటకప్రదర్శనార్థమని తీసికొనిరమ్ము. మా

వరమానముల ననుసరించి ఫలానుసరణమున నీవు మంటపమువిడిచి వెడలవలయు. సునందనుమాత్రము మరుగుగా నుంచుము. పొమ్ము.

శచి :—చిత్తము. (అని నిష్క్రమించును.)

ఇంద్రుడు :—నా యభీష్టము పరిపూర్తియయినది. నాచే జిక్కిని యహల్య తప్పుకొనలేదు. మనసార నా కోర్కె దీర్చుకొనియెద. యప్సరోగణముల భూమికాప్రసాధన కాజ్ఞాపించెద. ఈ యోచనలం గాలమేల గడపవలయు? నా యభినవాలంకారగౌరవమే యామెను నా స్వాధీన మొనర్చును. వేరు పరికరము లవసరములేదు. ఆ వాలకముఁజూడ నా మానసంబు కార్యసాధనను స్పష్టముగా జెప్పుచున్నది. వ్యవసాయమున ధైర్యమువలంబించవలయునుగాని వ్యర్థసందేహములతోఁ గాలము పుచ్చఁగూడదు. శుభమండపమునఁ జిక్కినఁజాలును. కార్యసానుకూలము చేసికొనెదను. (అని నిష్క్రమించును.)

ఐదవ రంగము—సౌధప్రదేశము.

అహల్య :—ఈ దేవేంద్రుని నడువడి వ్యస్తముగా భక్తికవచాచ్ఛాదితమై కనుపట్టుచున్నది. చక్కని యాఁడుదానినిఁ జూచినప్పుడు మధ్యమలోకమున మనుజునకు సహజముగాఁగల్గు కామముకంటె దేవలోకమున సహస్రావృత్తి యధికముగాఁ గనుపట్టుచున్నది. ఈ జన్నమునఁ గూర్చుండిన దేవత లనిమిషులగుటచేఁగాబోలు అచలదృష్టులగుచు నర్వదా నన్నే పరికించుచుండిరి. ఈ విషయమునగూడ దేవేంద్రుడు వారికి ప్రభువై. నన్ను మోసగించుట కీజన్నము ప్రారంభింపఁ బడినదిగాఁబోలు. ఆ దేవేంద్రుడు నా కొనరించు కైతవోపచారములు శర్కరావిలిత విషఘుటికలనలె స్వర్గాంతరములై కనుపట్టుచున్నవి. ఈతని భక్తిరసము శృంగారరసముగా పరిణమింపుచున్నది.

సీ. మగమావికెపువాలు మసిన్షఁడు నీటను
గడుగుచు నడుగులఁ దుడుచునప్పుడు

చేమంతియేలిక జాజిపూమాలిక
మెడలోన చేతుల నిడెడువేళ
వేలుపు జేజేడు వెలిదమ్మిమొగ్గలు
చరణాబ్జములపూజ సలుపు తరిని
గట్టుచెక్కులగొట్టు జెట్టిదా సరిగంచు
పట్టుపుట్టముచేతఁ బెట్టుగడియ
గీ. చిరుచెమటపోసె మైనిండ గరుపువారె
నొడలు వడకాడె జడిమంబు గడలుకొనియె
మాటతడబడె చెయ్వులు మారిపోయె
శిరము పాదాలచేర్పఁగా స్మృతియుఁదప్పె.

అప్పటికా ఇంద్రునిచేష్టలు మనుష్యములుగానుండె. అర్ఘ్యపాద్యనకొసంగ వలసిన వస్త్రమాల్యాదులకంటె, వేయిరెట్లు నా కథకముగా నొసంగుట చూడఁగా ద్రవ్యదానమున నన్ను లోభింపఁజేయ నెంచునట్లున్నది. వానికిందొషు శచియు, మా యుద్యానమంటపమునఁ బవళింపుమని, మా శయ్యాగృహంబు చూపకపోయితిరిగదా, మా యేకాంతచిత్రపటముల గాంచలేదుగదాయని, యీనాలుగుదినములు నా యుడుపులు ధరించి నా యలంకారములు ప్రసేయుచును యేమేమొ నేర్పుటసముగా మాట్లాడుచున్నది. ఆమె కవియందలియు సర్వము దాఁకొల్పుదుగదా! ఈ పూట శుభమంటపము చూపింప మా రాణిగారు దయచేయుచున్నారు. ప్రయాణమున కొద్దిగులు గావలెనని యంతఃపురదాసి సునంద వచ్చి యలంకరించిపోయినది. ఇదియంతియు భక్తిచేఁ జేయునగు, నా కన్యకాబుద్ధి యేలకలుగవలయు? ఎందుకు కలుగఁగూడదు? సహవాసము బుద్ధులను జెఱచకమానదు. ఆ సత్పురుషసంగమము తప్పక యకార్యములోనికిం దించును. తుదకనర్థము చుట్టుకొనకమానదు ఈ పదిదినముల చనువుమాసమునకే, యీ పర్ణశాలా నివాసము,

యీ చీరవస్త్రధారణము. యీ నిర్జనప్రదేశసంచారము మనంబున కేవగింతగానున్నది. నిజముగా సౌఖ్యమన మహేంద్రుని యిల్లాలిదే గాని మనుజభామినికి భోగమనుమాట యెక్కడిది? అందులో ముని పత్నులకు సౌఖ్యము, భోగము, యలంకారము, శశవిషాణములే. ప్రపంచమున నిట్టివి కలవని స్వప్నమునఁగూడ చూడరుసరికదా, వినికూడ యుండరు. ఆఁడుది సౌఖ్యమనుభవించుటకు దగినది. సౌఖ్యమన స్త్రీజాతిదే. అదే లేనిచో స్త్రీశబ్దవాచ్యమున కనర్హురాలు.

సునంద :—(ప్రవేశించి) అమ్మా! శచీమహారాణిగారు దయ చేయుచున్నారు.

అహల్య :—(లేచి) దయచేయుడు.

శచి :—(నమస్కరించి) అమ్మా! మీరు లేవనలయునా? ఈ చిరంజీవిని తమ పాదసేవకురాలుకాదా!

అహ :—తల్లీ! నీవు మహారాణివి.

శచి :—ఇదియంతయు మహాత్ముల పాదరజోమహిమ. నేను శీఘ్రమున నీ పదవి ననుభవింపఁదగుదును. (సునందతో) సునందా! నీ వావిమానముకడ నుండుము. పొమ్ము. (రహస్యముగా చెప్పి) వెంటనే తెలియఁజేయుము.

సునంద :—(నిష్క్రమించును)

శచి :—నిజముగా విచారించిన నీ మహేంద్రసామ్రాజ్యానుభవయోగ్యమగు దివ్యరూపము, మంగళాకృతిమీదిగాని, యీ శచి పని కిమాలినదని నిశ్చయముగా చెప్పుచున్నది. క్షణకాలమా సింగపుగద్దెతా మలంకరించిన దేవతామండలము, దేవేంద్రుడు, నేను దాసులము. పరమానందమొందగలాము. లోకంబున స్త్రీజాతి కింతరూపము. విలాసము, లావణ్యము, లక్ష్మీకటాక్షము, సృష్టి మొదలు నేటివఱకు కలిగియున్నదా? కలుగబోవునా! అసంభవము, రూపమునగాని,

గాంభీర్యమునగాని నిజముగా నే శచి పాదసేవ కర్హురాలుకాదు. తమ సహజసౌందర్యముద్రిక లరణ్యములపాలుగావించి బ్రహ్మ తన జడజ జన్మసార్థకము చేసికొన్నవాఁడు.

అహ :—ఇంద్రాణి! యీ దినమున నా నాథుఁడు స్వాశ్రమాభిముఖుఁడయినాఁడు. ఈ పూట ప్రయాణమట సాధ్యపడునా ?

శచి :—బావగారుగూడ పది విఘడియలకాలము నవీననాటక ప్రదర్శనముగాంచి వెలువడుదురు. తమ రన్యథా యోజింపవలదు.

దేవేంద్రుఁడు— (చాటుగా సునందతో సంజ్ఞలుచేయును,) (లోపల పెద్దధ్వనియగును.)

శచి :—(సునందతో నిష్క్రమించును.)

అహ :—(అబ్బాయని మూలకు పరుగిడవలయును.)

దేవేంద్రు :—(వెనుకనుంచివెళ్ళి) భయపడవలదు. (అని నడుమున చెయ్యిచాసి పట్టుకొనున ట్లభినయించును.)

అహ :—(విడిలించుకొని) అమ్మా ! శచి ! (అటు పరుగెత్తఁ బోవును.)

దేవేంద్రు :—(అడ్డముగానుండి) మార్గములేదు. కవాటములు బంధితములు. దేవేంద్రు నానతిలేనిది వెలువడుటకు వీలులేదు.

అహ :—(బెదరుచు) అయ్యో యింక నాకు దిక్కెవ్వరు ? నా గతియేమి ?

దేవేంద్రు :—ఈ పరిచారకునికన్న వేరుదిక్కు కావలయునా? ఈ మహేంద్రసింహాసనమే నీకుగతి. ఈ యాభరణ మలంకరింతునా ? (అలంకరించఁబోవును.)

అహ :—(ఘోరముగాఁబోయి కోపముతో) ఏమది ?

దేవేంద్రు :—సమాగమ లాంఛనము. (వ్రేలికి నుంగరము పెట్టును.)

అహ :—(సిగ్గుతో) మహేంద్రా! ఏమిపని?

ఇంద్రుడు :—శుద్ధముగ్ధావతారముగా నటించుచుండిన నీ శచీకాంతుడు విముఖుఁడుకాఁడు.

అహ :—(భయముతో) మా విడదికి మార్గమొసఁగుడు. (కోపముతో) సరియాఁడుదానికి నెంతటిపరాభవము సేయ నుంకించినది.

ఇంద్రుడు :—భర్త్రాజ్ఞ నెరవేర్చినది. ఆకనుక నాపై జూపవలయును. నిగ్రహానుగ్రహములకు పాత్రుఁడగు నీ ప్రియుడిట సంసిద్ధుఁడుగానుండ సాపత్న్యపై యలుక వహింపనేల?

అహ :—ఓయి! గోరూపవ్యాఘ్రమా? పతివ్రతల నిట్టి పాపకార్యములకై బాధింపసగునా? దేవతానేతవు నీవే కార్య మితరులొనరించిన, నీయని దండింపవలసినవాఁడవు. యుక్తాయుక్తబుద్ధిగలవాఁడవు ఇది విషకోరిక. నీవు దేవజాతివాఁడవు నేనా మనుజకాంతను. నీవు చతురుడవు నేను ఛాందసురాలను, నీ వైహికసుఖాభిలాషివి. నేనాముష్మికసుఖాపేక్షకురాలను, నీవు లావణ్యశరీరివి, నేను కర్కశదేహను నీవు మహాభోగివి నేనకించనురాలను. ఈ వ్యత్యస్త సంయోగము సౌఖ్యదాయకముకాదు, క్షేమకరముకాదు. ఏకాంతాగమనమే విచారకరము, హానికరము. తమకు దెలియని నీతి నేను బోధించుదానను కాను జ్ఞాపకముచేయుచున్నాను సావధానుఁడవుకమ్ము.

సీ. పెద్దలు గనుగొన్న బుద్ధిలేదని యెంచి
గారవించని మహాకార్యవితతి
పరివారము గనుగొన్న పరిహాస మొనరించి
పనికిరాదనియు చివాట్లుపెట్టు
సేవకానకచూచి చిలిపివాఁడని యెంచి
నిర్లక్ష్యభావంబు నెరపిచూచు
బంధువుల్వీక్షించి భ్రష్టుగాఁ దలపోసి
వెలిఁనెట్టనెంతురు వెఱపుమాని

గీ. బలము నశియించు, కీర్తికి భంగపాటు,
బుద్ధి చెడిపోవు, మర్యాద బుగ్గియగును,
మానహీనత వాటిల్లు మనసు చెడును
పాపకార్యము పరకాంత వలచు తలపు.

ఇంద్రుడు:—ఇందలి సారాంశము మాకు ప్రయోజనకారి కాక పోయినను, భవద్వచన రచనాచమత్కృతి వ్యంగ్యార్థవ్యాలంకారపద గుంభనార్థనై చిత్ర్యసంకలితమై శ్రోత్రపేయమై, మనోహరమై, యానం దామృతస్రావియైనది. కాని, భవదుద్దేశ్యానుసారియగు ఫలము నాకొ నగలేదనరిగదా మన్మనోగతరాగాంకురమును వాక్కులతదోహద మొనరించి జ్వరతాపపీడితుడు సారసోదకస్నానంబున సుఖంబు గాంచ నట్లు భవదుపన్యాసామృతప్రసన్నసంబు వియోగతాప మధికం బుగాఁ జేయుచున్నది. శబ్దశాస్త్రంబునంగాని పరిశ్రమంబు నాకర్థము కాలేదు. అందులో స్త్రీశబ్దంబును బొత్తిగా నిర్వచింపవు. స్వర్గరాజ్యా ధిసింహాసనమునకు యోగ్యుడనగు నే వనకాంతారమునందు పర్ణశా లల వానలకు గాలికి యెండకు నననయుచు, శుష్కవృక్షమువలె భోగ శూన్యుడనై పశుసముదాయమువలె పూసమున్నా యాహారించుచుండ బహు బుభుక్షితో కాపురము సేయుచు కాలము వ్యర్థపుచ్చుచుంటిని. పురుష ప్రయత్నంబు కార్యానుకూలము గాకమానదు. అభినవశిరీషకోమల మగు నీ శరీరము స్వభావవిరుద్ధమగు శుష్కోపవాసవ్రతతపోనిష్ఠల చేత పాషాణప్రాయముగాఁ జేయుట కిచ్చగించుట స్త్రీలకుగల యబలా శబ్దబోధకమగు మనోదుర్బలత్వమును ప్రకటింపఁజేయుటకాని వేరుకాదు. నాది యితరులది యనునది మనోగతభేదముగాని ప్రపంచమంతయు స్వరంగాని పరంలేదు. నీ వతని చెట్టపట్టకముందు గౌతముడు పరుడు కాడా, నీవు పరకాంతవుకావా? నా పతియని నీవు, నా భార్యయని యాతఁడు, మనోనిర్ధారణము గావించుకొంటిరి. స్వత్వమేర్పడినది. దైవ

యోగమున, నీవే నా చెట్టపట్ట గౌతమునకు పరకాంతవుకావా? ఈ విషయమునకు స్వతంత్రత మనసునకుగాని పరులకులేదు. జన్మక్రమముం జేరికి నేదిలేదు. మనుత్వము కల్పితము, మాయికము, ప్రతిబంధము, నిశ్చయముగాఁ జూచిన నీ యహంకార మమకారములు యీ పశువు మర్యాదలు, యీ పుణ్యపాపములు కల్పితములు. మనము వలచిన వాని కలయికవలనఁగలుగు సుఖముకన్న లోకనిందలు పాపపుణ్యములు గొప్పవియా, బాధకములా? ఈ రహస్యము మనుష్యులకన్న సహస్రాంశములు దేవతలకు సుబోధకములు, నా యభిప్రాయము నీకు గోచరమైన, నీ మనస్సునకునచ్చిన నా యభీష్టము నెరవేర్చవలయు నా నిశ్చయమిది.

సీ. కనకంపుబొమ్మను గనుగొన్న కన్నోయి
మంటిబొమ్మనుజూడ మనసుపడున
వీణారవంబుల వినెడు వీనులహోయి
ఘూకస్వనంబుల చేవినున
చెఱకుపాల్కసార మబ్బుచు గ్రోలెడుజిహ్వ
వేపనూనెను ద్రావ వేడ్కపడున
జాతివాభూషల సంతసించెడు మేను
యుక్కుభూషలతోషి మొందనగున

గీ. తమ్మితేనెల గ్రోలెడు తుమ్మెదలకు,
గంధసింధురమదధార గాలిసోక
మనసు చెదరదె గ్రోలంగా చనదతప్ప
తెలియజాలక నీవిట్లు పలికినావు.

యథార్థమిది, యోజసేయుము.

అహ :—ఎంతమూర్ఖుఁడవు! కాముకులకు వేదాంతశాస్త్ర ముపదేశించిన ఫలితార్థ మింతకు నెక్కుడగునా? ఇట్టి కుతర్కముల

నమస్కరించిన పశ్వాదులకును, మనకును భేదముండునా? ఏ పురుషుడయిన నీ ధర్మము నీ యింటియం దుపయోగింపవచ్చునా? ముప్పది మూడుకోట్ల దేవతలకు రాజువు. కామధేను, కల్పతరు, చింతామణి మొదలయిన దివ్యవస్తువులకు నధికారివి. సకలధర్మవేత్తయగు బృహస్పతికి ముఖ్యశిష్యుడవు. యజ్ఞయాగాదులయందు హవిర్భాగములఁ గైకొన నగ్రగణ్యుడవు, బుద్ధిమంతుడవు ఇంత కుచ్ఛితవ్యాపారము కూడునా? ఆఁడుదాని నన్యాయముగా బలవంతముగాఁబట్టి పశుకృత్య మొనర్ప పలువురు ఛీ యని పరిహసింపరా?? "లజ్జా మేకాం పరిత్యజ్య త్రిలోకవిజయీ భవేత్" అనఁగ సిగ్గునొక్కటి విడిచిన ముల్లోకములు జయింపవచ్చునట. అభిమానముండవలె, మర్యాద కాపాడుకొనవలె.

సీ. వజ్రాయుధము చేతఁబట్టి కొండలఁగొట్టి
ప్రఖ్యాతిగాంచిన వాఁడ వీవు
బలరక్కసుని ప్రాణములఁదీసి సత్కీర్తి
బడసిన బలుదంట వఁట నీవు
సర్వలోకోత్పత్తి సాగించు కశ్యప
బ్రహ్మపుత్రుఁడ వౌచుఁ బరగినావు
బ్రహ్మాండములనెల్లఁ బాలించు వైకుంఠు
సోదరుండను పేరు సాదినావు

గీ. ఎంతయుండిన లాభ మావంత లేదు
స్త్రీని సాధ్విని చెరఁబెట్టి సిగ్గువిడిచి
యొంటిపైఁబడ గమకించు చుంటివౌర
కాలిపోయెన నీ బుద్ధి గౌరవంబు.

సామాన్య మనుష్యాంగనచేత, ఛీ యనిపించుకొని చావులేనివాడనై మన నెంచితివా? మా వంటి సాధ్వుల నేడిపించి పుత్రమిత్రకళత్రాదు

లతో మాడి మసిగాగలనను జ్ఞాన మణుమాత్రమయిన నుండవలదా? ఇట్టి నీచకృత్యము లొనర్చుచున్న నీ దేవేంద్రనామము కాల్చనా? విడిచిపుచ్చెదవా? నిన్నును నీ స్వర్గమును బూడిదపాలు గావించనా? ఆఁడుదాని యనుమతిలేక గవయఁజూచిన పసరమని పదిమంది బ్రువ్వ దిట్టుదురను వెఱపుమాని, మగవాడనని, యారుమాసములు సాము చేసి గడప క్రింద కప్పను బల్లెమునఁ బొడిచినట్లు, నీ వైభవము, పౌరుషము, తుట్టతుదకు సర్వేశ్వరమని మాయఁబన్ని పిలుపించి, నీ భార్యయు నీవు నొక్కటిరై, సాఁటెరయాఁపుదానిని పరాభవించుట కాపులోమజ కైన సిగ్గులేకపోయెనే? పశుకృత్యము లొనర్చుచుంటిరా? బ్రతుకవలచిన దూరముగా నుండుము. గట్టిగాఁ గన్ను దెరచిన నీ తల సహస్రశకలంబులు గాఁగలవు. నిర్గమనమార్గము చూపెంచెదవా? చూచుకొమ్మ నెదవా? దాక్షాయణీశక్తి వినిర్గతాంగారికణములవలె నీ యహల్యా పరాభవదావాగ్ని నిన్ను నశింపఁజేయక మానదు.

ఇంద్రుడు :—(బెదరుచు మారిమునకు బోవలయును)

అహ :—(ఆ వైపు చూచి) ఆ కవాటము తెరువఁబడినది. నిష్క్రమింతునుగాక! ఎంత యభాగ్యస్థితి కలిగినది.

(అని నిష్క్రమించును.)

ద్వితీయాంకము—సమాప్తము.

అహల్య.

తృతీయాంకము.

మొదటి రంగము—స్వర్గప్రాంతము సౌధము.

ఇంద్రుడు:—(స్వగతము) నే నెంతప్రయత్నించినను, ద్రుహిణాత్మజ నా స్వాధీనమగునట్లు లేదు. అమితమగు ద్రవ్యదాన మొసఁగినాను నాకుంగల సంపద్విశేషంబులఁ జూపించినాను. కామాతిశయములగు నుపాయంబులఁ బ్రయోగించినాను. మదనుని స్వయముగాఁ బంపినాను నా యత్నములన్నియు సముద్రంపు టుప్పును విరుచుటకు శర్కరనుపయోగించినట్లయినది. నా చక్కదనమునుగాంచియు, నధికారైశ్వర్యాదులుగాంచియు గనుగీటిన వేసవే లప్సరసాంగనలు వలచి వచ్చుచుండ మనుష్యాంగన, బ్రాహ్మణపత్ని, దరిద్రురాలు, నన్ను తిప్పలు పెట్టుచున్నది. ఓయి మారా! నీ శరంబులు మాపై పనిచేసినట్లు సాధ్వీమనోధైర్యపంజరమును ఛేదింపఁజాలకున్నవి, అవును పుష్పశరములు వజ్రభేదన సమర్థములుకావు. నీ వేమిచేయగలవు? కాలవిపరీతము నీ యజమానునిపై నీ బాణములు నిరాఘాటముగాఁ బ్రయోగింపఁగలవుగాని, పరాంగనపైఁ బ్రయోగింపఁజాలవో!

సీ. నిను గాల్చివేసిన నీలకంఠుఁడు మాకు
గృహార్థవహనుమాట యెఱుఁగవేమొ
నీ తొలిబాణమ్ము నెగడఁజేసినవాఁడు
మా యోధుడనుమాట మఱచినావొ

నీ కొక్కెమునుగొట్టి నీటఁగల్పినవాఁడు
నా సోదరుండను ధ్యాసలేదొ
నీ వింటిబద్దల నిర్మించి పోషించు
మొనగాఁడు నా బావ యనుటవినవొ
గీ. నన్ను సాధించ నీ సేన నాశమగుట
దెలియజాలవు నామీద తీక్ష్ణబాణ
పాతమొనరింప యత్నించ పాటిగాదు
మానుమికమీద మన్మథా మనవి వినుమ.

(తెలివితో) నే నింతదనుక నేమియుంటినో నాకు జ్ఞాపకములేదు. నా యుపాయములు నా కుపకరింపలేదు. న్యాయపద్ధతి కార్యము సాధించుటరిది. మాయమార్గమున సకలకార్యములు సాధింపవచ్చు. యుపాయాంతరము యోచించి నేఁటిదినమున గౌతమాంగనను వశముచేసికొనియెద. (అని రెండడుగులు నడువగా)

శచి :—(తొందరగా ప్రవేశించి) వద్దు వద్దు (అని మార్గమున కడ్డముగానుండి) ఈ యకార్యమున కింతసాహసమా ? పాపకార్యము ఫలించునా ? ఫలించిన ప్రయోజనముఁకలదా ? అపాయమువచ్చును.

ఇంద్రుడు :—(క్రోధముతో) నిన్నెవరు రమ్మని పిలిచిరి ?

శచి :—మీ యకార్యప్రయత్నము, నా విధివిధానము నన్ను పిలిచినవి.

ఇంద్రుడు :— మా ప్రయత్న మింతటితో విరమింపమని నీకు చెప్పియుంటిమికదా ?

శచి :—చెప్పియుంటిరి.

ఇంద్రుడు :—ఈ పిష్టపేషణ మెందుకు ?

శచి :—సేవకులకు విన్నవించుటయేగదా ముఖ్యకర్తవ్యము ?

ఇంద్రుడు :— అధికారమున్నంతవరకు.

శచి :—కాదు ప్రాణమున్నంతవరకు.

ఇంద్రు :—అధికారమునుమించిన ప్రాణములు నివసించుటకు స్థలమెక్కడ ?

శచి :—దేవరవారి పాదములు.

ఇంద్రు :—మూఢప్రసంగములుమాని యావలకుఁబొమ్ము.

శచి :—మాయోపాయము లొనరించుట ధర్మభంగము, విపత్కూప పతనము.

ఇంద్రు :—మా కదియె మొదటినుండి విజయమునే కూర్చినది వినుము.

సీ. మాతృష్వసేయుల మర్దించ కడుపులో
మాయచే విజయంబు మాకు కలిగె
పౌరోహితుని మేము వజ్రధారను ద్రుంప
కపటవృత్తి జయంబు కలిగె మాకు
మాయావిప్రుఁడెగాద మా వామనుఁడు బలి
చక్రవర్తిని ద్రొక్కి సాగనంపె
ఛలవృత్తిచేగాద శంకరానందంబు
చెడఁగొట్టి తారకుఁ జెరచినాము

గీ. మాయ నుపయోగ మొనరించి చేయలేద
నహుషు నానాఁడు చిలువగా నాతిసీవు
కార్యసాధన సలుపఁగా కపటమనుచు
నూరకుందురె సాధించి తీరలేరె.

అనవసరముగాఁ బ్రసంగింపక లోనికిఁబొమ్ము. అడ్డుచెప్పకుము.

శచి :—నా ప్రార్థన సంగీకరింపుడు. ఇప్పుడు మానివేయుడు, ఇంకొకమారు యత్నింపుడు ఇది సమయముకాదు.

ఇంద్రు :—(తిరస్కారముగా) అగౌరవమందెదవు.

శచి :—తమరు నాకొనరించినది యగౌరవమే కాదు. మీ చిత్తమువచ్చినట్లు చేయుడు. ఈ ప్రయత్న ముడుగుడు.

ఇంద్రుడు :—(అసహ్యముతో) అడ్డు తెచెదవా? లేవవా? నా విధికి నీవు కర్తవా? బ్రహ్మవా? ఆచార్యుడవా?

శచి :—నేను చెప్పిన వినరాదా?

ఇంద్రుడు :—వినరాదు.

శచి :—(బ్రతిమాలుచు పాదములు పట్టుకొని) దయయుంచి మీ కపకారమగును, కూడదని ప్రయాణము కాకూడదు.

ఇంద్రుడు :—ఈ శకునములు మాకక్కరకురావు. (విదిలించుకొని పోవును.

(తెర జారును.)

రెండవ రంగము—ఉద్యానవనము.

అహల్య :—(ప్రవేశించి యచ్చెరువుతో) కృచ్ఛ్రోపవాసవ్రతాదులచే గృశీభూతేంద్రియులగు నా వంటివారికిగూడ నీ వసంతోద్గమంబు మనోవికారము గల్పించుచుండెనే! నా చిన్నతనమునుండి యెన్ని మధుమాసములు చూచితిని. ఈ యకాలవాసంతికోత్సవము నతే మనోవిభ్రమము గలిగించిన దొక్కటైననేదు చిత్రము. ఇది నిర్జీవ సృష్టిముగదా! చూతమూలాగ్రముగా జిగిర్చినదే. పలాశకుసుమంబులయందు పరిమళము విపరీతస్థలోదయకారణము గావలయు. మోదుగపూవులయందు సువాసన? ఇది యేదో మాయగానున్నది. ఔరా! కాముకవ్యాపారము స్థావరతిర్యగాదులయందుగూడ మితిమీరుచున్నది ఎన్నడైన నా మనంబు కామోద్రేకంబున నస్వాస్థ్యము పొందినదియా ఇప్పు డీభర్తృసందర్శనాభిలాష కేమికతంబో? యెటుచూచిన లతావేష్టనములు. చిత్రతకైశ్యములు, విచిత్రపరీరంభణములు కామసూ

త్రకళాశాలవలె విస్తారీకృత విద్యార్థ్యాసనాధిష్ఠితలవలెఁ గనుపట్టు చున్నది.

సీ. కుసుమపాత్రంబునఁగూడి భార్యను తేఁటి
త్రావుచుండెను తేనె రాగమమర
సంస్పర్శ సుఖమున సంమీలితాక్షియౌ
లేడిఁ గొమ్మునగోకె లేడి ప్రేమ
అర్ధజగ్ధంబులౌ యరవిందనాళముల్
చక్రాంగన కొసంగె చక్రకనియు
పంకజరేణు సంవాసితంబగువారి
గారవించెను భార్యఁ గరివిభుండు

గీ. చివురు పెదవుల చక్కనై చిత్రపుష్ప
గుచ్ఛహారాజ్ఞాత నమ్రములఁ గూడనంచి
వీరుధంబుల భుజశాఖ గారవించు
చుండె తరువులు ప్రేమచే జోద్యముమర.

స్థావరంబునకుఁగూడఁ మారవికారమా? ఈ చిత్రములన్నియు మనం బున పరిచూచుకొనిన మహేంద్రదమభవంటపోద్యాన సమీపంబునఁ గల్పించిన కృత్రిమవ్యాపారములవలెఁ గనుపడుచున్నవి. ఇది మహేంద్రమాయాజాలము గావలె. లేనిచో బరమశాంతనికేతనమగు గౌతమాశ్రమంబునఁ గామభటసంచార స్వేచ్ఛావిహార మెట్లుఁగలుగును? ఓయి దేవేంద్రా! నన్ను వెంటబడి వేధించుచుంటవే. (పులకాంకురము సూచించి) ఇంద్ర నామోచ్చారణము నాకు సాత్త్వికభావోదయమాయె నది. మోసము జరుగునేమో! దేవతావిధి కనుకూలించు పుష్పములు మాత్రము కోసికొని, యాశ్రమమున కేగవలయు.

(అని పరిక్రమించును)

ఇంద్రుడు :—ఇదియే గౌతమాశ్రమోపాంత పుష్పవనము. వసంతుడు స్వయముగా వనం బలంకరించినాఁడు. (పరిక్రమించి తోఁటలోఁ ప్రవేశించి) ఏమి యరణ్యరమణీయము! నా మనంబును మోదఖేదంబుల ముంచుచున్నది. ఈ షట్పదఝంకారము, యీ పరభృతాలాపము సహజముగా శ్రోత్రపేయములైనను ప్రకృతము దుస్తరమగు నసంభోగ విప్రలంభశృంగారవారధిలోఁ దిరుగుచున్న నాకు భీషణఝాంకృతుల వలెఁ దోఁచి చిత్తక్షోభఁ జేయుచున్నవి. మంజులమగు నా లతాకుంజము సమీపించెద. (పరిక్రమించి చూచి విభ్రాంతితో) అహో! నా భాగధేయము! ఏ లావణ్యవతీలావణ్య సౌధాంతరమ్మున నిర్వికల్పసమాధిలో నేకాంతోపాసనము సల్పుచుంటినో, యే మదనసామ్రాజ్యమంగళదేవతాకృపాపాంగ వీక్షణప్రసారమ్మునకై నాకలోక విభూతినంతయు పాకశాసనుండు బలిప్రదానమొసంగ సంసిద్ధుఁడై యుండెనో యట్టి పసిండిబొమ్మ, సకలప్రాణిమోహనదివ్యౌషధీ ఘుటిక, లావణ్యార్ణవలహరిక, పరిపూర్ణశారదవిహారకిరణకళాలేఖ, మదనశాంబరీమాయావిలాసదేవత, అస్మత్ప్రాక్తనసుకృత క్రియాకలాపసంజనితపుణ్యమంగళదేవత, సాక్షాత్కరించినది. ధన్యాత్ముఁగావించినది. ఆనందామృతలహరికల నోలలాడించినది. మోహశృంఖలాబంధమోక్ష మొసంగినది. (స్తంభించి) మనంబు నిర్విషయమగుచున్నది. ప్రాణములకు నవస్థాంతర ప్రాప్తియగుచున్నది. (విస్మయము సూచించి) ఏది, దాఁటిపోయినది. (పరికించి చూచి) యదృశ్యమాయినది. (ఆతురతో) నేత్రముల నంధకారము గ్రమ్ముచున్నది. (కనులు తుడుచుకొని) బ్రహ్మాండము కనుపడుటలేదే! (సంతోషముతో) ఈ దేవేంద్రుఁడు నిశ్చయముగా ధన్యుఁడు.

సీ. స్త్రీవేషమునఁదాల్చి శృంగారరస మెల్ల
సంచారమునుసల్ప సాఁగెనేమొ

లావణ్యవారాశి లహరిక రూపంబు
సహింపంచి భూమికి వచ్చెనేమొ
సౌందర్యఖనిజమౌ శౌక్తిక మణికల
దివ్యాకృతినిదాల్చి తిరిగెనేమొ
మన్మథశాంబరీ మాయావిలాసంబు
భామాకృతినిదాల్చి బరగెనేమొ

గీ. యనుచుఁ బురుషులు గుమిగూడి మనసులోన
బాగడి తలయూచి, యటుచూచి ముదముగాంచి
సంతసింతురొ దేనికై సతత మిలను
దానిగాంచితి నేధన్యతముఁడనైతి.

ఈ సుఖము మెరుపువలె క్షణికమైనది. (పరిక్రమించి) అదుగో నా వైపున క్రొక్కారుమెరుంగు, భూమిపై దిరుగాడుచున్నది. అబ్బురము ఇంతకుమున్ను చూచినరూపముగాదు. అభినవమనోహరాకృతి, అనుక్షణసంవర్ధిత నవయౌవనమహేంద్రజాల విద్యావిలాసము. ఏమి యపాంగవీక్షణప్రసారములు! లతాకుంజముపై తరణికిరణాతారశ్యములై ప్రభారింఛోళిరూపితములై మెఱుంగులనీనుచు, పాకశాసన శైర్యకవచవిధ్వంసమునకు దుపాకిరవ్వలవలె దేహాంతఃపాతములగుచున్నవి. ఓ పూవుఁబోణీ రమా! ఇప్పటికీ దేవేంద్రునికన్న నీవే ధన్యురాలవు. మన్మనోహారిణీ వయఃదాపాంగప్రసారమునకే యీబిడౌజుఁడు తను మనోధనప్రాణము లర్పించినాడు, అర్పించుచున్నాఁడు, అర్పించగలడు. మనోరథము పూర్తిగాలేదు. అప్రయత్నముగా నీకు సాధ్యమైనది. మాటిమాటికి నీ నవనీతమృదులాంగి సాహచర్యము సంప్రాప్తించుటకు ప్రాక్తనపుణ్య మేమాత్రమూ మీకే స్థావరజన్మంబున సన్నిహితమైనది. (పరికించి) అదుగో నా భాగ్యదేవత.

సీ. కౌముదిపై చెయ్యూతగాని చేతశ్శ్రోతంబు-
తపియార్చుకొనుచుండె దరహాసమిన్న

మునివేల పుష్పంపు పుటిక వ్రేలాడఁగా
ప్రామున మెయిజేర్చి రమణిమిన్న
అభ్యున్నతాంగుష్ఠమహా పాదరాగంబు
ప్రసరింపజేయుచుఁ బడతిమిన్న
ముఖచంద్రదీప్తులు భూమిపై తరిపి వె
న్నెలలను గాయించు నెలతమిన్న

గీ. వనమునంతయు బంగారు నరకుపోసి
పూఁపూసిన చందాన పొలుపుజూప
మేనమెఱుగులు వెదజిమ్మ మెలఁతమిన్న
చూఁచుచున్నది తనమేని సొబగు బిగువు.

ఓ మహీరుహమా! పూర్వపుణ్యభాగ్యమేగదా సుఖదుఃఖపరిణామ కారణము. నీవు స్థావరమవైనను దేవేంద్రుండే దేవి నభ్యర్థించి వ్యర్థుండై యల్లాడి తల్లడిల్లుచున్నాఁడో, యా యమృతసాగరవీచిక స్వాయముగా గాఢాశ్లేషసౌఖ్యము నీకొసంగుచున్నది. (ఈర్ష్యతో) నన్ను నీశాఖాకరావలేపంబులఁ దిరస్కరించనక్కఱలేదు. కార్యాసక్తుఁడగు రాజు ధర్మాధర్మములను, యుపకారాపకారములను యోచింపఁడు, సమయము వచ్చిన ప్రజలగొంతులు కోయునని స్మరించుకొనుచుండును. దైవమా! నే వలచిన నారీరత్నము పందెమును గెలిచిన గౌతముఁడు యథేచ్ఛగా ననుభవించుటకే? ఈ వృషాకపి కృశించుచుండ, నా కనులయెదుట, నా వలపులబరిణె నా పాదమస్తకము స్పృశియించుచుండ వృక్షరాజము జూచి యా ఖండలుం డోర్వజాలఁడు. వదులు వదులు. నీ కారణంబున సకలభూరుహజాలంబు భస్మీభూతంబుగాఁ జేయుచున్నాఁడు. నీవు చచ్చితివి. (అని యాయుధముతో నహల్యను సమీపించును.)

అహ:—(భయముతో) ఏమి యీ ప్రళయము. ఋషిపత్న్యాశ్రములకు స్వేచ్ఛావిహారభంగమా? ప్రమదావనంబులు పరపురుష ప్రవే

శాస్త్రములా? రాజులు జారచోర ప్రవర్తకులా? దుష్కార్యముల యందు నిర్భయవ్యాపారమా? పిశాచగ్రస్తునివలె పరాంగనలపైకి దుమికివచ్చుటయా? త్రిదశసామ్రాజ్యగర్వము శాపాయుధుమీదనా విజృంభించుట? ఒంటరిగానుండు లేజవరాండ్రను పిచ్చిపట్టినవానివలె కేకలువేయుచు (ఆయాసముతో) అబ్బా! యెంతకేక! ప్రాణమెగిరి పోయినది. రాక్షసకృత్యము. చిరంజీవి మీ యయ్యగారిని పిలుచుకొని రమ్ము. ఈ దేవేంద్రుని దుండగమణంచును. అహల్య తెకతేరగా జేయ వచ్చినట్లున్నది.

ఇంద్రుడు :—(ఆతురతో) వద్దు వద్దు. ఓ భీరువా! పిశాచగ్రస్తుని వదలించి, శిక్షించుట కీ ప్రయోగించిన మంత్రములు చాలును. నీవు చక్కగా గ్రహించినావు. ఈ దేవేంద్రుడు కామమోహపిశాచావేశితుడయినాడు. నిజముగా నీ పిచ్చివానికి దగినభూతవైద్యురాలవయినను, రాజవైద్యురాలవయినను నీవే. తగినయౌషధములు నీ చెంత గలవు. నమ్మదగిన సమర్థురాలవు నీవుండ నన్యులీజనుని బాగుచేయఁ జాలరు. "కాలబడినపాము గరువక మానదను లోకోక్తి నీ వెరుంగనిది కాదు. స్వభావభీరువులకు భయము, కోపము, పిలిచిన బిరువెట్టివచ్చును నీ వనినట్లు త్రిభువనసామ్రాజ్యధురంధరుండు కావలసినంత కామపరివారసమేతుడయి సేవకావృత్తి? పరిచర్యసేయుటకు సన్నద్ధుడయి యుండ నీకు భయనిదానమా? సకలభేషజస్వరూపురాలవు నీవుండ నాకు పిశాచామయబాధయా?

సీ. పూబోడి నీముఖ పూర్ణచంద్రోదయం
బున మేనిదౌర్బల్య మణగిపోవు
మదిరాక్షి కన్గవ మకరధ్వజంబును
సేవింప దృఢశక్తి చేరలేదా

లీలావతీకైశ్య నీలకంఠేశ్వర
రసమాన దేహంబు ప్రథిమగనదొ
ముదిత నీ యౌవన మదనకామేశ్వరి
గ్రోలినకాయంబు మేలుగనదొ

గీ. దర్పకాంబకపాత విధ్వస్తదేహు
డమరనాయకు డాశించె యతివ యూష
ధములు రెండు, వానిని విను క్రమముగాను
ప్రేమవార్ధరి యద్వైత విమలసిద్ధి.

అహ :—(పరిహాసముగా) నీకుంగల భాషాపాండిత్యమంతయు నా కడనే ప్రకటించితివి. మంచిశిష్యుడే పొందితివి, దీనికిం దగినశిక్షల మీవర కెన్నడు పొందినట్లు కనుపడదు. ఈ విధాతాత్మజనలనం బొంద గలవు.

ఇంద్రు :—పొందకేమి? నీ వయ్యుండినం దప్పక పొంద గలను. భాషాపాండిత్యమా! అదియు నీ యింటివిద్యయే. శారదా దర్శనమున మూగవాడును పండితుడగుచుండ సత్పుత్రివగు నీ దర్శనమున నాకు పాండిత్యముబ్బుట యచ్చెరువు కాదు. ఒకపాండిత్యమేమిటి? ఈ జనునియందే సుగుణము కనుపట్టినీ, అదియంతయు భవద్గుణప్రతిబింబమే. కావున నీవు యోచింపదగిన విషయముమాత్ర మొక్కటి కలదు. నీ గుణములు ప్రతిఫలింపదగిన మహేంద్రునియందు నీచే నుపదేశింపబడబోవు వాత్స్యాయనాగమరహస్యసూత్రార్థ ప్రతిపాదక బోధామృతబీజములు చక్కగా నాటుకొనుటకుందగిన కేదారమని యజమానురాలు సేవకుని వ్యర్థముగా నిలుపగూడదు.

సీ. లేతతామరపాకుచేత స్వేదము వాయు
వీవనా? యొక్కింత ప్రేమసూప
చివురుటాకులు దెచ్చి సెజ్జగాపరుననా?
ప్రేయసీ యొక్కింత విశ్రమింప

పూవులు గొనివచ్చి పొలుపుగాఁ గూర్చనా ?
పరికింప నొక్కింత పనితనంబు
కల్పభూజంబులఁ గలుగుఫలంబులు
తెప్పింపనా ? శక్తి తేఁటపడఁగ
గీ. విమలగుణశీల పలుకులు వేయునేల
తావకారుణ చరణాబ్జ తలము నాదు
తొడల నిడుకొని యొత్తనా పడఁతి నడక
బడలిక లుడుప కడువడి జడిమ విడఁగ,

అనంతరము నీ యనుగ్రహము. ఈ కార్యములయందలి నైపుణ్యము ముందు పరికింపవచ్చుఁ

బేహాగ్—చతురశ్రమం.

వెలఁదీ నీ కటాక్షపంక్తులు - వెదజల్లుమా యిది చెల్లుసుమా
పలుకరాని దుర్భరవనమేడా - భాగ్యనిలయమగు స్వర్గంబేడా
చెలియ మాటతాపసి నీ కేడా - చెల్లరె సందియమా ననుగూడ ॥వె॥

అహల్య :—

భాగేశ్రీ—త్రితాల్.

చాల్ చాలు నీ యుపన్యాసము - సంతసించితిని కట్టిపెట్టు
బాలిశ వేలా నిష్కారణముగ - నిప్పగిదిఁ వృథా చెడఁదలంచెదవు
పరమధార్మికుఁడ విధిన్యాయమా - పరస్త్రీలఁగోరుట శ్రేయమా ?
పురుషోత్తమున కగ్రజుండవు - మూఁడుకోట్ల సురలకు ప్రభువీవై
నేరగునన్ దురితమునకున్ - వారనితరులన్ వచింపగానేల ॥చా॥

ఇంద్రుఁడు :— నీ మాటకు నవ్వువచ్చితినని కోపపడకు. నీ సహజ సౌందర్యమునుఁజూచి మోహించునది దేవతాజాతి. నే నొక్కఁడనే కాదు. నిన్నువలచి లోలోపల కృశించని యమరుఁడు స్వర్గంబున లేనే లేఁడు. నే నొక్కరుండ సర్వస్వము సమర్పించి నీ చరణరాజీవములఁ

ప్రాణము లర్పింపఁబూనినాఁడ. నా సహపాఠి మఱియొక్కఁడుగలఁడు. అతఁడు లోకచక్షువగుటచే సర్వదా నిన్ను పరికించుభాగ్యము, కరంబుల స్పృశించు నదృష్టముగలిగి కొంతతృప్తివహించి పరాయత్తవృత్తికిఁగుందుచు నెట్లటో కాలము గడుపుచున్నాఁడు. నీ సౌందర్యవారాసిలో మునిగి, నీ విలాసదుర్గమకాంతారంబునఁజిక్కి, నీ మనోహరానయనజాలంబునఁ దగులుపడి, నీమృదులమనోహరాంగప్రచారమాశించి యున్మోళ్ళూరి, తెప్ప లల్లార్చి, శృతిప్రాసలురోసి, సకలవ్యవహారములు మాని, నాలుక చప్పరించి, యోష్ఠంబులు కొరుకుకొని, తలలు పరికించి, దారాపుత్రాదుల తిరస్కరించి, మనోరథసౌధంబులు కల్పించి, హృదయహర్మ్యంబుల నీ నిగ్రహములు స్థాపించి, పంచేంద్రియవ్యాపారంబులు మఱచి, నిన్నుపాసింపని యమర్త్యులు లేరని, మదనునిసాక్షిగా నీ పాదములుపట్టి ప్రమాణము చేసెద. కాముకులమాటలు ప్రమాణములుకావని నీ వంటి రసజ్ఞురాండ్రు తిరస్కరించినఁ దిరస్కరింతురు గాక! మహేంద్రుఁ డుచ్చరించునది యథార్థముకాకపోదు. ప్రాణిమాత్రుఁ డెవ్వఁడు యిది కాదనఁజాలఁడు

సీ. నీ మోముసరి యెందు నెమకిన లేదంచు
జంద్రునిపై బాస సలుపవచ్చు
నీ కన్నుగవనంటి నీటు లేదని యెందు
తమ్మిమొగ్గల గాలఁ దన్నవచ్చు
నీ నూనిపసగుల్కు గోము లేదని యెందు
నమృతంబు చేగొని యాడవచ్చు
నీ కైశ్యమున కెన లోకాన లేదంచు
పాముపడగను చేపట్టవచ్చు
గీ. మత్తకాశిని నీ మధ్యమమునకు తుల
లేదు లేదని హరిముందు వాదులాడ

వచ్చు నీ మీఁద మోహంబు వలనఁ గాదు
అనృతము బలుక నిక్క మహల్య వినుము.

ఇది నా యభిప్రాయమె కాదు. త్రిజగజ్జనాభిప్రాయము. వలపనునది మెఱుపు సొమ్మువంటిదిగాదు. సహజముగాఁ గలుగు వికారము. ప్రతిక్రియ లేకపోవునది కాదు. మంత్రములకు ఫలంబులు ప్రాలునా? ఫలోదయంబులగునా?

అహా:— నీ కీకవిత్వధార నిరాఘాటముగా ప్రవహించుచున్నది పాపభయ మావంతయు లేదే. కనులు విప్పి యీ గౌతమాంగనను పరికింపుము. తైలోద్వర్తనాది సంస్కారములు లేక స్నానశాలల శీతోష్ణాది బాధల నలయుక వహించి కర్కశంబు వహించు నీ శరీరము. తైలసంస్కారాదులు లేక జడలు పెనువేసికొనుచున్న యీ వేణియు, జీర్ణములై కర్కశములయిన నారచంచలు, యీ యాకృతి, నీ మనంబు హరియించుటకూడ నా దురదృష్టమె గాఁబోలు మహేంద్రా! తిరుగ నీ ప్రయత్నమేల మొదలిడితివి? నా స్వభావ మా శుభమండపమున గ్రహియింపలేద? ఈ వికారమును నా మాటలు మఱపునకు వచ్చెనా? లేక నీ సహజదౌరాత్మ్యంబు విడఁజాలకపోయితివా? వివాహమునకుఁ బూర్వమే నా యందనురాగముంచినట్లు నీవు ప్రకటించినపుడు సత్యమునను నా తిరస్కారమును నా యూహ మఱచిపోవలయును గాని బుద్ధిమంతుఁడవుగదా తిరుగ నీ దుర్వృత్తి తగునా? అనురాగము సహజాయాతముగాని కృత్రిమకల్పనాజనితముగాదు. మోహకురంగములు నీ జాలములోఁ జిక్కుదురుగాని యాత్మజ్ఞానముండిన నీ యకాల వసంతాగమాదులకు గారిణ మాయఁజాలకుండరు, ఓయి వెఱ్ఱిదేవేంద్రుడా! యీ పనికిమాలి కార్యమునకై యెంతశ్రమపడితివి! జరకాలకిన్నుగల బుభుక్షుజనునితోఁ విరోధముఁబూనుట, వేదవతీబలాత్కారమున రావణుఁడు శపింపఁబడినట్లు నా చేతనో నా భర్తచేతనో శపిం

పంబడుదువు. మా మునికులంబునకు శాపకుండవగుట నింతశాంతము వహింపవలసె. వచ్చినత్రోనఁ బట్టుము.

ఇంద్రు:—ప్రేయసీ! నేను నిత్యము జాణలగు స్త్రీల సహవాసము చేయువాఁడనుకాని పరమఛాందసపు ఋషినిగాను. దైవసంకల్పమెట్లగునో తెలుపజాలనుకాని నీవు బలికిన పలుకులలో నా యందనురాగశూన్యమున్నట్లు బాహ్యముగాఁ గనుపించదు. కనుపించుటకు విలువ లేదు. నీ యాకృతి కాననావాసమున విగతశోభల నొందుచున్నదనియా నీ యభిప్రాయము? అట్లనుట కవకాశము లేదు వినుము.

సీ. శైవాలమున నుండు జలజంబు కాంతుల
వెదజల్లుటలుమాని చేయునొక్కొ—
పంకాంకితంబైన పద్మారి బింబంబు
వెన్నెల లుడియుట యేనొక్కొ—
కంటకంబులు తోడు గల్గిన కేతకీ
కుసుమంబు తావులఁ గురియదొక్కొ—
నీహారకణసక్తి నిలిచి తామరవిమీఁద
ముత్యంపు టాకృతి బూనదొక్కొ—
గీ. సహజసౌందర్యముండిన చాలు మగువ
పసుపు పేదిని సోకిన పంకమట్టి
మేలు బంగారు మైపట్టి లీల శోభ
లమరఁజేయును సౌందర్య మన్నిటికిని.

ఇది యుత్ప్రేక్షాతిశయోక్తులలో గణింపఁబడదు, మఱియొకమాట. స్త్రీలు సుకుమారులనుట లోకప్రసిద్ధము. కావున మనంబుగూడ మిగుల సుకుమారమని కాముకు లభిలషింతురు. లాభనష్టములు కర్మానుసరణమును. ఉక్తిప్రత్యుక్తులకు, కాలము లేదు. నీ వద్ద ముసుగుపెట్టుట లేదు దేవేంద్రుడు నిన్ను బలాత్కరింపనున్నాఁడు. ఏమందువు? (అని సమీపించుచున్నాఁడు. తెరజారును,)

తృతీయాంకము—సమాప్తము.

అహల్య.

చతుర్థాంకము.

ప్రథమ రంగము—స్వర్గలోకము సౌధము.

ఇంద్రుఁడు :—(స్వగతము) దైవము నా విషయము గట్టిపట్టు పట్టినాఁడు. అహల్య నా విషయమై పూర్తిగా విరక్తురాలుగాలేదు. అట్లైన నేను బలాత్కరించినపుడే నన్ను శపించియుండును. లేదా భర్తకు దెలియఁజేసియుండును. తెలియఁజేసిన నాతఁడు శాంతమూర్తియగుట నా పాపము నన్నే కాల్చునని యుపేక్షించియుండునుగదా? అహల్యకనురాగములేనిచో సునంద నా దాసియని తెలిసినపిమ్మటగూడ గారవించునా? మన యుద్యానవనమునందలి పుష్పమాలికలఁ గ కబుసు పంపియుండదు. అభిజాత్యమునకు పెనిమిటివలన దనకు గొప్పముప్పు వచ్చునని తెగించలేకయున్నది. స్త్రీల కిజడిమ సహజము. అశ్వామాంకోహించువానికే పాతశంక. మహేంద్రుఁడు నూతనఋషి వేషధారి గాదలఁచినాఁడు.

సీ. స్వర్ణచేలంబులు వదలించి కాషాయ
వసనముల్ మొలఁగట్ట వలచినాఁడు
మలయజపంకంబు తొలఁగించి మెయినిండ
బూతిపూతను బూయఁ బూనినాఁడు
వరరత్నహారాళి సురగించి మెడనిండ
తులసిమాలలు వేయఁ దలఁచినాఁడు
వజ్రంబు శస్త్రంబుఁ బట్టుహస్తముచేతఁ
గుండికఁబట్టఁగాఁ గోరినాఁడు

గీ. ఛత్రచామర చిహ్నముల్ సడలఁజేసి
పరమఋషి చిహ్నములఁదాల్చ మరగినాఁడు
ఇంద్రపదవిని వదలి ఋషీంద్రపదవి
నిలువనున్నాఁడు, పాకారి నేర్పుమీర.

మదన విజయమంగళదేవతాకరగ్రహణసమయ మంగళాచరణ స్నాన మాచరించి పెళ్ళికుమారవేషము ధరించెద. ఇప్పుడు నిశీధి దాటినది. ఇంక నొకజామునకుగాని గౌతముడు స్నానమునకుఁ జనడు. అంతకాలము నిరీక్షించుట కష్టముగానున్నది. మఱియు కాలకృత్యముల కహల్య నిద్రనుండి లేచును. (యోచించి) కోడికూయఁగనే గౌతముడు నదీతీరంబున కేగును. ఇప్పుడే భూలోకంబునకుంజని మాయాకృకవాకురూపంబుఁదాల్చి కాలజ్ఞానమువలెఁ గూసి యిప్పుడిప్పుడే స్నానమునకంబంపి నిద్రామోహితయైన గౌతమాంగన నస్మదీయార్ధాంగలక్ష్మిగా జేసికొనియెద. (గడ్డముబాఱు సూచించి) తలచుకొనినమాత్రముననే మేన బులుక లెగయుచున్నవి. ఇది యశుభసూచకమా? కాదు. కాకేమి? అగును. కర్తవ్యాంశమునం దనవసరప్రసంగ మెందులకు? మంచిది. మాయవేషముతో నా కోర్కె దీర్చుకొనిన నాకు సంతసము చేకూరు. అహల్యకు పాతివ్రత్యభంగము కానేరదు. ఈ రహస్యము బయలుపడుటకు మార్గములేదు. కాని నేను మహేంద్రుడనని యామె యెఱింగినతరి నాకుంగలుగు సంతోషమునకు మేరయుండునా? యథార్థము తెలిసినపిమ్మట నైన నా యభీష్టము నెరవేర్చకుండునా? ఎన్నటికైన నాకు నహల్య స్వయముగా నాశ్లేషసౌఖ్యమొసంగునా? ఈ యుపాయమున దేవేంద్రుఁడు మోహబంధవిముక్తుఁడు గావలయు. నా భార్య యీ ప్రయాణము పనికిరాదని యడ్డుపెట్టినది. ప్రశస్తవశమున మాయోపాయమున గార్యము సాధించవలయునంటిని. ఋషివేషపుమాట నోటరానేలేదు. మనోగతాభిప్రాయము కనిపెట్టియుం

దనా? వీలులేదు. నామాట యెట్లు తెలియును? నేను చేయునది చోరకృత్యము గాన నా యాత్మభయమే నన్ను పీడించుచున్నది. త్రోవనుబోవువారందరు తన్ను చూడవచ్చిరనియే తస్కరునియోచన. దుష్టకార్యప్రవర్తనులకు భయము వెన్నుదన్నియుండును.

సీ. చోరత్వమును జేయఁ జేరినమనుజుండు
చీమచిటుక్కన్న చెదరిపోవు
జారత్వమును జేయ సాఁగినమనుజుండు
తలుపు బర్వినగానె తల్లడిల్లు
మోసంబు జేయఁగా మొనసిన మనుజుండు
ముచ్చటాడిన దల్లఁబోయిచూచు
కూటసాక్ష్యముఁ జెప్పఁ గోరినమనుజుండు
ప్రశ్నచేసిన తప్పి బాటఁబోవు
గీ. కపటకృత్యము జేయఁగా గడగువాఁడు
పరులఁజూచిన లోలోనఁ భయముపడక
తప్పదెట్టుల పాపంబు దాఁగదనుచు
పలుకు లోకము నిక్కమా పలుకు జగతి.

అది నా కనుభవమునవచ్చినది. (యోజించి) తెల్లవారబోవుచున్నది. గౌతమవేష మలంకరించుకొనియెద. (అని నిష్క్రమించును.)

శచి:—(ఆతురతతో ప్రవేశించి) నాథుఁ డర్ధరాత్రంబున లేచిపోయినాఁడు. ఇప్పుడే కనుగొంటిని. ఎంతలో నెంతదూరము పోయినారు? కాముకులుపడు పరితాపమునకు మేరలేదుగదా!

సీ. ఆహారమింతయు దాహంబుసుంతయు
పరిగణింపరుకదా వలపుచేత
మర్యాదయునుమాట మంచితనంబును
తలపోయ రయ్యారె వలపుచేత

అభిజాత్యముఁగాని ప్రాభవంబునుగాని
భావించలేరుగా వలపుచేత
పాండిత్యమైనను ప్రఖ్యాతినైనను
నిలుపనెంచరుగదా వలపుచేత

గీ. వలపుగలిగినవారికిఁ దెలియదార
క్రిందుమీఁదును క్రిందయనుచు
పరులుచెప్పిన వినరెంత వారుగాని
యంధులగుదురు మోహాంధ మావరింప.

నెత్తిని నోరుపెట్టుకొని, వలదువలదని వెంటఁబడి మొత్తికొనినను మగజాతియేమోగాని పరకాంతలపై వలపుగలిగి పశుప్రాయులగుదురు. భర్తననరాదుగాని యీ యహల్య యెప్పుడుపుట్టినదో నా మంగళసూత్రమునకు ముప్పుగప్పుచున్నది. నా నాథునిమనంబుఁ ద్రిప్పఁజాలకపోయితినే. మాయోపాయముచేత పతివ్రతను పరిభవించిన శ్రీమహావిష్ణువు బృందాపరిరంభణమొనర్చి యీజరామరణములు బలుజన్మలెత్తవలసి వచ్చెను. నా భర్త కెట్టియిక్కట్టులు రానున్నవోగదా! నీడవలె నీతని వెంట నంటియుండవలయు. నాథుఁడేమార్గమున బోయెనో? ఎట్లు కనుగొందును? (అని పరిక్రమించును.)

ఇంద్రుడు :—(గౌతమవేషముతో ప్రవేశించవలయును.) రాజు తలఁచిన దెబ్బలకు కొదువా? మనము వేషము వేసిన నచ్చువలె నుండవలసినదే. నన్నుఁజూచి యెవ్వరు గుర్తింపజాలరు. నేను పూర్ణముగ మారిపోయినాను. (దేహము చూచుకొని) భూమికాప్రసాధన మెంతో రమ్యముగానున్నది. కంఠధ్వని మార్చుకొనుట మిగులఁగష్టముగానున్నది. అల్పాక్షరములఁ బ్రయోగించి కొంతదనుక మూకీభావము వహించి కార్యము గడుపుకొనివచ్చెద. (అని రెండడుగులు నడువగా)

శచి :—(వెనుకనుంచివచ్చి పాదములు పట్టుకొని) చనవలదు. నాథా! యిది యేమి ముష్టివేషము? ఈ ప్రయాణ మెక్కడికి? ఈ యర్ధరాత్రి భూలోకప్రయాణమా?

ఇంద్రుడు :—(రిచ్చవడి సిగ్గుతో నుండును.)

శచి :—పతివ్రతాపరాభవ మెంతకు చాలదు? ప్రభువులే, మీరలే యకృత్యమునకుఁ బాల్పడుదురు? ప్రజలకు నీతినేర్పవలసిన పెండ్లే దుర్నీతిగ సంచరించిన ప్రజలను శిక్షించువారెవరు? ఆవు చేను మేయ దూడ కంచ మేయునా? ఎంతయపకీర్తి దెచ్చుకొనుచున్నారు. మీరు స్వయముగాఁబోయి ప్రతిమాలినపుడు తమ కామె యొనర్చిన హితోపదేశమునకు నిరుత్తరులై గదా తిరిగివచ్చితిరి.

ఇంద్రుడు :—(కోపముతో) నా వెంట పిశాచమువలె బడితివే.

శచి :—పిశాచ సంచారకాలమునకు దాము బయలుదేరిన పిశాచము వెంబడించదా?

ఇంద్రుడు :—నోరుమూయుము. నా యెదుటనుంచి లేచిపొమ్ము మితిమీరి మాటాడకుము. ఇల్లువిడిచి మహారాణివి యొంటిగ రాఁదగ దని తెలియదా? పురుషుం డొనరించు గార్యములలో స్త్రీల కసన సరప్రసక్తి కూడదని తెలియదా?

శచి :—తాము యింటికి దయచేయుఁడు మీ చిత్తమువచ్చి నట్లు నన్ను శిక్షించుడు. పతివ్రతాపరాభవము మానుఁడు. మీ ముఖ కాంతి పరిశీలించుకొనుడు. ఎంతభీభత్సముగానున్నదో. శరీరమంతయు స్వేదము వెల్లివిరియుచున్నదే. పాపకార్యము నిత్యము చేయువారికిఁ దగుగాని, మీవంటి బుద్ధిమంతులు క్రొత్తగా నిట్టియకృత్యములకు లోఁబడగూడదు.

సీ. హత్య నిత్యముఁజేయ నలవాటులేకున్న
కరకు కత్తిని మేక నరుకగలమె

దాతృత్వమునఁ జేర్పు దగిలిన ధన్యుండు
యాచకు లేదు పొమ్మనఁగఁ గలఁడె
అనృతంబు లాడుట యలవాటుపడనట్టి
పుణ్యుఁ డబద్ధాలు బొంకగలఁడె
శాంతిచిత్తమునందు సంతరించినయోగి
విషయాభిలాషకై వేడ్కఁగనునె

గీ. పాపమొనరింప ధైర్యంబు వలయుఁ జాల
మనకు దగదయ్య వినవయ్య మాట నెయ్య
ముంచుమయ్య నా విన్నతిని యొప్పదయ్య
సతులఁ బరిభవించుట నీకు సాగదయ్య.

ఇది యేమో కాని నాకు భీతియగుచున్నది. ప్రార్థనమాలించి యింటికిఁ జనుఁడు.

ఇంద్రుడు:—(కాలితోఁ దన్ని) అభ్యంతరము చెప్పకు. అభ్యంతరమునకుం బొమ్ము.

శచి:—నాథా! తమరు తామసించిన మనవిఁ జేయఁజాలను గాని యిప్పుడు తమరు ధరించిన వేషమే తమ యశుభమును దెలుపుచున్నది. మహారాజు లీ ముఱికినారబట్టలు గట్టవలసిన గ్రహచారమేమి? మొగమునిండ బూడిదయేమి? పిలువ బంటును లేక యొంటిగా నిశాసంచారమేమి? కాముకులు యోజసేయరుగాని పరకీయ నాశించుటకన్న పాపకార్యము నీచకృత్య మింకొకటి కలదా?

సీ. సేవకులైనముందు చిత్తముచిత్తమం
చనుచు మీ ముందుగాఁ జనరదేమి?
కైదండయొసంగుచుఁ గనుచూపు గనిపెట్టి
ముందు నడిచెడి దిగ్భూపులేరి?
పాలవెల్లిని బుట్టి నైరులఁ గనుగొట్టి
తమరు వహించు చౌదంతియేది?

రాజవేషోచిత రమ్యంబులై యొప్పు
సరిగంచు సూక్ష్మ వస్త్రంబులేవి?
గీ॥ యేమియునులేక ఋషివోచు నిట్లుతిరుగు
వారలో గ్రహచారబలము పలుకవశమె
యన్యకాంతల వలచిన యయ్య నిట్లు
మారువేసము వేయక తీరదయ్య॥

పరకాంతాగమనము మర్యాదాభూరుహమూలలూనకీటకము. అన్యభామినీ సహవాసాభిలాష ప్రాణధనంజయదక్షీకరము. కులనారీ పరాభవోద్యోగము చిరకాలోపార్జితసత్కీర్తిరాజీవమత్తసింధురము. ఇతరసాధ్వీసుఖసంశ్లేషానురాగము, విజ్ఞానపర్వతశృంగవిపాటనసహస్రధార. మనజ్ఞాతులు దుష్టకార్యలంపటులగుటచేతనేకదా నిశాచరుని యపకీర్తివడయుట, మీరును మీసోదరుడును గలిసి చంపుట. యెరు లేవియొనర్చిన మనకపకారమని యెంచి సహించలేకయుందుమో యట్టి కార్యమొరులకు మనమొనర్పకుండుటయే పరమధర్మము. ఈమె మనకు ధర్మముచెప్పునదియాయని యాగ్రహింపకుడు. ప్రయాణము మానుఁడు తెల్లవారనిండు.

ఇంద్రు—ఈ యుపన్యాసము పదిదినములు కంచుగంటవాయిం చునట్లు చెప్పగలవు. ఊరకొట్టనక్కరలేదు వాగుటయేనా! ఆఁడుదానిపాటి యోచన మగవానికుండదని గర్వము. పరకాంతను మగడు వలచినాఁడన గిలగిల కొట్టుకొనిచత్తురు. తమయధికారమును చూచుకొనరు. (కోపముతో) ఇంకగట్టిపెట్టు, వాగకు. చెంపపెట్లును ప్రేలును. బుద్ధి తక్కువమాట లాడకు. భర్తతో సహవాసము, కత్తిమీదసాములవంటిదని తలఁచుకొనుము. యథేచ్ఛానువ్యాహారములు నెడలనీయకుము. పిలువనిపేరంటమున కేలరావలయు? అనవసరప్రసంగమున నుపకరించునది లేదని తెలుసుకొనుము. చచ్చినట్లింటపడియుండి ప్రాచిపనిసేయ మగు

వకు తెలివి యెక్కడనుండివచ్చును? కీచురాయికూసినట్లు వాగుచు పిశాచమువలె నాకంటబడితివే, పొమ్ము. (అని కాలితో దన్నిపోవును)

రెండవరంగము — గౌతముని శయ్యాగృహము.

నిశీథసమయము—గౌతముఁడు నిద్రించుచుండవలయును.

అహల్య—(పెనిమిటికిఁ బాదములొత్తుచు స్వగతము) నేఁడు నామనము పూర్తిగా చీకాకుపడినది. ప్రమదావనమున దేవేంద్రునిఁ దిరస్కరించి వచ్చినదిమొదలు గృహకృత్యములయందు మనంబు ప్రవర్తించుటలేదు. నిక్కముగా నాచిత్తము కామవికారములకు లోఁబడినది. తీక్ష్ణాగ్నియందు బంగారము కరిగినట్లు కామశరఘాతాగ్నికి నీరుకంటె పల్చనగా ద్రవించుచున్నది. నామాటయేమి! నాయాశ్రమప్రాంతమందలి స్థావరాదులుగూడ మీనకేతనప్రచారంబున మైమరచిపోయినవి. వేయేల! వ్రతనియమమునం గృశించిన నా నాథుఁడుగూడ నాతోడ సరసోక్తులు ప్రారంభించినాఁడు. ఇదియంతయు మహేంద్రమాయాజాలమయినను సహించుట దుర్లభముగానున్నది. ఎంతనియమమున్నను విషయగ్రామమును జయించుట దుర్లభము. ఇంద్రియగ్రామము విద్వాంసునిగూడ నాకర్షించునని వ్యాసభట్టారకుఁడు వాక్రుచ్చినది యనుభవమునకు వచ్చినది. ఏబాధనైనను సహించి యిముడ్చుకొనవచ్చునుగాని, కామబాధను సహించి ధర్మమును గాపాడుకొనుట దుష్కరము. ఇది యరణ్యప్రాంతమయి పురుషాభావమగుట నాకు పరమోపకారమయినది. నియమవంతుఁడగు మహామునియే ప్రద్యుమ్నసౌఖ్యాభిలాషియైనాఁడు. నామనంబున వారాసిపొర్లినట్లు శుచిరసము వెల్లివిరియుచున్నది.

సీ॥ పండువెన్నెల మీఁద బడ చండ్రనిప్పులు
పైనఁబోసినయట్లు భగ్గుమనును
గండుకోయిలకూయ గుండె ఝల్లనిపోయి
మదికేమొ విభ్రాంతి గదురుకొనును

చిలుకపల్కినఁజాలు తలదిమ్ము ఘటియించి
క్షణమున మేను చీ కాకుగనును
భృంగీరవమ్ములు భీభత్సమొనరించి
స్వేదమ్ము మెయినిండ వెలుగుకొను

గీ॥ మలయపవనము మెయిసోఁక కలతగదిరి
వేఁడిగాలుపు రక్తంబు పీల్చినట్టు
శుష్కగాత్రినిఁ జేసె నీ చోద్యమేమొ
మారవీరపరాక్రమ మహిమగాక.

బంగారమునంటె నాబుద్ధి పాడుగానున్నది. మాతల్లి నాకొనర్చిన ధర్మోపన్యాసములు సుడిగాలి శుష్కతృణములవలె కామవికార వాతావరణంబున సుడిగొనిపోయినవి. ధర్మమో, యధర్మమో ప్రకృతి సౌఖ్యము పూర్తిగా ననుభవించినది ప్రాణములు నిలుచునట్లులేదు. సర్వాభీష్టములు నెరవేర్పు నాభర్త నాచెంతనుండ నా కీయోచన లెందుకు? నిద్రలేపి నాస్థితిని వెలువరింతు. (యోజించి) స్త్రీలకుసిగ్గు భూషణమేగాని యిట్టిసమయమున, శృంఖలములవలె నిర్బంధముగా మనోగతాభిప్రాయముల వెలువడనీయదు. చిరకాలస్నేహమున, సర్వరహస్యములు గుర్తెఱింగిన పెనిమిటిచెంత సిగ్గుపడుట పనికిరాదు. కులటలు పరపురుషునికంత నభిమానమునందలి శరీరస్వాధీనమొనర్తురట. దుర్లభము, నింద్యము. నింద్యమననేల ప్రకృతివికార మొట్టిసిచకార్యమునైనఁ జేయించు. ఇప్పుడు నిశీథిదాటినది. కాని, నాథుఁడు నిద్రించి గడియయైనఁగాలేదు. ఏమనిలేపను? స్నానకాలమయినదని చెప్పెదను. (అని భర్తను సమీపించి నిదరలేపవలయును.) గాఢనిద్రాపరవశుఁడ యినాఁడు. (తిరుగా నిద్రలేపవలయును.) ఎంతనిద్రపట్టినది! ఇదిగూడ మాయకాదుగదా? ఒక్క మేలుకొలుపు పాడెదను. (అని ప్రారంభించును.) (గానముచేయును.)

గౌతము— (నిద్రలేచి) ఏమి! యర్ధరాత్రి మేలుకొలుపులు ప్రారంభించినావు! తెల్లవారినదియా! పరుండి క్షణమయినను కాలేదే! అప్పుడె తెల్లవారినదియా?

అహల్య—తాము విశ్రమించి చాలసేపయినది. బడలియుండుటచేతఁగాబోలు కాలము తెలియలేదు. పిండియారబోసినట్లు వెన్నెల చూడుడు. శరత్కాలచంద్రికవలె ముచ్చటగానున్నది. కోకిల కేకలు వినుచున్నారా? వసంతకాలమునఁ జెలరేఁగినవి. దిక్కులు తెల్లవారుట యేమి? నా దేహ మెంత తెల్లవారినదో చూడుడు.

గౌతము—మంచిగంధము పూసికొనినఁ దెల్లవారదా? ఆకూయునది కోకిలఁగా వినబడుచున్నదా? కోడి కూయుచున్నది. తెల్లవారవచ్చినది. మంచిపనిచేసినావు. స్నానమున కేఁగవలయు. దంతకాష్ఠమును తీసికొనిరమ్ము.

అహల్య—(స్వగతము) శుక్రోదయము గాలేదు. కోడి కూసినది. నామనోరథము విఫలమయినది (ప్రకటముగా) నాథా! నక్షత్రములఁ జూడుడు.

గౌతము—చూచినట్లే. నీచిత్తవికారము నాకుఁ దెలుసును. అదుగో! కృకవాకు. వేకువయినదిఁ స్నానమున కేగవలయు. నదీతీరముననే కాల్యకృత్యములు నెరవేర్చుకొనెదను. నాకమండలము తీసికొనిరమ్ము.

అహల్య—(సిగ్గుపడి) ఇప్పుడు, మీరు నంటరిగానుంచి పోయెదమన్న నేమో భయమగుచున్నది. నాకేమి చిత్తవికారము! ఏమో క్రొత్తమాటలు ప్రారంభించినారే! అర్ధరాత్రి స్నానమున కేగుచున్నట్లెయున్నది.

గౌతము—నిక్కముగా నీమనంబు నీస్వాధీనములో లేదు.

సీ॥ కోడి కూయుచునుండఁ గోకిల కేకంచు
పలుకుచుంటివిగాద కలికిమిన్న

వేఁకువగానున్న వేళ రాత్రియటంచు
  చెప్పుచుంటివిగాదె చెలువమిన్న
వెన్నెలగనుగొన్న పిండిబోసినరీతి
  గనుపించెనంటి వో కలికిమిన్న
గందంపుపూతతో గలిసిన నీమేను
  తెలుపారెనంటి వో తెరవమిన్న

గీ॥ పలుకులన్నియు వ్యత్యస్త ఫణతినుండఁ
జిత్తమున కేమొ విభ్రాంతి హత్తెననుట,
తప్పు నామాట కోపమా తరుణివినుమ
కాలగుణమిది నీకేలఁ గాని కలఁత॥

అదుగో! కోడి తిరుగకూసినది. స్పష్టమయినదా?

అహల్య:— (లజ్జ నభినయించుచు) అవును. కాలగుణమే! కాక పోయిన బ్రత్యక్ష విషయమునకు వివాద మేలకలుగును? ఈ యకాల మాధవలక్ష్మి యేమి?

గౌత:—అకాలముకాదు. స్నానకాలమే. ఇది మాధవలక్ష్మి గాదు. మదనలక్ష్మి. సర్వము నీమనోభవవిభ్రాంతియే. తారుణ్యప్రభావము. (అని కమండలము తీసికొని నడుచుచున్నాడు.)

అహల్య:—తమరు పండితులు. ధ్వనివ్యంగ్యములు సహజముగాఁ గల్పింతురు.

(గౌతముఁడు నిష్క్రమించును.)

తృతీయరంగము.

ఇంద్రుడు:—(గౌతమమునివేషముతో ప్రవేశించుచున్నాఁడు) ఇప్పటికి నాయుపాయమును సాంతముగా ఫలించినది. గౌతముని యేటికిఁ బంపినాను. మదనునికి మొన్న నాచే నొనర్పబడిన బహుమానమునకుఁ దగినయుపకారమునకుగా నహల్యను పూరిగా బాధించుచు

న్నాఁడు. భార్యాభర్తల సంభాషణవలన నహల్యామనోగతాభిప్రా యము నాకు స్పష్టపడినది. నేను కూసిన కోడికూత గౌతముని గృహం బునుండి తోలివేసినది. విరించితనయ కామవేదనాపరవశయై శయనిం చినది. (శరీరమును పరిశీలించుకొని,) నావేషము చక్కఁగాఁ గుదిరి నదిఁ ఇప్పుడు నన్నెవరు గుఱుతుపట్టలేరు. ఆమూలఁ బరుండియున్నది విద్యార్థిగణము కాఁబోలు. నేనిప్పుడు జాగుసేయరాదు. వచ్చినపని నెరవేర్చుకొనవలయు. (కొంచెము ముందుకునడచి) గుండెలలో దడ పుట్టుచున్నది. అడుగులు తడఁబడుచున్నవి. దేహము వడకుచున్నది. శిరము తిరుగుచున్నది. చోరకృత్యముగూడ నొక కష్టతమకార్యమే. ముందుచేయఁదగినపని తోఁచకున్నది. ధైర్యమును పాదుకొల్పవలయు. సందేహములతో కార్యముచెడును. కాలము దాఁటిపోవును. చిక్కిన సమయమును చెడగొట్టుకొనరాదు. (మౌనముగాఁజూచి) నహల్య పరుండియున్నది. పోయి పలుకరించెద— ఏమనిపలుకరించవలె? (యోచించి) ఇట్లననవలె. అందరికాదు. నీయిష్టము దీర్పవచ్చినానని ముందుగాఁ జెప్పవలె. సమయోచితముగాఁ బ్రవర్తింపవలయును సర్వమునకు ప్రధానముగాఁ దగు. కాముఁడవుడు తోడుగానుండును. (అని లోపలికిఁబోవును. యహల్యనునుకనుంచినవలయును.)

అహల్య:—(చక్కఁగ నలంకరించుకొనుచు) నామనోగతాభిప్రా యము నీవెఱింగకపోలేదు. కృత్యములందలి నియమము నిన్ను కర్మ కాండలోనికి నాకర్షించుటచే స్నానసమయమునకుఁ బగుపిడియుంటిరి. నామా యకోరికకూడ నిష్ఫలమై చాపురించినది. నిజముగాఁ బిల్లవారలేదు.

ఇంద్రుఁడు:—(జడియుచు స్వగతము) నాసంగతి కనిపెట్టినట్లున్నది. చిన్నతనము కలిగినదే!

అహల్య:— అబ్బా! కామవికారము పిచ్చి కల్పించినది. గృహకృత్యములయందు బుద్ధి చొరకున్నది. మా మహేంద్రుని పిలిచి అగ్నిహోత్రిగృహముల నలంకరింపమందునా?

ఇందు:—(స్వగతము) నా పేరుకూడఁ దెలిసికొనియుందునా? ఘుణాక్షరన్యాయమా?

అహ:—మనమున కేమియో భీతియగుచున్నది. విద్యార్థులను లేపుదునా?

ఇంద్రుడు:—(స్వగతము) ఇదే బయటఁబడుటకు మంచిసమయము (ప్రకటముగా) నే నుండగ బరులనేలఁగోరెదవు?

అహ:—(తుర్లిపడి సంతోషముతో) నాథా! స్నానముచేయ కుండగనే తిరిగివచ్చితిరా! ఏమి వేళకాలేదా? చలిగానున్నదా? (అని లేచి చేతిలోని కమండలము తీసికొని) ఈ శేలుఁ గట్టుకొనుఁడు. (అని శేలువనివ్వఁబోఁగా)

ఇంద్రుడు:—(సంతోషముతో) ఎన్నిదినములకు నా మనోరథము నెరవేరినది! అక్కరలేదు. నీగాఢాశ్లేషము నాకు సహస్రశరాంకనములు (అని పొంగాటు నభినయించుచు) నోరజాగినదే! యొకలు తెలియక నుడివినాను.

అహ:—మనోహరా! క్రొత్తవానివలె నటించుచున్నారే! మీ కెన్నిదినములనుండియో నా వలచినని మనోరథమొకటియా.

ఇంద్రుడు:—(స్వగతము) నా రహస్యమంతయు వెలువడినది. ధైర్యమువహించెద. (ప్రకటముగా) నీవు నాకొక క్రొత్తదానివలెఁ గనుపడుచున్నావు. నీ మనోగతాభిప్రాయమెఱిగి నీ కోర్కెదీర్చిపోవ వచ్చినాను. శ్రీయసీ! విలాసము లెప్పటికప్పటికి క్రొత్తయగుగావా? వేకువ సమీపించుచున్నది.

అహ:—మీరు సరసులు, చతురులు నన్ను వ్యంగ్యముగా పరిహాసించుచున్నారు. నాకుగూడ నీ సమాగమము నూతనముగాఁ గనుపట్టుచున్నది. నన్నెపుడైన నిట్లు హాస్యమాడియుంటిరా? (దేహము పట్టిచూచి) మనోహరా! యీ దేహమం దీకంపమేల! ముఖవికారము క్షణక్షణము మారుచున్నది కారణమేమి?

ఇంద్రు:—(స్వగతము) ప్రతివాక్యము నా మాయావేషము నుద్ఘాటించుచునే యున్నది. ఇది నామనోదౌర్బల్యమా, భాషాచమత్కారమా? (ప్రకటముగా) ఆఁ! యేమియులేదు నీవనినట్లు శీతబాధ మారవికారప్రభావము.

అహల్య:—(లజ్జ నభినయించి) పురుషులు గంభీరస్వభావులు-ప్రకృతిగుణ మందరికి సమానమే.

ఇంద్రు:—అవునుకాని, నీవుమాత్రము ప్రకృతము నవీనావతారము దాల్చనున్నావు.

అహల్య:—దాల్చినాననరాదా?

ఇంద్రు:—మహేంద్రుడని యంటివే. నీచిత్తము మహేంద్రాధీనమయినదా?

అహల్య:—దొంగా! నీవెంతసేపటినుండి చాటుగానున్నావు? మోసముజరిగిన చెప్పలేనుగాని, పాడుదేవేంద్రుడు వానినిఁ గన్నెత్తి చూచెదనా? నామనం బన్యథా వృత్తిఁ జగుటచే మహేంద్రుని గృహకృత్యములయందు నియోగించనెంచితి. తమరద్ధోక్తినే వినినారు కాఁబోలు.

ఇంద్రు:—(స్వగతము) నిజముగా పతివ్రత మోసపోవుచున్నది (ప్రకటముగా) లేదు. పూర్తిగా వినినాను. చమత్కారముగా నడిగినాను.

అహ:—ఈ యనుమానములే తమరు క్రొత్తగాతములని చెప్పచున్నవి.

ఇంద్రు:—నీ సందిగ్ధముగ్ధభాషణములు నీవు నవీనాహల్యావుగాబోవుచున్నావనిగాదు, అయితివనే చెప్పుచున్నవి. గౌతముని పరిశీలించుకొమ్ము.

విద్యార్థి:—(లోపల) మహేంద్రా! నీదొంగవేషము నాకుఁ దెలియును. లేచి రా!

ఇంద్రు:—(భయపడును) విద్యార్థులు లేచినట్లున్నది. ఆవలకు బోవుదమా?

అహల్య:—వా రిక్కడికెలవత్తురు? మన కేమిభయము? ఎందులకో సిరికితన మేర్పడినది.

ఇంద్రు:—లేదు, లేదు. తలుపువేయకయే వచ్చినాను. నీవు ఒంటరిగా నుంటివని, లోనికి వత్తురేమోయని. ఇందులో సిరికితనమేమి యున్నది?

అహల్య:—కవాటము తెరచియున్న పడకటింటికి విద్యార్థులు వత్తురా? కాని, వేసివచ్చెదను రండు. (అని నిష్క్రమించుచున్నారు)

శచి:—(గౌతమాశ్రమమున) నేను సూక్ష్మరూపమున నాథుని వెనువెంటనే వచ్చినాను. అహల్య మోసపోయినది. పతివ్రతను మోసగించిన, నాథునిఁ గట్టికుడుపకమానదు. గౌతముడు స్నానము చేసి నాఁడు. వెడలుచున్నాఁడని నాపరిచారిక చెప్పినది. ముప్పు మూఁడనున్నది. మరుగుగానుండి జరుగువృత్తాంత మఱయుచుండెద. (అని నిష్క్రమించును)

ఇంద్రు:—(సంతోషముతో) కృతకృత్యుఁడను. పట్టినపట్టు నెరవేరినది. బుద్ధి నుపయోగించి సాధింపఁదలఁచినఁ జేకూరనికార్య ముండదు. గౌతమాంగన తొలుదొల్త నన్నేవగించి తిరస్కారముగా మాటలాడినను పునరాగమనము నభ్యర్థించినది. ఎట్టిస్త్రీయైనను అనుకూలపురుషసాంగత్యము దొరికినపుడు మన నీయకమానదు. గౌతముఁడు వచ్చువేళయైనది. నేనిట నుండరాదు. (నిష్క్రమించును)

శచి:—ఈరోజునకు గండము గడచినది. ఇప్పటికి నాయదృష్టము బాగుగనున్నది. అహల్య విచారములో మునిగినది. ఆమె దుఃఖాగ్ని మమ్ములఁ జుట్టకమానదు. నానాథునితోగూడ నిష్క్రమించెద. (అని నిష్క్రమించును.)

చతుర్థాంకము సమాప్తము.

అహల్య.

పంచమాంకము.

ప్రథమరంగము—గౌతముని శయ్యాగృహము.

గౌతముడు.—(స్వగతము) నాప్రేయసి దినదినము భిన్నమనస్కయై గనుపట్టుచున్నది. ఆచారవ్యవహారములయందు పరిపూర్ణశ్రద్ధ వహించుటలేదు, కర్మాచరమందు సహచారియయ్యెను,

సీ॥ ధమనించమన నగ్ని గమనించ దామాట
సమిధల నిడుమన్న జాగుజేయు
జ్వలియించు నగ్నిపై సమిధలు బడవైచి
ఘృష్టిచే ధమనింప నెంచుచుండు
పిడిచి పోడను పాలు పితికి తెచ్చియు బోయి
తిరుగ పాలను దాను తీయజూచు
మడిబట్టలనుగట్టి మరచిపోయి తినంచు
తడిగుడ్డనేకట్టి తారుచుండు

గీ॥ పిలువ పదిమార్లు 'నేనేమొ వినగలేదు
మఱల జెప్పు'డటంచును తిరుగుచుండు
నొకటి దెమ్మని చెప్పిన నొకటిదెచ్చు
కారణం బేమొ తోచదు కనగ నాకు॥

క్షణమున కొకయలంకారముచేయును. ఏందుకో; తనలో తాను ముసిముసినవ్వులు నవ్వుకొనును. కంటికి గడివెడునీరుగా నేడ్చును. నిన్నరాత్రి నావంటి దుష్టురాలు కలదాయని కలువరించినది. ఎన్నివిధముల నడిగినను కారణము చెప్పలేదు. మనోవ్యాధి కలిగినదా

నివలె శరీరము కృశించుచున్నది. చెప్పినమాటనే పదిమారులు చెప్పును. నిశీథిదాటినను, నిద్రవచ్చుటలేదని పురాణ గ్రంథములు చూచుకొనుట లేక, పదక్రమంబుల విద్యార్థులచేత వల్లెవెప్పించుట చేయుచుండును. ఒకప్పుడు పాదములొత్తుచుఁ గనులకద్దుకొని నాథా! మహాత్ములు. ఆఁడుదానను. నాయందెట్టిలోపములున్నను క్షమించి యుత్తమగతికల్పించుడని ప్రార్థించుచుండును. దీనికిఁగారణములు రహస్యముగాఁ దెలిసికొనవలయును. (అని పరుండవలయును.)

అహల్యః—(శృంగారవేషముతో ప్రవేశించును.) (స్వగతము) నాజన్మమెంత పనికిమాలినదిగా మారిపోయినది.

సీ॥ కన్నపుత్రునిమీఁది కనికారమెడలించి
కంఠంబు పిసికింపఁ గానునెట్టు
యన్నదమ్ములమీఁది యనురాగమును బాపి
ద్వేషించి వారినిఁ దిట్టఁబనుచు
తల్లిదండ్రులఁజూడ దయ్యాలుగాఁజేసి
నిర్లక్ష్యభావంబు నెరపఁజూపు
భర్తయందలిప్రేమ బాడుగాఁబడఁజేసి
సమయంబువచ్చిన సమయఁజేయు

గీ॥ పనులు పాటలు జేయఁగా మనసురాదు
యెపుడు జారుని గూడఁగా నెంచఁజేయు
మోహదీపంబు కనులను మూయఁజేయు
జారసహవాస మయ్యారె నేరమీరు॥

నాసతీ ధర్మములన్నియు నష్టపఁబడినవి. ఈ సంసారప్రతిబంధము వదలి సర్వదా బలవైరితోఁ కాలముగడుపు బుద్ధి పుట్టుచున్నది. బలవైరి సహవాస మయినదిమొదలు పగళులాలస్యమైనవి. రాత్రులు శీఘ్రముగాఁ బోవుచున్నవి. నేఁడు రాత్రిగూడ నిమ్మళముగా నడుచుచున్నదే. నిత్యము యేఁటికడకేఁగి 'జాముప్రొద్దు మిగిలియున్నది' కోడి

యకాలమునఁ గూయుచున్నది; కారణమేమో'యని నాథుఁడు విచారించుచున్నాఁడు. ఇంద్రుఁడరుదెంచినది మొదలు చీమచిటుకన్న నదుగో నీనాథుఁడని యులికిపడుచుండును. భీతితోఁగూడిన సౌఖ్యము సౌఖ్యముఁగా నెన్నఁబడునా ? ఒకానొకప్పుడు మాయిరువురి యానందమునకు భంగముఁగలిగిన పుత్రునిపలుకులు. భర్త్రయాగమనము ప్రాణాపాయకరముఁగానుండును. ఈదినమున మాసుఖమునకు వియోగముకలిగిన సంసారత్యాగమొనరించెద. స్వర్నాథుని జాడ తెలియలేదు. సునంద పుష్పమాలికలు తేలేదు. నాపైకోపమా ! శచీదేవి యీవిషయము నిత్యము కలహించుచుండునని సునందవలన వినుచుంటిని. శచి యభ్యంతర మనివార్యమాయెనా ? వేళకాలేదా ? నిద్రరాకయున్నది. భర్తృపాదసంవాహనమొనర్చుచు, కాలక్షేపమొనర్చెద. నాదోషము నాభర్త గురుతెఱుంగక యమాయకుడై నిర్మలానురాగము నాపై జూపించుచున్నాఁడు. (నిష్క్రమించును)

దేవేంద్రుడు:—పౌరుషము, బుద్ధిబలము సహాయముండిన సాధించరానికార్యముండునా ? నాపట్టుదల నెరవేరినది. నాయూహ సరిపోయినది. అహల్యకు నాపై పరిపూర్ణానురాగము కలిగినది. ఈయరణ్యవాసము మిగుల కష్టముగా నున్నది. నిశీథిసమయమున మహేంద్రుఁడు నిత్యము వచ్చుట కష్టమని, సునందతో నేమేమో వచించి యనేక రహస్యసంభాషణలు చెప్పినదట. నాభార్య శచి ప్రతిక్షణము గౌతమునివిషయము శంకించుచునేయున్నది. ప్రతిదినము నావెంటబడి వచ్చుచునేయున్నది. (ప్రైవంకఁజూచి) అదుగో ! రథము ! మాతలి ! పులోమజ వచ్చుచున్నది. నేఁడు గట్టడిచేసెద. స్త్రీలకింతస్వతంత్ర మిడకూడదు. కాలచక్రమింత ముందుగాదిరుగుటకు గారణమేమైయుండవచ్చు ? రాత్రి రెండుజాములు దాఁటలేదు. క్షణములు కల్పములుగాఁదోఁచుచున్నవి.

సీ॥ పరిమళవాయువుల్ వచ్చిసోకఁగ మేను
తరళాక్షి కౌఁగిళ్ళంబు దలఁపునకగు
కోవెల ల్యాదికల్ కూయఁగా వెంబడిన
కలవాణిమాటవో దలఁపునకగు
నరసాంగనాతతి పరువారఁ గనుగొన్న
నళినాక్షి నడకలు దలఁపునకగు
మించు తీవెలు గను పించ నుదివపుడె
తగుధరూపము లోనఁ దలఁపునకగు
గీ॥ చిత్రమిది యేమి మాయయో చెప్పలేను
కనులఁగట్టినరీతిగాఁ గానుపించు
మనసు నిలకడ నూనదు దినము గడుప
కష్టమగుచుండె నైన నే కష్టమిడుదునో॥

(తనలో) అమంగళము శాంతించుగాక! (తెలివితో) నేనేమంటిని? ఎవరీమంగళము లోసంగినది. ఓహో, వాయుభట్టారకా! మీరింతగు గాపాడుచుండ నాకేమియు భయముండదు. పట్టమహిషి నమీపించినది. నేను మరుగుగాఁబోయి కోడికూఁత కూసెద. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

శచి: — (ప్రవేశము.) నానాథుఁడు మాయాలో మునిగినాఁడు. అహల్యా మహాసాధ్వియైనను కాలవశంబున దేవేంద్రుఁడొనర్చిన మోసకృత్యమునకు లోనయి కులటావృత్తి ననుసరించినది. నాభర్త కెన్నివిధముల బోధించినను నామాట వినకున్నాఁడు. పరకీయాసహవాసము ప్రాణాపాయకరము భీతిదాయకము. వ్యసనమందిరము.

సీ॥ ఫణిఫణావళిమీది మణిగోరి, హస్తంబు
సాచి పామునుబట్టు సాహసమ్ము
సింహావకాంతర స్థితకరికుంభంబు
పెకలించ మదినెంచు విక్రమమ్ము

ప్రళయాగ్నికీలలఁ బట్టి ముద్దఁగఁ జేసి
దిగ్రమింగ నెంచెదు దీమసమ్మున
మృత్యువనోటిలో మెలఁగుజీవునిఁ దీయ
దలపెట్టు నెంచిన ధైర్యబలము
గీ॥ ప్రళయభైరవు నెదిరించు పాటిశక్తి
ఫాలనేత్రుని కనుమంట బట్టుశక్తి
కలిగియుండినఁ బరికీయ కలయుటకును
పనికి రాదది కష్టంబు పాలుసేయు॥

అట్టి ప్రయాసమున కోర్చి ప్రాణములపై తెగించికొని, శరీరమును పాడుచేసుకొని, గౌరవాభిజాత్యములఁ గాలవేసి, క్షణకాలపుటచ్చ సుఖమునకై దేవేంద్రుఁడంతటి బుద్ధిశాలి మృత్యువునోటిలోనికిఁ బోవుచున్నాఁడే! (బెదరుచు) ఎంతటిపాపము మూటఁగట్టుకొనుచుండెనో తెలిసెను. పాపము శాంతించదుగాక. నేఁటిదినమున నాభర్తకు నపాయము రానోపు, లక్షణములు గనుపడుచున్నవి. (సిగ్గు నభినయించి) మాయాచరితా యుక్తస్వర్గమునఁ బోయుచున్నాఁడు. గౌతమునికంటఁబడిన పాపము ప్రబలమై దవాగ్ని యరణ్యములుగాల్చినట్లు కాల్చకమానదు. సూక్ష్మరూపమున సర్వముఁ జూచుచుండెదను.

(నిష్క్రమించును.)

రెండవరంగము.

సరస్వతి:— అమరనాథుఁ డెంత మదోన్మత్తుఁడైనాఁడు. నంగ నేమైన విచారింపక బలవద్విరోధమును పరిగణింపక పాపపీడకు భయ ముందక యబల నన్యాయముగా మోసగించినాఁడు నానాథుని ప్రతిష్ఠయే నెఱవేరినది. నాతిమాజాతి ప్రథమమున మోసగింపఁబడినను విరమింపక కామవ్యామోహితయై కలుషకార్యమున కర్హయయ్యె. పురుషుల పాలింపుటకు మాయచమత్కారములకు లోఁబడి వారియధీనమగు ననౌర్బల్యము కలుగుటచేతనే స్త్రీజాతి కబలానామము సార్థక

మఱియు. అంకాల మహేంద్రుఁడొక్కఁడే మాయకాఁడు.

సీ॥ దారుకావనియందు తరుణులఁజెఱఁబట్టి
శూలపాణియఁ త్రోవఁ జూపినాఁడు
పసిమిటివేషంబు వేసి బృందనుబట్టి
శౌరి మార్గము జూప సాగినాఁడు
సన్న్యాసిరూపంబు సంతరించి యముండు
మోసగించెడుదారి వేసినాఁడు
ప్రాణరూపుండౌచు పవనుండు రాపట్టి
పడవేయు పంథను పన్నినాఁడు

గీ॥ పురుషులందరు స్త్రీలను మోసగించి
కల్లలనుబల్కి వారల మెల్లఁజేరి
మారువేసాలు వేయుచు చేరఁదీసి
నాథులనుబట్టి మొగతాళి గలుపుమిగుల॥

ఇప్పుడు గౌతముఁడు భార్యననుమానించి స్నానమాచరించక యే తిరిగివచ్చుచున్నాఁడు. నేఁటితో దేవేంద్రుని యవలేపంబు నిర్మూలమగు. ఇంక నాప్రతిన నెరవేరుమార్గ మూహించి యహల్యను పతివ్రతలలోఁ బరిగణింపఁజేయవలయు. రహస్యముగానుండి చేయఁదగిన కృత్యములఁజేయుచుందును. సూక్ష్మరూపమున నిచ్చటనే యుండెద. (అని నిష్క్రమించును.)

(విచారముతో ఇంద్రుడు, అహల్య ప్రవేశించు చున్నారు.)

గౌతముడు:—తీవ్రముగా (ప్రవేశించి) నాయూహ సరిపోయినది. చిక్కినాఁడు దేవేంద్రుఁడు! ఛాందసులని మునులనుజూచిన నిర్లక్ష్యభావము జూపి నాగార్హస్థ్య ధర్మము పాడుచేసి నాకుటుంబమును గూల్చినాఁడు. రా, రా, బోనులోబడ్డ పులివయితివి. ఇంక బయటికి దయచేయుడు మహేంద్రుడుగారు! ఓ దొంగకోడిగారు! నంటుయింటి కందెలుగారు! దయచేయుడు. ఓసీ! దుర్మార్గురాలు! ప్రాచికోట

తాంబూలమా? మెడలోని పుష్పమాలికలం బారవేయకు. నీయును భర్తగారితోఁగూడ పడకటిల్లు వెలువడి రండు. ఈపాడు పర్ణశాలనివాసము మానివేయుడు. శచీయంతఃపురమున త్రిదశరాణివి. బంగరుతూగుటుయ్యాలల నూగుచుందువు. భీరువులు కాకుడు. స్వర్గాణులకు లజ్జయుండరాదు. మోసగించినంతదనుక గౌతముని మోసగించితివి. నిర్భీతివగుమ్ము. మహేంద్రా! వజ్రాయుధముతో గౌతముని సరకనెంచుచుంటివా? శాపాయుధుడుగాని రాడుగాదు. మోసగించిచంపుటకు గౌతముడు తపస్సున సమాధిలో లేడు. అలసించిన భస్మావశేషుండవయ్యెదవు రమ్ము. ఋషీశి!

గౌతముడు: ఓ మందమానసస్వాంతదుర్వార! ఓ ఆదితేయకులవార్ధిబడబానల! ఛీ! ఏమిపనిచేసితివి? నీ జీవితమున కెంతకళంకము మేర్పరచుకొంటివి? నీచరిత్రాంశమున కెంతటి యపవాదు తెచ్చుకొంటివి! ఓ కృతకకృత్యకవాకుస్వరామర్త్య! ఇప్పుడు నీకీయుంకీర్తి కృతకన్న మర్త్యత్వమునుండిన నెంతో యుపకారముగా నుండియుండును. పరిణామసంకకళంకకృతి లేఖవమా! నీ గ్రహచార మేమి కాలినదని దొంగకోడవై మా యాశ్రమప్రాంతమున దేవులాడితివి? నీగౌరవమును రక్షించుకొనకపోతివే! అభిజాత్యము నడుగంటించితివే! మహర్షియు, పండితుడును, ప్రజాపతియునగు నీతండ్రి యౌన్నత్యమును జ్ఞాపకము చేసికొనకపోతివే! నీ ప్రభుత్వగౌరవమైన దక్కించుకొనకపోయితివే! తుదకు నీరాజసమైన బాటింపకుంటివే! ఇవియవి యననేల? నీవింతకుమున్ను మావంటివారి కపకారమొనరించి పడినశిక్షలనైన తలచుకొనకపోయితివే? ఓయి గురుద్రోహి! యిటువినుము,

సీ॥ ఘటజాతమౌని క గౌరవం బొసరించి
 తినుట కన్నములేక తిరిగినావు
తపసియౌ త్రిశిరుని తలగోసి పడవేసి
 పాపివై దేశాలు పట్టినావు

కడుపులో పిండంబు కరకుగత్తి నిగోసి
పెదతల్లి కోపాన బ్రిదిలినావు
బ్రహ్మహత్యను జేసి పరువెట్టి పరువెట్టి
తామరతూడులో దాగినావు

గీ॥ బాసవాలుల తపములు పాడుచేసి
పొందరానట్టి కష్టాలు పొందినావు
సిగ్గులేదాయె నొకమాటు సీయటంచు
గడ్డిపెట్టిన నీబుద్ధి కాలిపోను ॥

ఓయి విశ్వాసఘాతక ! ప్రతిక్షణాపాయజీవితమగు నీవును నీపద మును నేలగూలుతఱి మావంటివారి పాదములపై బడినగాని గతిలేదే! ఎంత పొగరుబోతుతనము ! ఎంతమోసము ! ఎంతటి నీచకార్యము ! ముప్పదిమూడుకోట్ల దేవతలకు ప్రభుడవు. సమస్తదిక్జేతవు. సకల రాక్షసనికరజేతవు. మావంటి ఋషికోటికి శాసకుండవు. భూభృత్పక్ష విచ్ఛేదనాదక్షుండవు. జగదుత్పత్తిస్థితిలయకారభుండని యామ్నాయ ములు ఘోషించుచున్న నారాయణునకు సోదరుండవు. మహాసాధ్వీ శిరోరత్నమవై శ్రీమహావిష్ణువును కడుపునగన్న యదితికి ముద్దుపట్టివి. నీజీవితమంతయు దుష్కార్యములలోనే పరిపుచ్చి శిష్టోర్హుండవగుచుం టివే ! ఓయహల్యాజార ! దుర్మార్గుఁడవని యెఱింగి నీశిరంబు సహస్ర శకలంబు లగునట్లు శపింపక సన్నియిలాతలంబున ద్యుతలంబున బ్రతు కనిచ్చిన మా మునికులంబునకు బుద్ధిసెప్పి మాకొంపల గూల్చ నెంచి తివి గావున పరమైశ్వర్యామయపన్నిపాతవివశీకృతశేముషీవిశేషుండ వగు నీవు కీర్తిశేషుండవయి యుండునట్లొనర్చినగాని సాధుబాధ చల్లారదు. ఓరీ స్వర్గరాజ్యమదోన్మాద ! నీబుద్ధి బుగ్గియయినదా ?

సీ॥ జలరాశి నొకగ్రుక్క గలిపి జీర్ణముచేసి
కొనిన ధీరుడు మాని కులమువాఁడె

అన్యమింద్రం కరిష్యామ్యహమ్మనిపల్కి
ప్రతిసృష్టి సల్పిన వాడు మునియె
చావుపుట్టుక లేని సర్వేశు శపియించి
మాయముంచిన వాడు మానివరుడె
మూర్తిత్రయంబును ముంగాలవడిదన్ని
ప్రఖ్యాతి వడసిన వాడు మునియె
గీ॥ లోకజాలము తమచేతి లోన నునిచి
కొనియు నీకును నీసేవకును తినంగ
తిండిపెట్టెడు వారలు ద్విజులె సుమ్ము
మొదలు మాంచితి యింతలో గడచినావె॥

గౌతమతపోపరిమాణము లోకమిప్పుడె చూచుగాక! మరణమునకు సంసిద్ధుడవగుము.

ఇంద్రుడు:—(విధేయతతో) మహిమాన్వితుడగు నీపుత్రుండను ప్రాణరక్షణంగోరుచున్నాను. (అని పాదములమీద బడుచున్నాడు.)

శచి:—(యాతురతతో) పతిభిక్ష! పతిభిక్ష! సంరక్షించుము! కాపాడుము! ప్రాణదానము! ఆడుపడుచు! ప్రార్థన! (అని నమస్కరించి)

సీ॥ కావుమా మునిచంద్ర కావుమా గౌతమ
కావుమా శమరూప కావు కావు
సాకుమా చరణాక్షి సాకుమా పరమేశ
సాకు కృపాశీల సాకుసాకు
బ్రోవుమా జడదారి బ్రోవుమా యగవైరి
బ్రోవుమా దయనూపి బ్రోవు బ్రోవు
మనుపుమా సంయమి మనుపుమా ఋషివరి
మనుపుమా, యఘమార మనుపు మనుపు
గీ॥ వేడుకొనెదను మ్రొక్కెద వినుతిసేతు
కేలుమోడ్తును దండంబు కేలుగంటు

నతులు జోహారు వినతి నందనముమోడ్పు
దోసిలొగ్గుదు నంజలి దోయి యిడుదు॥

(నమస్కరించి పైటచెరుగుపట్టుకొని) శమనశీలుడవగు నీ కీయల్పునిపై నింతకోపమా! తూఁటికూరకు చంద్రహాసమా? కన్నబిడ్డలు కావించు నపరాధములం దల్లిదండ్రులు లోగొనకున్న పరులు కాపాడువారుందురా? నీకొమరిత వైధవ్యదుఃఖమొందిన నీకు దుఃఖముకాదం? ప్రాణదానము! పతిభిక్ష! నీ పుత్రిక! నీ యాడుపడుచు! పసుపుకుంకుమ! మన్నించుము! వందనము. వందనము.

గౌతముడు:—(కోపముతో) ఛీ! యభాగ్యురాల! మాదివ్యదృష్టిని సర్వము తెలిసికొనినాము. నీ మాయాకృత్యములు మాకుం దెలియకపోలేదు. నీ యకార్యారంభములు మాకు గోచరములు కాకపోలేదు. నీ యకృత్యములు మాకు పొడగట్టకపోలేదు. కుహనాస్వరూపురాలవు. ఈ కుమార్గానువర్తనుని కృత్యములకు లోంబడి యకార్యమాచరించి యిప్పు డేడ్వనచ్చితివా? బిచ్చగాడగు గౌతముని భార్యను వంచించిన భయములేదని యెంచితివిగదా?

శచి:—విజ్ఞానదృష్టిచే లోకత్రయము పరికింపందగిన మహాత్ముం డెంత నసత్యములు పలుకలేదు. శచీచారిత్ర పరీక్షించబడవలసినదియే ఈ యకార్యము పులోమజచరితమున కళంకముండిన తాము క్షమింపవలదు. తగినశిక్ష యొసంగుడు.

గౌతము:—ఓహో! పెనిమిటిమాట దాటుగూడదని సాధ్వీధర్మమును మండం బెట్టితివి కాంబోలు! అహల్య నీవంటి యాండుది గాదా? మంచిది. మించినదానికి యోజనలిపిన లాభములేదు. అగ్ని యంటినం గాల్పకమానదు. మీకర్మ మీ కనుభవము కాకమానదు. నీయేడుపు విన మాకు జాలికలిగినది. మీరు చచ్చిన మాకేమిలాభము? బ్రతికియుండి జన్మాంతము గౌతముని జ్ఞాపకముచేసికొనుచు దుష్టకార్యమొనరింపబోవువారికి దేవేంద్రుండు నిదర్శనముగాంగం గనుపడుచు

నిట్టిపాపకార్య మెన్నఁడొనర్పఁజాలకుండ నిర్వీర్యుఁడవై యుందువ ట్లొనర్చెద. మహేంద్రా! యేవస్తువ నాశించి యింతటి యకృత్యమొనర్చితివో యావస్తువ నీకు ప్రీతిగావున, నీ శరీరమున సహస్రయోన్యాకారము లుద్భవిల్లుగాక! "యత్రాపరాధః ఖలు తత్ర దండ్యః" కావున నిఁక స్త్రీలకు నీవలన బాధకలుగకుండ విగళితముష్కుండవై సుఖంపదుదుగాత! దినదినక్షీణీకృత సత్వుండవై, ప్రాణమాత్రావశిష్టుండవై, శచీమంగళసూత్రసంరక్షణ మొనర్తువుగాత! సమయము వచ్చిన పండితుఁడు కాల్చు పండుకాల్పును కనుగొనుచుందుము. బుద్ధి గలిగి బ్రతుకుము.

ఇంద్రుడు:—జీవచ్ఛవము బ్రతికిమాత్రము చేయునదేమి? ఆ ముత్యమంత ప్రాణముమావిగూడ సెలవొసంగుడు. నేఁటికి మహేంద్రుని వ్రాత యిట్లుకాలినదిగాని సృష్టిలో కామవ్యాపారమునకు లోను గానివారలు గలరా?

సీ॥ శుక్రునిభార్యపై శుచిగల్గి గురుడెంత
పాపకార్యముచేసి ప్రబలినాఁడు
గురుభార్యతోఁగూడి చిరకాలముండిన
చంద్రుండు పూజ్యుఁడై చలినవాఁడు
మేనకాంగనతోడ జానుగా సౌఖ్యంబు
గాంచి గాధేయుఁడు ఘనుఁడుకాడ
కన్నకూతురుగాంచి కామించి వెనువెంట
బడి ధాత విఖ్యాతి బడసినాఁడు

(తెరలో)

ఇంతటితోడ నోర్వత్తక, చావుదప్పినది, సంతోషించి లేచిపొమ్ము.

ఇంద్రుడు:—ఎవరు నన్ను కఠినముగా నాపించువారు?

(తెరలో) చేసినపనికి సిగ్గుపడక మాట్లాడుచున్నావా?

శచి:— మీయత్త, శారద! తల్లీ! నమస్కారము. అకార్య మొనరించినప్పు డంద రవమానింతురు, ఆదరించువా రరుదు. చచ్చిన పాము, తామసమేల తల్లీ?

గౌత:—ఇంక చక్కట్లుదిద్దక నాయెదుటనుంచి నీభర్తను తీసి కొనిపొమ్మా. మీరిరువురు నా కపకారులే. నా బ్రాహ్మణధర్మమే నన్ను శాంతవంతునిఁ జేయుచున్నది. మీ సంభాషణ తామసాగ్ని రగులుకొలుపుచున్నది. దుర్మార్గులస్వభావమింతే. తాము శిక్షనొంది, సిగ్గుపడక కారణాంతరమునఁ గలిగిన పెద్దలయందు గనుపడిన దోసములను వెదుక మొదలిడుదురు. ప్రపంచము బ్రహ్మసృష్టిగావున సంసారికిఁ దండ్రియే. మహితాగమునదోష మాపాదించుట మూర్ఖధర్మము. యోచించిన ధర్మసూక్ష్మములు పెక్కులు. (ఇంద్రుడు, శచి నిష్క్రమింతురు.)

గౌతముడు:—ఛీ! యాఁకుదానినడువనీ! కర్మబ్రహ్మవాది యగు గౌతముని యర్ధాంగివి. ఎంతనీచకార్య మాచరించి యుభయ వంశచారిత్రమందు కలంకమేర్పరచి ఎంత యపవాదపాలయితివి! ఎంత సాహసము! ఎంతమాయదారితనము! ఎంతకుహనాస్వభావము!

సీ॥ ఎండమావుల వారి యుండవచ్చునుగాని
యాఁకుదానికి మోహ మడఁగు టరుదు
గుఱ్ఱంపునెత్తిపైఁ గొమ్మునచ్చునుగాని
వెలఁదిక సత్యంబు వెలయుఁదపుడు
పొల్లున బియ్యంబు పొందవచ్చునుగాని
కాంతాస్వభావంబు గానరాదు
వంధ్యాతనూజునిఁ బడయవచ్చునుగాని
వెలఁదిరహస్యంబు వెలికిరాదు
తే॥ తెల్లనైనట్టికాకి కుందేటికొమ్ము
రావిపువ్వులు వడగండ్ల రాసి నిప్పు

కలుగవచ్చును భూమిలో కాంతమర్మ
మరయగల్గినచతురుఁ డే ధరణిలేఁడు!

(విచారపడి) ఆఁ! గౌతముఁడు మాయాబద్ధుఁడా? అహల్యాదుర్వ్యాపారశృంఖలాబద్ధుఁడా? అవిదితకాంతావిలాస మాయావిద్యాప్రభావుఁడా? అవిజ్ఞాతమహేంద్రమార్గాండప్రవర్తనాథోగాధమాయాధ్వావకాననపర్యటనుఁడా? కాఁడు. కేవలకర్మకుఁడు కాఁడు. పరమఛాందసుఁడే కాఁడు. లోకవ్యవహారప్రజ్ఞాదక్షుఁడు. సమస్తలోకనాశనప్రజ్ఞావిశేషతామసానిర్వచనీయకార్యధూర్వహుఁడు. కన్మత్తుయంబయిన నగుగాత, లోకంబున స్త్రీజాతి నడుగంటించెద. సృష్టినష్టంబయిన నగుగాత, మానినీమారణహోమారంభ మొనరించెద. స్త్రీసౌందర్య శోభాలంకారముల రూపుమాపెద. వనితావిలాసంబులఁ జిలిక జిలికలుగా నాచరించెద. అహల్యాకారణమున జగంబుల నాడువాంఛకుం గలిగినయాపద నాచంద్రార్కము స్థాపించెద. (19) హ్యాయమా! స్త్రీభావము సహింపుము. జగత్సృష్టిసంహారణనిదానంబ వగుము.

సరస్వతి:—(ఆతురతతో) మహాత్మా! శాంతించుము.

గౌతము:—తామసము ప్రమతివేలమయినది.

సరస్వతి.—కారణము?

గౌతము:—స్త్రీదుష్టవ్యాపారచంద్రోదయము.

సరస్వతి:—విధిపరిణామమునకాదేమి ?

గౌతము:—ఆ సందేహము గౌతముఁడు తీర్చునున్నాఁడు. పురుషకార, విధిపరిణామముల జయాపజయములు లోకంబుల వెల్లడి కాఁగలవు.

సరస్వతి:—చర్విత చర్వణ మేలగావించెదవు? కార్యము కారణమును నశింపఁజేయునా? కుండచే మట్టి నశింపఁజేయ యత్నించుటఁ గూడ పరిహాసాస్పదము.

గౌత:—నీటచే నగ్ని చల్లారుటలేదా? నీటికి కారణముగాదా?

సరస్వతి:—కాదు. జన్యజనకభావము, వ్యక్తిభేదము, స్థూలరూపమును చల్లార్చినను సూక్ష్మమును—

గౌత:—ఎవరీశాస్త్రపారంగతులు? అదృశ్యమేమి గ్రహచారము? బయటబడరాదు? అక్కఱలేదు. ఇది సమయముకాదు. కావలసినంత శాస్త్రము చేయగలను. దయచేయుడు.

సరస్వతి:— లోకాపకారము చేయఁగూడదు. న్యాయవిమర్శనానంతరము శిక్షావిధానము. ఇదిగో! వెలువడితిని. శాసించుచుంటిని.

గౌత:—(ఆశ్చర్యముతోఁ జూచుచున్నాఁడు.)

అహల్య:—తల్లీ! కాపాడుము. (సరస్వతికి సాష్టాంగనమస్కారము చేయవలయును.)

గౌత:—(కోపముతో) ఛీ! నీమొగము చూడరాదు. ఎదుటికేలవచ్చితివి? ఇంక లేవకు. పాషాణప్రాయస్థవై పడియుండుము. అసంతరవిధానము విచారణీయము.

సరస్వతి:—(స్వగతము) కార్యము గతించనే గతించినది. ప్రాణాపాయము లేదుగదా,—(ప్రకటముగా) దుస్సాహసము బ్రాహ్మణగౌరవహాని, కర్మఫలిఘాతుకము, పురుషులకు స్త్రీలయందుగల స్వాతంత్ర్యము సర్వదా నిరంకుశమేగదా? రెండుమాటలు మాట్లాడుకాలము సహనము తగదు కాఁబోలు?

గౌత:—సహనము లేకపోవుటా? సమయానుకూలప్రవర్తనము. మృదులస్వభావులగు సోమపీథులు యజ్ఞంబులఁ బశువులబట్టినపుడు దయానురాగములు విడనాడి దారుణకృత్యముల నాచరించుటలేదా? అది పాపకార్యమగునా?

సరస్వతి:— నీ భార్యయం దణుమాత్రమైన దోసములేదని దానిప్రారబ్ధ మీ యపవాదు దానికిఁ బ్రాప్తించినదికాని బుద్ధిపూర్వకముగాఁ గలిగినదికాదు. ఈ విషయము దివ్యజ్ఞానముగల నీకు నావం

తగ్గైన దాపురముండదు. నీరూపువహించిన పురందరుని వరించినది గాని పురుషవాంఛచే నీదుష్టకార్య మాచరించలేదు. నీవు కర్మబ్రహ్మ వాదివి. నీమాట వ్యర్థముగాదు. ఇప్పుడు పాషాణప్రాయనగు మనిన మహాశాపముచాలును. నీభార్యను పరిశీలించుకొనుము. విచారతాప మునఁ గృశించి నీశాపాయుధఘాతమ్మున మూర్ఛమునింగినది. పునరుద్ధ రణోపాయము చూచికొనుము.

గౌత:—(అహల్యనుచూచి) స్థబ్ధీభావము వహించినది. ప్రమా దము తటస్థించినది. శారదా ! నమస్కారము. దుస్స్వప్నమునుండి తొలఁగించితివి. ఈ నాటకము నీ చిత్తమువచ్చినపుడు నీయిష్టానుసార ముగా నడుపుము.

సరస్వతి:—నీమాట యమోఘము. నాబిడ్డను బ్రతికించుటకు నా కొకయుపాయము తోఁచుచున్నది. (20) శ్రీమహావిష్ణు రాముడుగా నవతరించి భూలోకకంటకులైన రావణాదుల సంహరించును. రామ పాదపరాగముచేత నీభార్య బ్రతికించెద.

గౌత:—(యోజించి) ఇంకఁ పదునొకండువేల వత్సరములకా తిరిగి గృహస్థాశ్రమమును స్వీకరించుట!

సరస్వతి:—కాలపరిణామము విచారణీయము. మించినపనికి యోజన లాభములేదు.

గౌత:—ఆ కృత్యములు నీయవి. శతానందునిసంరక్షణ నీయది. విధురుడగు గౌతముడు నీముఖము చూడఁజాలడు. ఆశ్రమము విడుచుచున్నాడు.

(అని నిష్క్రమించును)

ఆశ్రమసమీపభూమి.

గౌత:—(స్వగతము) కోపము నా విజ్ఞానమంతయుఁ బాడుసేసి నది. నా కర్మప్రయోగాదర్శమంతయు మలినము గావింపబడినది. నా ప్రజ్ఞానమంతయు విధ్వంస మొనరింపబడినది. గృహస్థాశ్రమసౌఖ్యబీజ

ములనెల్ల నంకురరహితముగా మాడ్చివేసినది. ఆహా! కాలవిధానము! సుడిగాలివలె గౌతమునిఁ బ్రజ్ఞావిశేషముతోఁగూడ ద్రిప్పి, ద్రిప్పి, యజ్ఞానదుర్గమారణ్యగిరిగహ్వరాంతరాళమ్మునఁ బారవైచినది. మతిభ్రమణమైనది, దిక్కు దోచుటలేదు, గార్హస్థ్యకుటీరాచ్ఛాదన మెక్కడికో యెగిరిపోయినదే! ఈ గౌతమునికి నిలువ నీడ లేకపోయినది. ఆశ్రమప్రతిపాదితమైన కర్మ సర్వము భ్రంశమయినది.

సీ. సర్వదా మీసేవ సలిపెడు నిల్లాలు
బండగాపడె హవ్య వాహులార
మిమ్ము పోషించు మా కొమ్మ నేఁడుగతించె
నరుగు డెంస్థైన విద్యార్థులార
అమృతాన్నమిడెడు నా యతివ మూర్ఛనుజెందె
నన్యులఁ జేరుఁడో యతిథులార
గృహకృత్యములఁదీర్చు గృహిణి మోహముఁజెందె
వదలుడు హవ్య కవ్యంబులార
గీ. కర్మలార శుభప్రాప్తి కరములైన
వ్రతములార నియమములార యికనన్ను
విడిచిపెట్టుడు గౌతము నిఘుటు నిపుడు
పొందు మీతల్లి యెడఁబాసి పోయె పొందు.

కోపవివ్హలీకృత స్వాంతుండనై వెనుకముందు విచారించలేక పోయితిని గాని. నిజముగా విచారించిన నహల్యయందపరాధము కానుపించదు. భర్తృవేషము ధరించిన దేవేంద్రుని మనోభీష్టము నెరవేర్చినదిగాని కేవలము కాముకవ్యాపారముకాదు. ఈమోసకృత్యమంతయు మహేంద్రునిది. ధర్మశాస్త్రములు పరికించిన బలాత్కారమున జరిగినదానికి, నజ్ఞానకృతమునకు నల్పప్రాయశ్చిత్తమందురు. ఋతుమతియగుచుండు స్త్రీలకు వ్యభిచారదోషముండదని ధర్మశాస్త్రములు

పలుకుచుండ మాసిమాసి, విధాయక కృత్యములు జరుపుభార్యపై నిష్కారణ మపవాదు గట్టితిని. (తెలివితో) భార్యామోహపరాధీనీకృతస్వాంతుడనై, యేమేమో హేతువులు సరిచూచుకొని, నిర్దోషురాలిగా నెంచి పశ్చాత్తాపపడి, విచారించుచుంటిగాని, మహేంద్రుడని యెఱింగిన పిమ్మట వానితో మనస్ఫూర్తిగా క్రీడించిన దుర్మార్గురాలిపై నాకు దయయేటికి? కావలసినవిధి చక్కగా నెరవేరినది. పాంసులాపదవిన్యాస యపవిత్రీకృతంబగు నీయాశ్రమము పరిత్యాజ్యము. అశ్వైశ్యము. చండాతపవాయుతప్తమై పవిత్రంబయినపిమ్మట రామపాదపరాగపవిత్రీకృతదేహను గాంచెద.

(అని నిష్క్రమించును.)

పంచమాంకము సమాప్తము.

అహల్య.

షష్ఠాంకము.

ప్రథమరంగము — స్వర్గము — విచారసౌధము.

ఇంద్రుడు :—(స్వగతము) కనులు మూసినంతకాలములోఁ గల కని మరచినట్లు దేవేంద్రుని గౌరవము, వైభవము, సౌఖ్యము, శరీర పటుత్వము, సౌందర్యము, మెరుపు మెరసినట్లయి కనులకు విభ్రమము గొలిపి యెక్కడనో మటుమాయమైపోయినది.

సీ. కామినీ మత్తేభ కరవిఘాతము లేక
పురుషమృణాళము ల్విరుగుటెట్లు
మానినీముఖచంద్ర మండలాకృతి లేక
పురుషధైర్యాబ్జముల్ ముడుచుటెట్లు
చంద్రాననాహాస జాలకావళి లేక
పురుష శకుంతాళి దొరుకుటెట్లు
భ్రమరాలకాలోక బాణఘాతము లేక
పురుషమృగంబులు సురుగుటెట్లు

గీ. పొలఁతి నయగారిచేష్టల న్భారిమంత్ర
బలముగాకున్న పూరుష పన్నగంబు
కట్టువడుటెట్లు మాయను ల్గారె మీన
లోచనలు లేక పురుషులు లొంగగలరె.

ఎన్నివిపత్తులు కలిగినను వారియందుగల మహిమావిశేష మేమొ, దాసానుదాసులై సేవలొనరించి తుదకు వారిచే పరిత్యక్తులై వియోగసాగరంబున మునిగి దరిగానక గ్రుక్క త్రిప్పుకొనలేక ప్రాణ

ముల విడుతురు. ఈ విషయమునఁ బూర్తిగా వలనుపడదని మొట్టమొదటినుండి పట్టువట్టినది నాభార్య. బుద్ధిజాడ్యము హితోపదేశమును సహించనీయదు. వజ్రంపుతునకవంటి నాదివ్యశరీరమున కెట్టిదుస్థితి ప్రారంభించినదో! చూచుటకసహ్యము. చెప్పుటకు సిగ్గు. అవాచ్యము. పరమఘాందసుఁడైనను, యెట్టిశిక్షవిధించినాఁడు! ఇంతకన్న మరణము మేలు. పండితుఁడుగదా లోకజ్ఞానముండునాయని పొగరుబోతుతనమునఁ బదిమందిలోఁ దిరస్కారముగా నానాఁడు మాటాడినందుకు నన్నిట్టి దుస్థితిలోనికిఁ దెచ్చినాఁడు. గౌతముండు నాకిడినశిక్షకన్న మరణము సహస్రాంశములు మేలుగానుండును. ఏవస్తువ నపేక్షించి దొంగకోడినైతినో యావస్తువును పలుమారుచూచుకొనుచు సర్వదా సేవించుమని సహస్రనీచప్రదేశములు నాకొసంగినాఁడు. పైవస్త్రముఁ దీయుట కసహ్యముకదా. ముఖమెట్లుగప్పుకొందును? తలయెత్తుటెట్లు? బంగారువంటిశరీరము పాడయినదే! ప్రభువునను గర్వము నన్ను పాడు చేసినదే. మునిజనతిరస్కారము నన్నధోగతిపాలుచేసినదే శివ! శివ! ఈ ప్రదేశములనుండి యింతమురికికంపు వచ్చుచున్నది. ఈ దుర్వాసన నెట్లుసహింతును? సౌఖ్యమనుభవించిన కాలము క్షణములో పోయినదే. సమస్తజీవలోకమునకు పండితతిరస్కారవ్యభిచారకార్యముల నధోగతిపాలగుదురనుటకు నీ దేవేంద్రుఁడు ప్రబలమగుసాక్షిగా జేసినాఁడు (బాధనభినయించి) ముష్కరము లూడిపోయినవి. దైవమా! నన్ను నిందించు పగవానికయిన నిట్టిశిక్ష, యిట్టిబాధ రావలదు. ఋషితిరస్కార మెంతటి విపత్తునమ్మించినది! యుంచనున్నది! ఈ మహేంద్రుఁడు ప్రకృతము గౌతముఁడొనరించిన సన్యాసిగానున్నాఁడు. విధి బలవంతము! చిత్రము!

సీ. అన్యాంగనాభిలాష ఘంతరింపఁగఁ జేసె
పాకశాసన దివ్య వైభవంబు

పండితద్వేషంబు పాపాత్ముగాఁజేసె
బలవైరిపుణ్య సంపదనడఁచి
గర్వాంధకారంబు గ్రమ్మి గ్రుడ్డిగఁజేసె
వృత్రారివిజ్ఞాన వృత్తినంత
స్వేచ్ఛావిహారంబు శిక్షార్హుగాఁ జేసె
నగవైరి పౌరుషం బెగరగొట్టి
గీ. పండితద్వేషగర్వ విభ్రాంతు లన్య
సరసిజాక్షిన మోహము ల్యారె, యెంత
కష్టముల పాలుసేయునో, గన్నవాఁడు
త్రిదశనాథుఁడు జనులార తెలియుడింత.

అసహ్యమై, యనిర్వాచ్యమై, యఘదాయకమగు దేవేంద్రుని చరిత్ర స్వపరసౌఖ్యవినాశకారణ మైనది. వలదని యహల్య యెంత బ్రతిమాలినది! నిజముగాఁ బతివ్రతను తుట్టతుదకు మాయోపాయమున మోసగించి ఆమె సంసారమును గూల్చితిని. అహల్యా! యీ కష్టసమయమున నొక్కసారి నాయెదుట సాక్షాత్కరించిన సకలదుఃఖ నివారకమగును. మనోవృత్తులు నిర్మలములగును. అయ్యో! యెంత పిచ్చివాఁడను! నిర్జీవవగు నీ వెట్లురాగలవు? నా శిక్షకంటె నీశిక్షయే మెరుగు. మూర్ఛావస్థ సుఖదుఃఖావస్థల నెఱుంగదు. సప్రాణినగు నాపరితాపముకన్న నీయవస్థయే బాగుగానున్నది. (తెలివితో) మించిన పనికై యోచించుట సమంజసముగాదు. ఆ యక్షపాదునిపాదములపై శిరంబు మోపి తిరుగా బ్రార్థించుటయే నాగతి. ఈ దుర్వాసనకు సేవకులు పరిచర్య నొనరింప సమీపించుటకు భయపడి వెనుదీయుచున్నారు. తుద కీమహేంద్రుడెంతటి దుస్థితిలోనికి వచ్చినాఁడు! హా! పులోమజా! నీవుకూడ నీభర్తను జూచుట కేవగించుకొనుచున్నావా? (కోపముతో) పాపు రాలా! అనాఁడు గౌతముఁడు శాపంబొసంగుసమ

యమున నక్షమువచ్చి ప్రాణముదీయకుండ నన్నింతటి ఇక్కట్టులపాలు చేసినదానవు నీవు. నీ కల్లబొల్లి యేడ్పులు లేకున్న నీపాటికి మహేంద్రుఁడు నామమాత్రావశిష్టుఁడగువాఁడు (శాంతముతో) "బ్రతికియుండిన సుఖములుఁ బడయునచ్చు." మొదటినుండియు హితము బోధించితుదకుఁ బ్రాణములొడ్డిన సతీశిరోమణివి, నిన్నుఁ దిరస్కరించితివే యింతటిచేటు దెచ్చుకొంటిని తిరుగ నిన్ను ద్వేషించు వృషాకపిని ప్రాణములుపోవునట్లు శిక్షించుము. నీ శాపాగ్నికి నెదురులేదు. చల్లారదు. భర్తృమనోరథము పరిపూర్ణముచేసి, సతీధర్మమునకు వన్నెబెట్టుము. రమ్ము. ఎవడురా అక్కడ? మహారాణిని పిలిచికొనిరమ్ము.

సేవ:—(ప్రవేశించి) రాణిగారు సత్యలోకమునకేఁగినారు తిరిగి సూర్యమండలము సమీపించినారు. ఇపుడే రాగలరు.

ఇంద్రుడు:—ఉపాయాంతరాన్వేషణార్థ మేగియున్నది. లోకములో గృహస్థులకు సద్భార్య లభించుటయె యీశ్వరానుగ్రహము పూర్తిగాఁగలిగి సర్వసుఖంబులందుట.

సీ. ప్రాణరక్షణఁజేసి ప్రాణేశ్వరీయన్న
సంజ్ఞ సార్థకముగా సంతరించె
జీవదాన మొసంగి జీవితేశ్వరియన్న
పేరు సార్థకముగా వెలయఁజేసె
గృహరక్షణముఁజేసి గృహిణీయనెడి నామ
మర్థవంతముగాఁగ నలముకొనియె
ధర్మసహాయమ్ముఁ దాఁజేసి సహధర్మ
చారిణీ యనుకీర్తి సాఁగఁజేసె

గీ. వీర! సద్భార్యలభియింప నందరాని
పదవియున్నదొ కలుముల పదమె యిల్లు
ఆమయంబుల క్రొవ్వథ మాధిబాధ
నపనయింపఁగ మంత్రమై యలరుభార్య!

ఆ గుణవతియగు భార్యమాట వినకపోవుటచేతనేకదా. అసహ్యమగు రూపము, అగౌరవము, చండత్వము, సంపాదించుకొంటిని. ఇంతకు నెంతవారికిఁ బ్రాక్తనకర్మఫలానుభవము వ్యర్థముగాఁబోవునా ? అనుభవించితీరవలయును. నిజముగా విచారించిన నిదిమాయ. ఎక్కడి శాపానుగ్రహములు. ఎక్కడి సుఖదుఃఖములు ! ఎక్కడి బంధమోక్షములు ! సర్వము మాయాగుణవిలాసము. సంసారప్రవాహము. సుఖదుఃఖములు వాహినులు సికతారేణువులంగూర్చినట్లు, సంయోగవియోగములు కలుగఁజేయుచుండును. విపత్సమయంబున నార్తత్రాణపరాయణుఁడగు నారాయణుఁడే స్మరణీయుఁడు భగవన్నామస్మృతపానము సర్వామయనివారకము.

(తెరజారును)

విశ్వామిత్రాశ్రమము — ద్వితీయరంగము.

విశ్వామిత్రు :— నిశ్చయముగా నాశరమాణోపాయము కర్తవ్యము. మారీచసుబాహులు చెలరేఁగినారు. తాపసాశ్రమములు తల్లడిల్లుచున్నవి. వైదికకార్యములు భస్మీపటలము లగుచున్నవి. సప్తతంతూపక్రమణములు సన్యస్తములై. ఔరా ! దానవులదుండగములు నిష్కారణముగా మునికులంబులపై వ్యాపించుచున్నవి. కరణీయమేమి ? (యోజచేసి) కరణీయము దానవసంహారమే. (క్రోధముతో) ఓయీ ! శాడబకులాపకారి ! నీ కాయువ మూఁడినది. పెనిచో నీవీ యకారణబ్రాహ్మణకలహము ప్రారంభించవు. యజ్ఞకార్యవిఘాతుకము లాచరింపవు. నిక్కముగా నేగాధేయుఁడ కన్నుఁదెరచినఁ గట్టెదుటఁ గాలి పడకదుబూదద కాఁగలవు. మీ కీస్వేచ్ఛావిహారవరం బొసంగిన బ్రహ్మయు తిరిగి జన్మించవలసినదే.

సీ. సృష్టికిఁ బ్రతిసృష్టిఁ జేసి గాధేయుండు
రండవబ్రహ్మగా నుండినాఁడు

క్షత్రియాన్వయమందు జన్మించి బ్రహ్మర్షి
తేజంబు తెల్వి సాధించినాఁడు
కోపించి స్వర్గంబు క్రొత్తగాఁజేసి త్రి
శంకునిందు నిఁజేయఁ జాలినాఁడు
వాసిష్ఠులందరి భస్మంబుగాఁజేయ
బిట్టుగాశాపాగ్నిఁ బెట్టినాఁడు
గీ. స్వర్గరాజ్యార్ధపీఠ మా చంద్రతార
కముగఁ ద్రైశంకునకొసఁగె కక్షచేత
రాక్షసాధమ యిపుడె నీ ప్రాణములను
తీయఁజాలఁడొ చూడు గాధేయశక్తి.

సస్సైన్యబలవాహనుండవై క్షణకాలములో—

సరస్వతి.—(అతురతతో సదృశ్యముగా) వద్దువద్దు. బ్రహ్మర్షివి. నీ వీకార్యము చేయఁదగదు.

విశ్వా:—ఈ దుస్సామసమునుండి నన్నుఁ దొలంగించిన ధన్యాత్ము లెవరైయుందురు?

సరస్వతి:—చిత్తైకాగ్రత వహింపుము. (ప్రత్యక్షముగావలయును.)

విశ్వా:—(క్షణముయోచించి) తల్లీ! శారదా! నమస్కారము. పూర్వవాసనలు వదలుట దుస్సాధ్యము. ఈకోపమేగదా నన్ను నేకపర్యాయములు తపోభ్రష్టునిగా నొనరించినది. ఔరా! జన్మవాసన. పిచ్చిగుంటుపై గంగాప్రవాహము వెల్లువయై పారుట కేమి కారణము?

సరస్వతి:—వినియుందువు. గౌతమాంగన శిలాప్రాయమై పదివేలవత్సరములగుట. గౌతమశాపాగ్ని కింధనమాయెగదా.

విశ్వా:—పుత్రికావ్యామోహము తల్లులకు దుర్నివార్యము.

సరస్వతి :—రావణబాధాపనోదనార్థము శ్రీమహావిష్ణువు రామనామధేయుఁడై దశరథునకు సోదరత్రయసహితుఁడై జన్మించుటయు శ్రుతపూర్వమే.

విశ్వా :—అవును. ఇప్పటికి ద్వాదశవత్సరములు గతించినవి.

సరస్వతి :—శాసించుట బ్రాహ్మణధర్మము. శిక్షించుట క్షత్రియ ధర్మము.

విశ్వా :—(తలపంకించి) శారదా! నమస్కారము. నా తామసపిశాచమును పూర్తిగా వదలించినావు స్మరణకు వచ్చినది. రావణవధారూపకప్రదర్శనమునకు నాందీప్రస్తావనలు సలుపవలయునని యాజ్ఞాపించినావు. యుక్తమయినది. పొరబడినాను క్షమించుము.

సరస్వతి—అహల్యాశాపవిమోచనము నీవు ప్రారంభించు నాటకమున ద్వితీయరంగముగా నిర్మింపుము. తదనంతరము మంథరావేశితస్వాంతయై తృతీయరంగప్రసాధన మాచరించి కైకేయీయాఘంబున దండకారణ్యా—

విశ్వా :—తల్లీ! భూతద్రోహు లనేకు లుందురు. సర్వము నా కవగతమయినది. దశస్యందనుఁడు పుత్రేషణావ్యామోహబద్ధుఁడు. రామాగమనము దుర్ఘటముగా నుండును.

సరస్వతి :—ఉండదు. దశరథునకు రామస్వరూపము చూపించెద. కార్యవాది పరుల కష్టసుఖములఁ గనిపెట్ట నెంచరాదు. మఱియు, దశరథప్రాణవియోగమునకు రాముఁడే కారణము. ఎప్పటికైనం దప్పనిదే. అయిన, నాభారము నామీఁద వదలివేయుము.

విశ్వా :—మేలుచేసితివి. పునర్దర్శన మాకాంక్షించుచున్నాను.

సరస్వతి :— అహల్యాసందర్శనసమయమున నీకోరికఁ దీరును.

విశ్వా :—అయోధ్యాప్రవేశము చేయుచున్నాను.

సరస్వతి :—ఇరువురము. (అని నిష్క్రమించును.)

విశ్వా:—క్షణముతప్పిన నాతపము, నా బ్రహ్మత్వము, దగ్ధము కాఁదగనది. పరులచేఁ జేయుంచుటయే పరమశ్రేయము. (క్రోధముతో) మారీచా ! నీ కాయున మూఁడినది. (అని నిష్క్రమించును.)

సరస్వతి:—(తిరిగిప్రవేశించి) కాలము సర్వకార్యములు చేయును. కాలపరిణామమునకు మహర్షులు నిరీక్షించుచుందురు. ఆ పరిణామమే దురవగాహము భగవద్విలాసము దురూహ్యము ! చిత్రము ! రామావతారము లోకమున నెందరెందరికి నుపకారములు కావింపనున్నది ! ఎందరిని శాపవిముక్తులఁ జేయనున్నది ! నా ప్రతిన గట్టుపట్టు వచ్చు. పదివేలవత్సరములకుగదా, ఇట్టియూహ జనించుట కాస్పదమయినది. ఒక్కకార్యము సాధించుట కెంత కష్టపడవలయును !

సీ. ప్రతినఁబట్టఁగరాదు పట్టిన నెట్టులో
  తిరుగక సాధించి తీరవలయు
మాటజారఁగరాదు నోటఁ జారినదాని
  నిలుపఁగ యత్నంబు నెఱపవలయు
ప్రారంభమొనరింప రాదు దేనినిగాని
  యారంభ సంపూర్తి గోరవలయు
ప్రతిఘటింపఁగరాదు బలవగ్గులతోడ
  ప్రతిఘటించి జయంబుఁ బడయవలయు

గీ. పురుషకారము జూపింపఁ బూనియున్న
వెనుకముందర యోజించి కనఁగవలయు
బుద్ధిబలమొందు గలిగినఁ బురుషకార
మూర దేనిని సాధించి తీరలేదు.

సర్వసాధన చిత్తైకాగ్రమున నున్నది. కాలపరిణామమున బుద్ధిశక్తిచే సాధింపరానిది లేదు. నేనిప్పుడు దశరథావనీశుసమీపమున కరిగి. పుత్రవియోగమునఁ దత్తరపడుచున్న నాతనికి విశ్రాంతి నొసరించెద. (నిష్క్రమించును.)

తృతీయరంగము.

విశ్వా :—(రాజమార్గమునఁ బ్రవేశము) (స్వగతము) భూలోక వైకుంఠము. "దేవతాపురమయోధ్య" అని శ్రుతులు పలుకుచున్నవి. రామచంద్రా !

సీ. క్షీరశాయికి నీకు క్షీరంబులిచ్చిన
పసుజాతి కేపుణ్య పదవి కలదో
నిగమగోచర నిన్ను నిత్యంబు సేవించు
తల్లిదండ్రుల కేమి దాచినావో
పరమాత్మ నీమాట పాటల పఠియించు
ధన్యుల కేమియు దలఁచినావొ
పురుషోత్తమా నీదు ముద్దులు సుద్దులు
గాంచుబంధుల కేమి యుంచినావొ

గీ. రామ నీనామ మొకమారు ప్రేమమీర
పలుక సాయుజ్యమొసఁగెదు వారి కిపుడు
సర్వకాలము నినుగు సంస్మరించు
సేవకాళికి నీవేమి సేయఁగలవొ

నేటికీ మలాతలము సార్థకమైనది. (నాలుగుమూలలు చూచి) అప్పుడె రాజద్వారము చేరవచ్చితిని. ఫలవృక్షములుగల తోటలకు ముళ్ళకంప యావరణమైనట్లు రాజద్వారంబున కావరికులు మాబోటి బాటసారులకు కంటకప్రాయులు కాగలరు. రాజమందిరము ప్రవేశించెద.

(నిష్క్రమించును.)

భటుడు :—(ప్రవేశించి) రాజద్వారములఁ గొలువుగాచుట కన్న వేరుపాతకములేదు. రేయుంబవళ్ళు కంటికిరెప్పలేక కాచుకొన వలయు. (అటుచూచి] అదుగో యెవరో కోపదారిమనిసిలాగుండాడు.

అప్పుడే పోతుండాడు. (చూచి) ఎవడో గొప్పమునిలాగుండాడు. ఎవ రండో! దోవయుబ్బాగండీ! అది కోటదోవ. (అని లోపలికిబోవును.)

(దశరథుడు, సుమంత్రి, పరిచారకులు, విశ్వామిత్రుడు గూర్చుండవల యును.)

దశర :— ఓ సంయమికల్పభూజా! మీప్రభావాతిశయం బున నారాజ్యకుటుంబము సురక్షితము. ఈ దశరథుం డరువదివేలవ త్సరములు జీవించినందుకు సార్థకము నేటికి జేకూరినది. భవదాగ మనకారణము వేడెద.

సీ. చేయునో చేయడో చెప్పదునా వల
దాయంచు శంక గాధేయ! మాను
నే విధేయుడ మీకు గావింపదగుకార్య
మేదియో వెలిపుచ్చి హితముగూర్చు
దశరథేశునిచెంత దప్పిపోయెను యాచ్న
యను పరీవాద నన్నలమనీకు
మావంశ్యులందరు మానులకోర్కెలు
దీర్చువారలెయంచు దెలియుమీవు

గీ. పరుల కుపకారములు సేయ పాటుపడని
దేహములెకాని వ్యర్థంపు దిండిదినుచు
రాజసంబున సద్భోగ రాజిగుడిచి
మడియ రెన్నడు మావారు మానిచంద్ర

భవాదృశులకోర్కెలు లోకోపకారములుగాని స్వార్థాభిప్రాయ పూరితములు కావు. మానులజీవనములు, ఋషివరుల సంచారములు, లోకరక్షణార్థమేగాని, స్వోపరయోగములు కావు. ప్రజారంజకమగు కార్య మాచరించని రాజు దారుగజమువలె రాజనామమాత్రుడుగాని రాజుగాడు. మహాత్మా! భవద్వాంఛితము తెలియజేయవేడెద.

విశ్వా :—రాజా! నీ పట్టివాఁడవనియే యిక్కడికిరాక. నిజముగా మా కావశ్యకమగు కార్యములకంటె జగదుపకారకుల నశింపఁజేయుట మాపని. అది ప్రజలకును జేండ్లకును శుభదాయకము. మా యభ్యర్థితాంశము మాచే నెరవేర్పఁదగినదయినను కారణాంతరమున నిన్ను యాచించవలసివచ్చినది.

దశర :—సేవకుఁడుండఁగఁ బ్రభువేల నడుముకట్టవలె. అదియునుంగాక యుదారగుణులు పరులకుఁ గీర్తి నాపాదించి తాము విలక్షణులుగా నుందురు.

విశ్వా :—మీకు మాయందుగలిగిన భక్తివిశ్వాసములు మమ్ము పెద్దఁజేయుచున్నవిగాని క్షత్రియసాధ్యమగుకార్యము పరమచ్ఛాందసులేమి సేయుదురు?

దశర :—తృణీకృతబ్రహ్మపురందరులగు మానుల కసాధ్యము బీదక్షత్రియులకు సాధ్యమా? కాదు. కాదు భవద్దయావల్లభ్యమగు కీర్తి యీ పేద కర్పించి తరింపఁజేయ దాము దయచేసినారు. క్షత్రియసాధ్య మనుచున్నారు. ఆశ్రమమునులు దుష్టమృగాకీర్ణములా?

విశ్వా :—చక్కఁగాఁ గనిపెట్టినావు. మృగాకీర్ణముగాదు. మృగప్రాయాకీర్ణము.

దశర :—ప్రాయులన దస్యులా? దానవులా?

విశ్వా :—దస్యులగుదానవులు.

దశర :—అట్లయిన నిఁక నిశ్శేషీకృతదానవము భవదాశ్రమము.

విశ్వా :—సంశయమా? నీమనస్సంకల్పమే దుష్టనాశనశస్త్రము.

దశర :—సుమంతా? ఒక్క ప్రహారములోపల సేనలకు ప్రయాణ మాజ్ఞాపింపుము. సజ్జీకృతరథుండవై నీవును బయలువెడలుము.

సుమం :—(వినయముతో) చిత్తము.

విశ్వా :—దశరథనందన! కొంచెము నిదానించుము. చెప్పవల సినయంశ మొకటికలదు, సావధానుడవు గమ్ము నీవేమి యీ కార్యము నకు ప్రయత్నింపనక్కరలేదు.

దశర :—మహాత్మా! అభిమానము లల్పులని తలంచవలదు. రాక్షసులు మాయావులుగదా?

విశ్వా :—నిశ్చయమే నీ నీసభామంటపమునుండి నేవకదే నీకార్యము నెరవేరును

దశర :—అట్లయిన వారి స్వరూపమెట్టిది? వారేమి యపకృతి యొనర్చుచున్నారు?

విశ్వా :—మాయజ్ఞకార్యములకు విఘ్నము కలిగించుచున్నారు. మమ్ము బాధించుచున్నారు. నీ వనినట్లు వారు మిగుల మాయావులు. అజేయులు.

దశర :—వారీపాటికే మీ యాగ్రహాగ్ని కింధనప్రాయులు కావలసినవారే. యాగములకే విఘాతమా? అంతబలవంతు లెవరై యుందురు?

విశ్వా :—తాటకాతనూజులు. మారీచ సుబాహులు.

దశర :—(విచారపడును.)

విశ్వా :—విచారపడకుము. వారు మీకు లోబడినవారు కారు. ఆ యల్పబలుల నీటడంగింప నిన్ను మేము సూచింపము. రామలక్ష్మణులను నీ కుమారద్వయమును నాతో పంపిన కొలఁదికాలములో నా మాయావుల మడియించి, సిద్ధముచేసి కళ్యాణమూర్తులై రాగలరు. ఇందులకే మారాక.

దశర :—(నిశ్చేష్టుడగును. పరిచారకులు పంజాపరాతో విసర వలయును) (కొంచెము తెలివితో ప్రకటముగా) ఏమి! ఇది స్వప్నమా?

పిడుగుపడినదే. (కనులు తుడుచుకొని) స్వామీ! తాము నిజముగా గాధేయులా? గురువరా! మహర్షి యేమని వ్రాకుచ్చినాడు? రామలక్ష్మణుల మారీచసుబాహుల మడియింపఁ బంపవలయునా? (విశ్వామిత్రునితో) ఇదియేగదా కౌసికా! మీయాజ్ఞ. ఈ దశరథుడు సహింపలేఁడు. మనలేఁడు. మన్నించుఁడు. దశరథుని నిశ్చయమిది.

సీ. చంద్రుని విడనాడి చంద్రిక వేఱుగా
నుండిన నొకవేళ నుండవచ్చు
నీతిహోత్రుని వీడి విడిగ వేడిమిపోయి,
యొకచోట నుండిన నుండవచ్చు
దీపాగ్నమును బాసి తేజంబు యొంటిగా
నిలిచిన నొకవేళ నిలువవచ్చు
శస్త్రంబులను బాసి శాతధారాశక్తి
పోయిన నొకమారు పోనవచ్చు
సూర్యుఁడొకవేళఁ జీకటిఁ జూడవచ్చు
భూమిఁ జంద్రుఁడు పుట్టినఁ బుట్టవచ్చు
పిడుగులొకమారు చల్లనై పడగవచ్చు
రాముఁ నెడఁబాసి యుంటేఁడు బ్రతుకలేడు.

(పాదములు పట్టుకొని) స్వామి! యీదశరథుఁడు అన్యాయునాది. కుటిలమార్గవర్తి. పాపరూపుడు. పుత్రస్నేహావివశీకృతస్వాంతుఁడు. అపరాధి. న్యాయముగా కృతనాపహాయుడనై చనుదెంచువాడను. భవదాజ్ఞానువర్తినై మనుజఖాదులం దునుమాడెద. లేనిచో దేవరవారిచరణములకే శరీరము బలిదాన మొసంగెద. తమయాజ్ఞానుసార మీతేఁడు రాఁగలఁడు. తమకోరిక నెరవేర్చఁగలఁడు.

విశ్వా:—రాజా! భయపడకు. మానులు లోకులశుభము కోరుదురుగాని కీడుగోరరు. ఇది నీకు తెలియనిదికాదు. పుత్రవాత్సల్యము

నిన్నస్వాస్థ్యచిత్తునిఁ జేయుచున్నది. ఎంతపిరికిపడితివి. కార్యాపేక్షకలిగిన నే నసమర్థులఁగోరి దీసికొనిపోయి విఫలమనోరథుండ నగుదునా? పుత్రేషణ బలాత్కారముగా నిన్నసత్యాగాధకూపంబునఁ బడఁద్రోచినదే.

దశర :—తమయూహాలు, అలౌకికములు, దివ్యములు. "ప్రమాదో ధీమతామపి" నాకుమారులు శూరులు కావచ్చు. శత్రువులు దుర్ధరులు. దుర్గములు. దయఁజూపుడు. మీకార్యమునకు మీలెంకలలెంకరాగలండు. నెరవేర్పఁగలఁడు. మన్నించుడు.

విశ్వా :—దానవులు యువకులు. నిస్తుల్యకృతదేవతాగణులుఁ మాయావులు. దుస్తేజులు. అజేయులు. మఱియు నొకవిశేషము. కలఁడుగదా! త్రిలోకకంటకుఁడగు రావణుఁడు బాహుబలోచ్చలితకైలాసాచలుఁడు

దశర :—(ఆతురతతో గుండెలు తడువుకొనవలయును)

విశ్వా :—ధీరుఁడవుకమ్ము. ఆదుర్మార్గునకు వీరుముఖ్యసేనానాయకులు. అసంఖ్యాతములగు సేనాసముదాయము కలవారు. నీవు పెద్దవాడవు. అగునదివేయేల గణించితివి. ఈ యుద్ధమున నీకుమారులు ఖ్యాతిగాంచినట్లు, నీవు కీర్తిఁగాంచలేవు. భావిశుభములెక్కలు నీకుమారుల కందఁజేయఁగోరి చక్కఁగ యోజచేసి నీచెంతకు వచ్చినాను. కాదనక మామాట విశ్వసించి అర్థనార్థము మొనరింపుము. స్వస్థచిత్తుఁడవై పరికింపుము.

దశర :—మహాత్మా! మీవంటి సత్పురుషులతో నన్నృతంబులాడిన మహాపాతక ప్రాయశ్చిత్తార్థ మాకల్పాంతనరకకూపావాసదుఃఖముల సహింతునుగాని చేచేత నీకఠినకార్యమును చేయఁజాలను.

సీ. దిరిసెనపుష్పమ్ముఁ దలిసి యగ్గిలోవైచి
మలమలమాడ్చెడు ఖలుఁడుగలఁడె

రామచిల్కనుబెంచి ప్రేమ మూలకుఁద్రోచి
పిల్లినోటనుబెట్టు వెఱ్ఱిగలఁడె
పూలమొక్కలఁబెంచి పూచుచుండెడివేళ
గొడ్డంటనరుకు మూర్ఖుండుగలఁడె
బంగారుబొమ్మల శృంగారమునుచేసి
నట్టేటద్రొక్కెడు చెట్టగలఁడె

గీ. యనుభవించగ సిద్ధమై యలరుఫలము
నకట యనుభవింపగనీక యడ్డువచ్చి
మట్టిఁగొట్టెదొ నానోట మౌనిచంద్ర
శరణుచేసెద పుత్రభి క్షమ్ముపెట్టు.

(విసువుతో) వినలేదు, వినలేదు దయామయా! దశరథు
డేచావుచచ్చునో, యన్నృతమాడినాడు.

విశ్వా:— ఛీ దుర్మార్గా! యెంతమాటగాసితివి? నిజముగా నీవు
పుత్రవియోగమునఁనే మృతిఁబొందెదవు. (అని వెళ్ళబోవును.)

దశర:—(విశ్వామిత్రుని పాదములను కౌగలించుకొని) దశర
థుఁడు శిష్యుఁడే శపించుడు. తండ్రీ! మహాత్మా! శ్రీరామవియో
గంబు సహించి మనఁజాలఁడు కరుణించుడు. కడుపునింపి యెట్టి యకృ
త్యమైనఁ జేయించును. ఎంతహీనతకైన లోఁబడఁజేయును. దయా
మయా! మీరేమైన ననుకొనుడు. యెట్టికఠినశిక్షయైన నొసంగుడు.
(అని నమస్కరించును.)

విశ్వా:—(స్వగతము) ఎంతపిచ్చివాడు! పాపము! పుత్రేషణ
మునిగినాఁడు వివశుడైపోయినాడు. వీనికపించి చేయఁదగినదేమి?
మంచితనమునఁ గార్యము నెరవేర్చుకొనవలయు. (ప్రకటముగా) లెమ్ము.
నీవలె మేము తొందరనొందఁగూడదు. నీ కొకరహస్యము చెప్పెదను.
శ్రద్ధాళుఁడవగుము. (అని లేవదీయును.)

దశర :—(లేవక బిగిసిపోవును.)

విశ్వా :—(ఆశ్చర్యముతో) దుఃఖాభిభూతుఁడయినాఁడు. విగతప్రాణుఁడా?

దశర :—(కలవరించుట) తల్లీ! యపరాధము. నిజముగా నాకుఁ దెలియదు.

విశ్వా :—(యోజించి) ఈతల్లి యెవరు? తెలియనిదేమిటి? ఉన్మాదము కాదుగదా?

దశర :—(గద్గదస్వరముతో) చూచుచున్నాను. తెలిసినది. నిశ్చయమె. పంపెదను.

విశ్వా :—ఓయి, దశస్యందనా? నామాటవినుము.

దశర :—(లేచి బెదరుచూపులతో) ఈదశరథుఁడు నిక్కముగా బ్రతికియున్నాఁడా? పరలోకవాసి యయినాఁడా? జాగ్రదావస్థయా? ఇది స్వప్నప్రపంచమా? నిశ్చయముగా నింద్రజాలములో మునిఁగినాఁడు. స్వామీ యిదియంతయు మీ తపఃప్రభావము.

విశ్వా :—ధైర్య మవలంబింపుము. నీ యభిప్రాయమేమి?

దశర :— ఏమియున్నది! వడసారము పదునైదువత్సరములైనను నిండలేదు. లక్ష్యముచూచి శరమోక్షము గావింపలేరు

విశ్వా :—నీవు మోహావివశీకృతుఁడవయినావు. లాతిమాటలు విని యోచించవు. పైపెచ్చు నన్ను తెలివిహీనులలోఁ జేర్చినావు. ఇప్పుడు నీవు తెలిసినదంటివే, యేమి తెలిసినది? నావచ్చినపనికి యుత్తరమేమి?

దశర :—మీ శాసన మనుల్లంఘ్యము. చతురంగపృతనాసమేతుఁడనై మఖసంరక్షణార్థ మరుదెంచెద. నావెంట నాకులబలం దీసికొని వచ్చెద.

విశ్వా :—ఓయి! నిరాదరీకృతిగా ధర్మశాసనా! నీవు మాకక్కరలేదు. నీకుమారులు రామలక్ష్మణులు మాకార్యముల పరిపూర్తి

గావింతురు. నీవు శుద్ధమూర్ఖుండవు. ఇప్పుడు నీకనులఁజూచినదంతయు గ్రహించలేవు.

సీ. రాజీవనేత్రుండు రాముఁడై జనియించె
సౌమిత్రి శేషుఁడై జన్మమందె
శంఖచక్రంబులు శత్రుఘ్నభరతులై
నీగర్భమునబుట్టె నిక్క-మిదియ
దేవతల్ వానరుల్ గావించి ప్రార్థన
భూభారమునుమాన్ప మ్రొక్కు-లిడగ
దానవాళినిఁజంపి ధర్మసంస్థాపన
సలుపంగ విష్ణుండు జగతిమీద
గీ. బుట్టినారయ్య నీయందు పుత్రులనుచు
ప్రాకృతులుగారు దశరథ భయముపడక
సోకుమూకలు రణభూమి చుట్టుచున్న
క్షణములోపలఁ బరిమార్ప శక్తుఁ డతఁడు

రాజా! నీయింట మహిమలు చూపించుచుఁ గొంత కాలము గడచిపోయినది. ఇంక పరమేశ్వరుండు వచ్చిన కార్యము చేయ బయలువెడలవలె. ఎన్నియో తపములు వ్రతములు యోగములు సలిపి వాచామగోచరుఁడగు మహావిష్ణుని భూలోకమున, అవతరింప జేసికొనిన మాకార్యములు మేము చేసికొనగూడదా? నీవందరు నిమిత్తమాత్రమే. ఇప్పుడు నీవు చూచినది నీపుత్రుని పూర్వరూపమే నీకు దర్శనమిచ్చినది శారద. తెలిసినదియా? ఇంక మాఱుమాటాడక, రామలక్ష్మణుల మావెంటఁ బంపుము.

దశర:—(సంతోషముతో నమస్కరించి) మహాత్మా! ధన్యుడనైతిని. సర్వమ్ము కరతలామలకమయినది. భవద్వాగమృతరసాయన సేవాస్వాదమున బుద్ధిజాడ్యోన్మాదము తొలఁగిపోయినది. తెలియక మిమ్మాడిన నిష్ఠురోక్తులను బాలవాక్యములుగా భావింపవలయును.

సీ. పాముగాఁ బైఁబడి భయపెట్టు మీనుడి
మానిచంద్రమ పద్మ మాలయయ్యె
దావాగ్నికీలయై దహియించి మీమాట
శాపాసి చందన చర్చయయ్యె
క్ష్వేళోపమానమై చెవిసోకి మీయాజ్ఞ
సుశ్లోక యమృతంపు సోనయయ్యె
శల్యమై బాధించి స్వాంతమ్ము మీకోర్కె—
గాఢేయ హిమరోచి కళికయయ్యె

గీ. గాధినందన మీపలుకు—రాజురాజు
యనుచు మదినెంచి వజ్రంపు తునకయనుచు
తెలిసికొంటిని యిప్పుడు తెలివిగలిగి
తప్పుసలిపితి క్షమియింపు తాపసేంద్ర.

సేనకా! రామలక్ష్మణులను తీసికొనిరమ్ము. మహాత్మా! నా పుత్రులు సేయఁదగిన పనియేమి? రాక్షసాధములవలన దమకుం గలుగుకష్టములెవ్వి?

విశ్వా:—యాగవిఘ్నములు. సమాధివినాశనములు.

దశర:—అనభ్యాసితాధ్వనులగు బాలకులు దైత్యులం బారద్రోలఁగలరా?

విశ్వా:—వారికి గావలయు శరములు మేము సమకూర్చెదము.

రాముడు-లక్ష్మణుడు:—(యిరువురు ధనుష్పాణులై ప్రవేశించి, తండ్రికి విశ్వామిత్రులకు నమస్కరింపవలయును.)

దశర:—నాయనలారా! రండు (అని చేరదీసికొని సింహాసనముపై కూర్చుండఁబెట్టవలయును.) రామా! మునిచంద్రునిఁ జూచితివా? వారికి మీరిరువురు శుశ్రూషణమొనర్పవలయు. జాగరూకతతోఁ జేసెదరా!

రాము :—మిత్రాదేశము ననుసరించి.

లక్ష్మ :—మునిజనసేవకన్నఁ జేయఁదగుకార్యమేమి కలదు?

దశర :—కుమారా! దారుణమగు ప్రవిదారణము సల్పవలయు.

లక్ష్మ :—శాపాయుధులచెంతను విజయము భ్రాతృపాదులకు సిద్ధాంతమే.

రాము :—భవన్మంగళాచరణ మహిమావిశేషమున జయము గైకొనియెదను.

విశ్వా :—రాజా! పోయివత్తునా?

దశర :—సేనాసముదాయములు సిద్ధమయినవి. ప్రయాణము గావించెదను.

విశ్వా :—అక్కఱలేదు. నీకుమారద్వయము జగత్రయము తృణప్రాయముగా జయింపఁగలదు, నీవు భయపడకుము. ఈమన్మాత్రము శస్త్రఘాతములేక, అలయిక నొందింపక, పువ్వులలోనుంచి నీ కుమారయుగ్మము నీకుసమర్పించెద.

రాము :—తండ్రీ! ఋషీశ్వరుల యానతియే సర్వసైన్యములు.

లక్ష్మ :—అన్నగారు ధనుష్పాణులయిన పృతనాసహాయము కావలయునా?

దశర :—ప్రతియోధులా శరాగ్రేసరులు.

లక్ష్మ :—అట్లయిన రామశరాగ్రములకు తూలప్రాయులు.

రాము :—శాపాయుధుల వాక్యములకన్న శరాఘాతము లెక్కుడా?

దశర :—మహాత్మా! మా చారులం బంపెదను. దినదినము వీరిక్షేమోదంతము తెలియఁజేయవేడెద. తండ్రులారా! పోయివత్తురా? (రామలక్ష్మణులు నమస్కరింపవలయును.) శత్రువుల జయించిరండు.

విశ్వా :—కళ్యాణోపేతులయి రాగలరు. రాజా! నీవు చారుల నంప నవసరములేదు. వీరిక్షేమసమేతవిజయవార్తలు లోకమువలనఁ

ప్రబలిదినము వినఁగలవు. నిలువుము. (రామలక్ష్మణులవైపు తిరిగి) నాయనలారా! రండు. (విశ్వామిత్రునకు రామలక్ష్మణులు (నిష్క్రమింతురు)

దశరథ:—(వారువెళ్ళినవైపుచూచుచు) అదుగో! బహిర్ద్వారము దాఁటినారు. సుమంతా! అపూర్వమొక్కటి గాంచితిని.

మంత్రి:—మహారాజా! యేమది?

దశరథ:—అనిర్వచనీయము,

సీ. దివ్యమై, భవ్యమై తేజస్స్వరూపమై
 కమనీయమై, ముందు గానఁబడియె
భీమమై తీక్ష్ణమై భీతిదాయకమౌచు
 క్రోధస్వరూపమై బాధయొసఁగె
మందమై, మాన్యమై మందహాసమొనర్చి
 శాంతస్వరూపమై శాంతిగొలిపె
రామమై నయనాభి రామమై వీణాబ్జ
 పాణియై శాసింప రాణియయ్యె

గీ. తనువు వడికాఁడె, బుద్ధియు దభ్రమయ్యె
 కంపమందెను దేహంబు తెంపుగలిగె
ధైర్యమెట్టులో తలయెత్తె తరుణిమిన్న
 మేను స్పృశియించి మంత్రించ మౌని కలఁత.

అది స్మరణకు వచ్చుటచే దిరుగఁబలుకలేకున్నాను. విశ్రాంతి వహించవలె.

మంత్రి:—చిత్తము. దౌవారికా! మహారాజులు-శుద్ధాంత మార్గము!

సేవకు:—బుద్ధి. ముదల, మహారాజశేఖరా! యవధారు. పరాక్. త్రోవయినది.

దశరథ:—(మంత్రిసహితముగా నిష్క్రమించును.)

షష్ఠాంకము సమాప్తము.

అహల్య.

సప్తమాంకము.

ప్రథమరంగము

గౌతమాశ్రమప్రాంతము - (బండగానున్న యహల్య, రాముఁడు, లక్ష్మణుఁడు, విశ్వామిత్రుఁడు, గౌతముఁడు, శతానందుఁడు ఋషికుమారులు ప్రవేశింతురు.)

గౌత :—(ముందుగా ప్రవేశము, స్వగతము) పరిచితప్రదేశములయినను చిరకాలవియోగముచేత క్రొత్తలై గనుపట్టుటయేకాక, మనోవిభ్రాంతి గొలుపుచున్నవి. (ఒకచెట్టును సమీపించి)

సీ. లేతమొక్కవుగదా గౌతమాంగన నిన్ను
 బెంచునప్పుడు మఱి పెద్దవైతె
నింబమా నినుదెచ్చి నీరుపోసియు బ్రోది
 సేయు కుఱ్ఱనిజ్ఞప్తి చేసికొనుదె
పుష్పవృక్షంబులఁ బాలుపారుదో క్షమ
 కుశకుంజములతోడ గూడినావె
పెంపుడులేడుల గుంపులుండెడి తిప్ప
 తోడేళ్ళగమితోడ గూడినావె

గీ. పావకుండు వసించు నా పర్ణశాల
పాముపుట్టలు పెట్టెన్నా పద్మభవుఁడ
కాలమేరీతిఁ దిరుగునో వీలులేదు.
తెలియఁ జిత్రముగా నుండు కలనుఁబోలి.

ఎన్నివత్సరముల కీప్రదేశము ద్రొక్కితిని! (పరికించి చూచి) ఈప్రదేశమున వెదురుగుబురొకటి క్రొత్తగా మొలచినది. నూతనముగా ననేకములు పుట్టుచుండునుగదా. (అని దానిచుట్టుఁ దిరుగుచుండును.)

రాము:—(చాటుగానుండి చూచుచుండవలయు.)

లక్ష్మ:—సోదరా! వెదురుపొదను చూచుచుంటిరా?

విశ్వా:—(స్వగతము) శారద వచ్చుచున్నది. (ప్రకటముగా) లక్ష్మణా! యేమనుచున్నావు? ఇది యిప్పుడు మహారణ్యమైనది.

రాము:—మహాత్మా! చిరకాలముక్రిందట సిక్కడ పుణ్యపురుషులు సంచరించి యుండవలయును. ఏమందురా? ఈప్రదేశము త్రొక్కినదిమొదలు, చిత్తము కర్మనిష్ఠ నవలంబించినది. మన యధ్వర్యుఁడుగారుగూడ నేలకో విశ్రాంతి నొందినాఁడు. ఏమేమో పరిశీలించుచున్నాఁడు.

శతానం:—లీలామానుషవిగ్రహుండవగు నీవెఱుంగని విషయము గలదా?

విశ్వా:—నీవు చక్కఁగాఁ గనిపెట్టితివి. ఈయాశ్రమము, మున్ను మన గౌతములవారిదే. మన యజ్ఞసమయమున జరిగిన గృహస్థాశ్రమచర్చ యీవిషయమే. కారణాంతరమున, దీనికి నపూజ్యత లెటస్థించినది. నీవలనఁ దిరుగ పూజ్యతకలది కావలయు. వృత్తాంతమంతయుఁ గ్రమముగాఁ దెలుపడగలదు.

రాము:— మహాత్ముల వాక్యములు సార్థకములు. గంభీరములు.

విశ్వా:— గౌతమా! ఆశ్రమసందర్శనమున చిత్తవైకల్యము నొంది కర్తవ్యాంశమును మరచినాఁడవు. చరిత్రాంశము జ్ఞాపకము చేసికొనుము.

రాము:—తాతగారు వెదురుపొదనేలఁ జూచుచున్నారు? (అని సమీపించి మనుష్యాకృతిగానున్న బండను చూచి) తమ్ముడా! యీపాషాణమునుఁ జూచితివా? (అని కాలితోఁ దన్ని చూపించవలయును.)

అహల్య :—(రాయిమారిపోవును) రాములవారిమీఁద పుష్ప వర్షము కురియును.

సరస్వతి :—(ప్రవేశించును.) (అందరు నమస్కరించవలయును)

శచి :—(ఇంద్రునితో ప్రవేశించును) ఇంద్రుఁడు సిగ్గుతో నుండవలయును.

అహల్య :—(సరస్వతి దగ్గరగాఁబోయి) రామునిస్తవము చేయును.

సీ. సకలలోకారాధ్య సర్వేశజగదీశ
భక్తపాలనదయా పర యనంత
యోగిమానసనిదాన యోగరూపశరీర
యమరలోకస్తుత్య యమితతేజ
నాగారివాహన నాగారిఖండన
నగవైరిసోదర నాగశయన
వైకుంఠనిజధామ వందితాఖిలసామ
భక్తపూరణకామ భవ్యనామ

గీ. క్రూరరాక్షస, నాశంబు కొఱకు భూమి
మీఁద నవతరించినమహా మీనకూర్మ
కిటి హరి మొదలుగాఁగల కీర్తనీయ
రూపములఁదాల్చి వెలయు చిద్రూపుగంటి.

నేఁడు రావణవధార్థమై మనుజరూపధారివై సూర్యవంశమును పవిత్రంబుగావించి, యానుషంగికంబుగా మహాపాపప్రాపిత పాషాణ రూపమునుండి నన్నుద్ధరించిన మహామహునకు సాష్టాంగ మాచరించు చున్నదాన.

(అని నమస్కరించవలయును.)

రాము :—(ఆశ్చర్యముతో) ఏమిది ! మహాత్మా !

విశ్వా :—సర్వము నీకుఁ దెలియును, క్షణము నిరీక్షించుము.

గౌత :—మహాత్మా ! నన్నొక యింటివానిని గావించి కృత కృత్యుని గావించితివి.

సర :—రామా ! నీవు ప్రకృతము మనుష్యరూపము వహించి నను, లోకగురుఁడవు. నీయవతారము శరణాగతరక్షణార్థమై యరుదెం చినది. మహేంద్రుని మోసగృత్యమున నాపుత్రిక పాంసులమైనది. భర్తృశాపవశమున పాషాణమై, చండాతపవాతశీతబాధల కోర్చి పున ర్జీవితమై నీపాదపరాగలేశంబున పవిత్రురాలుగాఁ జేయఁబడినది. కావున నాప్రార్థన మంగీకరించి యీయహల్యను యపాంసులగా గణింపఁజేయవలయు.

బ్రహ్మ :—(ప్రవేశము) చేయవచ్చు. ఇది నూతనజన్మ, సరస్వ తీజపంబు సిద్ధివహించినది. పతివ్రతలలోఁ బరిగణింపవచ్చు.

(బ్రహ్మకు రాముఁడు మొదలగువారు నమస్కరింపవలయు.)

శచి :—(వినయముతో) మహాత్మా ! నీకుమారైదురవస్థ తీరి నది. ఆనందసమయము. ఈ దేవేంద్రునిదుస్థితి నాలకించ నీ పులోమజ మొఱ వినవలయు. రామా ! దీనుల సంరక్షించుభారము నీయది.

బ్రహ్మ :—గౌతమునివాక్య మమోఘము. వానియనుగ్రహము సంపాదింపుము.

శచి :—ఋషిచంద్రమా ! నూతనగృహస్థాశ్రమ స్వీకరణసమ యమున శచీనునోభీష్టము నెరవేర్చ వేఁడుచున్నాఁడ.

రాము :—దేవేంద్రా ! ఋషులు పరమశాంతులు. నీప్రార్థన నన్యథాసేయరు.

గౌత :—సర్వము నీదివ్యమాయావిలాసము. మహేంద్రా ! క్షమించితిమి. నీశరీరము చూవరులకు నయనరూపములుగాఁ గనుపిం చును. సహస్రాక్షనామము వహించుము. దేవతలందఱు నిన్ను ముఖ్య వంతునిగా బస్తాసహాయంబునఁ జేయుదురుగాత !

విశ్వా :—బ్రాహ్మణపత్నీసమాగమనదోషంబు మరువక సుఖంబుగా నుండుము.

సర :—నాథా! పతివ్రతగణనీయయేగదా అహల్య?

బ్రహ్మ :—ఇప్పటిజన్మయం దణుమాత్రము సందియములేదు.

సర :—అహల్యారూపమున కనుమానములేదు.

బ్రహ్మ :—శారదా! నీవే గెలిచితివి. ఎప్పటికి ప్రకృతియే గెలుచును.

రాము :—జగదాధారము.

సర :—నీసన్నిధానమువలన సర్వశక్తులు కలుగును.

విశ్వా :—నడువవలసిన ప్రయాణము చాలగలదు.

రాము :—మీయనుగ్రహమున దేవతాదర్శనము, శారదా విధాతృల సందర్శనము లభించినది. కృతార్థుఁడనయితిని.

బ్రహ్మ :—మహాత్మా! కృతార్థులను చేసినావు.

గౌత :—నా యింటికి విందనయితివి.

అహల్య :—మా యాతిథ్య మంగీకరింపవలయు.

బ్రహ్మ :—అందరము సంసిద్ధులము. రామపాదపంక్తి దొరుకుట దుర్లభము. మహేంద్రా! అహల్యా! మీరిరువురు దోషరహితు లయితిరి.

ఇంద్రు :—సీ. పరకాంతలనుగూడ పరువెట్టువారలు
దేవేంద్రుకష్టాలఁ దలిసికొనుడు

అహ :— అన్యపురుషుల నభ్యర్థించు తరుణులు
గౌతమార్థాంగిని గనుఁడుమదిని

బ్రహ్మ :—సౌందర్యవతులైన సాధ్వీలకష్టాలు
తొలగ విఖ్యాతిని మెలఁగుగాక

సర :—భర్తతో పంతంబు పలుకనెంచినవారు
శారదస్మరణను సలుపరమ్మ

గౌత :—కోపమెంతటి శాంతుని గూడుకొనిన
విశ్వా :—పాడుసేయును వానిని పతితునిగను
శతా :—కాలమహిమంబు చిత్రంబు కాదె ఇపుడు
రాము :—సర్వసుఖముల జేకూర్ప శక్తిగలదు.

గౌత :—ఇటు దయచేయుడు.

రాము :—తథాస్తు.

సప్తమాంకము సమాప్తము.

అహల్యానాటకము సర్వము సంపూర్ణము.

అహల్య సాంగ్సు.

ఈసాంగ్సు యాక్టర్లు సందర్భానుసారంగా తీసుకొని పాడుకోవలెను.

ప్రార్థన (నాటకారంభమున)

కళ్యాణి - ధ్రుపద్ - 6 మాత్రలుతాళము.

శ్రీసీతారామచంద్ర - స్థిరతర సత్కీర్తిసాంద్ర ॥శ్రీ॥
భాసమాన రఘువంశచంద్ర - భవ్యకరుణానిస్తంద్ర ॥శ్రీ॥
కమలపత్ర సదృశనేత్ర - కమనీయ పయోదగాత్ర
అమరలోకవైరి సమూహ - యాటవి పటువీతిహోత్ర
రమణీయచారిత్ర సం - రక్షిత విశ్వామిత్రా
శమాదిగుణరత్నభరణ - సరోజమృదుతరచరణా ॥శ్రీ॥

— "శచి" బిలహరి—దాద్రా

నాతరమె నీవి - లాసమెన్నగా సత్యంబుగ
అరయగ త్రిభువనదుర్లభ - మెయులగున్ ॥నా॥
ఈనిఖిలామరసామ్రా - జ్యానుభవంబునకు యోగ్య
మైనది నీ దివ్యరూప - మగ్గ్వారాలుగా దీశచి
మానుగ మీరీచింతా - మణిసింహాసనమున నా
సీనులైన మీవాసుల - మానందించెదము ॥నా॥

"ఇంద్రుడు - అహల్య"

జిలాగ్, బీన్‌పలాస్ - త్రితాల్ (నఠభైరవిమేళం)

ఇటుతగునా యోచానా నీ—కిటుతగునా దాసుడగానా కిన్నబూనకుమా
నాపై నీ ॥కిటు॥

సన్నుతాంగిరో నాపెన్నిధివటంచు నే - సేవింతున్ నిన్ స్మరియింతున్
గ్రన్నన నను కరుణగాంచకున్న పృథివిన్ - చిన్నెలాడినిం కెట్లుజీవిం
తున్ ॥యిటు॥

సమస్తధర్మము లెరింగితివి నీచకార్య - మొనరింప న్యాయమా
అమరాధీశ్వర చనుమా శ్రేయముగనుమా - యేటికి విడుమా
మూర్ఖత ॥యిటు॥

"అహల్య - ఇంద్రుడు" జిలాగ్ - కమాస్ - దాద్రా.

ఘోర దురితచరిత ఇదినీకు - న్యాయమా శ్రేయమా సహాయమా ఛీఛీ!
ఓరి క్రూర కారు లరివనేలరా నీవీకీతిని
పరమసాధ్విఘోర నికన్ ధరను - మనక గన్దలతువే చనుము చనుము
ఛీఛీఛీ!

"ఇంద్రుడు"

నెలతమనోహరంబైన నీమృదు దేహముబేలా తలపక కష్టములపాలే
యగనేలా నాపలుకు వినుము - భద్రముననుము కలకాలము సుఖ
పడుము.

"అహల్య"

వలదువలదు నీ వాంఛవిడుము నీ వైభవంబు నీ బాహుబలము నిప్పు
లనువైతువా బ్రతుకదలపవా ॥ఘో॥

"అహల్య" హరికాంభోజి మేళం - చతురశ్రము.

ఛీఛీ పోపో తులువా పలువా - చెరంపలంచితివి చెప్పితిసత్యముగ
నీచుండవై నను బలాత్కరింప - యోచించుచుంటి విప్పు డీపగిది
సదుగురకును బుద్ధిగరపజాలు - వాడవే నీ వినాశమునకే నీకిటుల
దుర్బుద్ధిజనించెను ॥ఛీ ఛీ॥
నీకిది తగునటరా నీచాత్మ - నిలువున భస్మముగావటరా నన్
దాకిన నిప్పుడె వేయివక్కలై - ధరపైబడు నీశిరము దురాత్మా!
మానుమురా నీబుద్ధి మానకున్నచో ని - మేషమున నిజంబు భ్రష్టుం
డవౌదు ॥ఛీ॥

"అహల్య" (టపా) (జిలా) ఖరహరప్రియమేళము - దాద్రా.

(పల్లవి, అనుపల్లవి టపామాదిరిగా పాడుకొనవలయును. చరణమున
తాళముండును.)

కినికేమికారణమోగదా ॥దీ॥
దివ్యసృష్టియంతయున్ ॥దీ॥
తెలతెల వారెడువరకె చిత్రించినట్లు కనపడు
ఫలములు సుమగుచ్ఛంబులు - పత్రంబులు నలరారున్
బళిబళి యింపుగులుకున్ దలపోయన్ దోపకుండ ॥దీ॥

"శచి" తోడి - ద్రాద్రా

ఆహా నానాథుని కామాగ్ని యెట్లుచల్లారునో - హా మాటాడమె విన డయ్యెన్
ఎంతవక్కాణించినన్ మరి - యెంత ప్రార్థించినన్ తానింత విననొల్లడు ముందేమి కానున్నదో ॥ఆ॥
ఏ యాపదనైనను యేనంచననైనను మటి - యేయువిధేయతగన్ గొన
నీయడు మేలుసేయడు ఆశబాయుడు కామ ॥మాహా॥

"శచి" అసావేరి - త్రితాళ్

నాథా యిదితగునా - శుభమానా ॥నా॥
సాధుపుంగవుడవు - సదమలచిత్తుడవు ॥నా॥
ఆరయధర్మాధర్మములెరిగి - మీరే యిటులన్య
కామినులగోరినచో నిక యితరులబేరుకొనగనేలా గుణజ ॥నా॥

త్రైలాక్ "ఇంద్రుడు-శచి" కమాచ్ - చతురశ్రము

చనుము చనుము ఛీఛీ కుమతి-చనువులుసాగవు చయ్యన నిటనుండి ॥చ॥
కనులుగానవా ? ఒడలు తెలియవా ? -కాంతుడనుకొనవా ? గర్వించి తివా ? ॥చ॥
ఏలా రౌద్రాకృతి బూనగ మేలా సాధ్విని గోరగ గుణజాలా ॥

"ఇంద్రుడు - త్రిశ్రము."

చాలింపు నీ నెత్రి వేదాంతమింక
మేలుమేలు తెల్లమయ్యె మిన్నకున్నకొలదియు త్రేలకొచ్చితివియేమొ
పెద్దభూతమట్టు ఛీఛీ॥

"గౌతముఁడు" - హిండోల్ - త్రితాల్

కారణమేమోగాని దినదినము - మారుచు నున్నది మగువవర్తనము
వారిజాక్షి మున్నటివిధమున నుపచారములఁ బూర్ణశ్రద్ధవహింపదు ॥కా॥
అనలము నూదుటనున్న - అట్లుసేయదు సమిధల నిడుమనిన నాలస్య
మొనరించును పాల్గిసి వెంటియున్ - జని క్షీరంబుల బితుకఁజూచి మర
లును పదిమారులు బిలచిన పిమ్మట - వినలేదు మరల జెప్పఁడనిపల్కు-
వనిత యొక్క-పనినిజేయుమన నొక - పనినిజేయు దీనికంతకున్ ॥గార॥

"అహల్య" (టపా)

అకటా నిరర్థకమయ్యెగా - నాజన్మ ॥మకటా॥
అకలుషపతివ్రతాత్వము నిపుడు నిప్పుల - పా
లయ్యెను దుష్కారము - కుమ్మరి - సా - రెకుమార్గె తిరుగుచునుం
డెన్ నాకెటుల దోపకుండె ॥యకటా॥

"గౌతముఁడు" సురట - చతురశ్రము

ఛీఛీ మానులుసేయునదేమనియెంచి దుష్కృత్యమొనరించెదవా ॥ఛీ॥
ఓమందాకస్వర దర్వీకర - యోయధమాధమ యోమూఢాత్మా
యీమునిమహిమం బెట్టిదొ ఎరిగెద-విప్పుడె సర్వము కాచుకొనుము॥ఛీ॥
వినవా గౌతమమునియేకోపిం - చిన జగములు భస్మంబులుగావా
కనవా కన్నులు సాధ్వీమానం-బునుగైకొని కొంపలుగూల్చెదవా
అనువారెదు నీగౌరవమును నీ - యౌన్నత్యము నిప్పుల నైచితివా
చెనటీ సిగ్గయిననులేదా యేమని కొక్కరుకోయని యరచితి ॥ఛీ॥

డైలాగ్ - "ఇంద్రుడు - గౌతముడు - శచి" - గౌళ - త్రితాల్

శరణు శరణు నను రక్షింపుమా నిరత
కరుణామృత కిరణానత శరణానుత-చరణాహత దురిత శుభచరిత ॥శ॥
పరమపాపాత్ముడను మీమహిమను
పరికింపక యపరాధమొనర్చిన
కరుణజూచి నను నెట్లయినన్
గావవేడుచున్నవాడన్ మిగుల

"గౌతముడు"

ఏమి నక్కవినయము క్రిందనగ్నినిడి పైనుదకము జల్లుదువా

"శచి" - త్రిశ్రము

ఓ మునీశ్వర పతిభిక్ష నొసగి నన్ను బ్రోవుమా
హా మీరలె గాకున్న అన్యులెవరి వేడుదున్

"గౌతముడు" - చతురశ్రగతి

అనార్యురాలా అభాగ్యురాలా అహల్యనీవంటి యాడుదిగాదా
కనంబడు తత్ఫలంబు సర్వము - క్షణం బొప్పుకొనుడింకన్ ॥శర॥

"గౌతముడు" (మధ్యమావతి) సారంగ - త్రితాల్.

ఈగౌతముం డెంతటివాడో సముద్రలో - కముకలియుతిన్ వేగముగా
నిపుడే॥ ఏకాంతసౌందర్యమున జగములు-నెట్టిదాలేకుండ నొనరించెద
నిక - నేది యెటులయినను సగునుగాక హా ॥యా॥
వనితామాంద్య హామాదంభం బొనర్చెదను స్త్రీసృష్టియంతయున్
క్షణంబుననె యడుగంటజేసెదన్ చలంబుదుల్చెద ॥యాగా॥

"సరస్వతి" జంఝూటి - త్రితాల్.

మునికులేంద్ర శమింపుమా కలికికి శాపంబిడితివి - నీవాక్యంబమోఘ
మె - యొకటగాన - తప్పబోదిదింక - ననగాని ॥ము॥

త్రిశ్రగతి.

నారాయుండవై - భూభారంబును బాపుటకై - శ్రీరాముండవనగ నవ
తరించు నమ్మహాత్ముని పాదారవింద - సంస్పర్శకలంబున నీప్రాణా-
కారమైన యీకుమారీస్వరూపమందు ॥ముని॥

"విశ్వామిత్రుడు" (మాండ్) ధీరశంకరాభరణమేళము—ఖండగతి

నన్నుగన్నతండ్రీ - యీనరానాథు డెపుణ్య
మును జేసెనో నిన్ను తనయునిగ బడసె భళీ ॥నను॥
క్షీరశాయికవీకు క్షీరముల నర్పించు - గోరత్నములనెంత గొప్పజేసె

దవా కడుపారగను పితలకేమర్పింపదలచితివా
శ్రీరామభద్ర నీచెలికాండ్ర కేమిడెదా ॥నను॥
నీముద్దు సుద్దులర్ణ వీక్షించుబంధువులకే - మొసగనుంచితివా, యెల్ల
వేళలనునీ - నామామృతము గ్రోలు నరుల కేమొసగెదవా-
సామాన్యమే నీమహామహిమ నెరుగగా ॥న॥

"దశరథుడు" (మాండ్) ధీరశంకరాభరణమేళం - చతురశ్రము.

ఓమునికులేంద్ర - భవదాగమనంబున - ధన్యుడనైతిన్ -
జననంబంతయు సార్థకమయ్యెన్ - సర్వశుభంబుల సంఘటిల్లె ॥నో॥
వేడెద నిటకు వచ్చినపని నాజ్ఞాపింపుడు - మీకు విధేయుడగానా -
ఆడిబొంక రీరఘువంశజు లేనాడును - సంశయమొందగనేలా ॥నో॥

"విశ్వామిత్రుడు" సురట - త్రితాల్.

ఏమని ప్రేలుచున్నాడవుర-నికృష్టా భ్రష్టా - యీమునివరు - మహిమ
వినవా కనులగనవా చివరకెపుడు ॥ఏ॥
మునిజనముల నీకీతి పరిభవింతువా-మూఢా యిటుల్ పలుకన్ జనువా-
తనయులపై దగుప్రేమంబుననే మరణించెదవు-యనసంశోధను ఛీ ॥ఏ॥

"దశరథుడు" (బైస్వాం) నాదనామక్రియ - దాద్రా.

మునికులతిలకా నాముద్దుసుతుని విడువజాలా
ఘనకఠినశరీరులైన దనుజులేడా - నా తనయుడు బాలుడేడా ॥ముని॥
అనఘచరిత ముక్కుపచ్చలారని నా సుతుడా -
సునిశితశస్త్రాస్త్రములన్ - గొని కదనమొనర్చువాడా ॥ము॥
రాముడడవి కన్పగ గోరకుమా (మాశ్రీరాము) -
నీవీమాత్రము మమ్ము కరుణగనుమా నను-
నీమదికిన్ వచ్చినట్లు సేయుమా-కానీ రామునిమాత్ర మేమనకుమా ॥ము॥

"రాముడు" సురట—పదిమాత్రలుతాళము.

కన్నతండ్రీ మేమిరువురమును-మానికాంతునితో బోయివచ్చెద మాన

తమ్మా ఎన్నగా మాకు మునిశు్రశూషను-జేయుటకన్నన్ గావలసిన దేమీా ॥క॥

భవదీయమహామంగళాచరణమహిమవలన-మౌనిపతికారుణ్యమువలనన్ బవరంబునందు విజయమునుగాంచగలము - ప్రతాపమునమనుజులన్ సంహరింపగలము.

భువనములందెల్లమీాదైన్య సద్యశంబును నిలుపంగలము సంశయము విడుమయ్యా

"అహల్య" కామవర్ధని—త్రితాల్.

ఆదిమధ్యాంతరహిత నిన్ దెలియనలవియా-బ్రహ్మాదులకునైన
వేదవేదాంతవేద్య యోంకారానాద - స్వరూప నమో నమస్తే
నిరుపనిర్మలసద్గుణజాలా నిఖిలభువన - వినుతచరణకమలా
స్థిరతరమునిజనలోలా - సువర్ణచేలా - సతతాశ్రితపరిపాలా ॥

త్రిశ్రగతి

గరుడగమన కుజనదమన వరదసుదన - జనకవిము...
సురమునినుత సుభగచరిత నిరతదనుజ - గణ...

చతురశ్రగతి

సరసిజలోచన దురితవిమోచన-జగదభిరామా శ్రీరఘురామా ॥ఆ॥

డైలాగ్—మోహన—ధ్రుపద్—ఆరుమాత్రలుతాళము

లోకంబుల్ మంగళముల - నేకంబులన్ గాంచుతన్
నీకృపాకటాక్షమున నిత్యావైభవముతో ॥లో॥
పసులకాంతల గోరువార - లందుపాట్లను సర్వము తెలిసికొనుడు
పరపురుషుల గనయుగోరు - పడతు లహల్యయవస్థను గనుడు
...శి పతితో - పంతంబుల నాడుచుండు - భామలశారదనదలో
పల తప్పక స్మరియింపుడు
...ములకష్టంబుల్ - నిరంతరముతోలంగి -
...ళ్లము) సుఖసౌఖ్యసం...

వినువీధి

(శుక్లపక్షము)

ఖండకావ్యము

రచయిత: **శ్రీ అయ్యగారి విశ్వేశ్వరరావు**

......తెలుగు దేశాన్నేకాక యావద్భారత దేశాన్ని కలచి కలవరపెట్టిన అనేక సమస్యలను ఆధారంగా తీసుకొని రచింపబడిన ఖండకావ్యసంపుటమే యీవినువీధి.

......తేటతెలుగు మాటల్ని ముగ్ధంగా మూటగట్టిన పద్యాలు చదివేసరికి మీరు తన్మయులౌతారు. ఇదే యీకావ్యంలో ఉండే విశిష్టత.

......హంపీ శిథిలాలు—ఆంధ్రరాష్ట్రం, తెలుగు వీరస్మృతి, ప్రకృతి పరిశీలన— అనేక వివిధశీర్షికలలో సర్వజనాకర్షణీయముగా తమ అమూల్యాభిప్రాయాలను ఆధారంగా చూపించారు

......మీరుకూడా ఈ వినువీధి కావ్యాన్ని చదివి మీ సాహిత్యతృప్తిని చెందగలరని మా అభికాంక్ష.

తెల్లని కాగితం, ముద్దుగొల్పే టైపు. మూల్యం 1–0–0

ముందుగా రూపాయి మనియార్డరు పంపినవారికే పంపబడును.

కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్

సంస్కృతాంధ్ర బుక్ డిపో, రాజమహే

Published by Kalahasti Thamm
Printed at Rajeswari Press, Rj